ఎమెస్కో బుక్స్

మాసపత్రిక

నవీనవిద్య

A COMPLETE GUIDE FOR SCHOOLING

వెల: 25/- సంపుటి - 4 సంచిక - 9 జనవరి 2014

నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

మాస్టారూ మీరే స్ఫూర్తిదాతలు

పిల్లల సక్సెస్‌కు పెద్దలకు టిప్స్

భాష అంటే...!

courtasy: artimages.in



ఇది మన అందరి పత్రిక. విద్యారంగంలో వస్తున్న మార్పుల చర్చావేదిక 'నవీన విద్య'. క్లాసు క్లాసులో బోధనా విధానం, క్లాసు నియంత్రణ, పిల్లల విద్యాప్రగతిపై మూల్యాంకనల సంబంధించి వ్యాసాలు రాసి పంపండి. వీలైన క్లుప్తంగా, అందరికీ అర్థమయ్యేలా మీ అభిప్రాయాలూ జోడించి రాయండి.

మీ వ్యాసాలు 4 పేజీలకు మించకుండా ఈ క్రింది అడ్రస్‌కు పంపండి. అలాగే పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటో జతచేయడం మరవొద్దు.

గమనిక: ప్రచురణకు అర్హమైన వ్యాసాలకు తగిన పారితోషికం ఉంటుంది.

తక్షణం స్పందించి.. మీ భావాలను పేపర్‌పై పెట్టండి. మీ ఉత్తరాలు పంపించాల్సిన చిరునామా...

NAVEENA VIDYA
3-6-182/1&2, Urdu Hall lane, Street No.: 17,
Himayathnagar, Hyderabad - 500 029.
Ph: 040 -23220891. 90303 21433
editor.naveenavidya@gmail.com



KRSA101M253

లెటర్స్

naveena Vidya

Publisher:
M. SREEDHAR RAO

On Behalf Of:
AKSHARA ENTERPRISES
D.NO. 3-6-521, FLAT NO.401
GHARONDA MAYA
HIMAYATH NAGAR
HYDERABAD-500029.

Email:
editor.naveenavidya@gmail.com

Editor:
N. Mohan Kumar

Editorial Team:
T. Lalitha Prasad
Suman

Designer:
S. Harika

Chief Coordinator (Ops&Mktg)
K. Sreenivas

Advertisments
K. Mallikarjun

Printed at:
SREE MATHA PRINTERS
1-1-562/1, GANDHI NAGAR
HYDERABAD–500 020

Subscriptions Rates:
Annual. Rs. 300/-

ఎంతో స్ఫూర్తిదాయకం

ఉపాధ్యాయ మిత్రులు రాస్తున్న కథనాలు నిజంగా గొప్పగా ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో నిస్వార్థంగా సేవలు అందించే ఇటువంటి ఉపాధ్యాయ మిత్రులు, మాబోటి ఉపాధ్యాయులకు నిజంగా స్ఫూర్తిదాయకంగా నిలుస్తారు. లాప్‌టాప్ నుంచి వోవర్‌హెడ్ ప్రొజెక్టర్ వరకు సోదరి విజయభాను ప్రయాణం ఎంతో బాగుంది. మిగిలిన ఉపాధ్యాయ మిత్రులకు అభినందనలు

పమిడిముక్కల లావణ్య, వెలివల ఉషారాణి, పెసర్లలంక

లైబ్రరీ ఎడిషన్‌గా దాచుకుంటున్నాను

నవీన విద్య ప్రారంభ సంచిక నుంచి ఇప్పటి వరకు లైబ్రరీ సంచికగా దాచుకుంటున్నాను. అయితే వివిధ వర్గాలకు చెందిన కథనాలను ఒక సంకలనంగా పుస్తక రూపంలో తీసుకొస్తే బాగుంటుంది.

మోక్షా యోగానంద్, హన్మకొండ

పిల్లల పేజీ బాగుంది

చిల్డ్రన్ పేజీ ఎంతో విజ్ఞానదాయకంగా ఉంటుంది. మా స్కూల్లో విద్యార్థులు ముందుగా ఈ పేజీలే చదువుతుంటారు. ఆయా నెలల్లో చరిత్రలో చోటు చేసుకున్న ఘటనలను ఇస్తే బాగుంటుంది. మా పిల్లల కోసం దీనిని ప్రచురించగలరు.

లింగమయ్య, భిక్షపతి, ఉపాధ్యాయులు, ఆర్మూర్

తప్పకుండా వచ్చే సంచికల్లో వీటిని చూడవచ్చు - ఎడిటర్

ఎన్‌సిఎఫ్ పరిచయ కథనాలు బాగున్నాయి.

జాతీయ విద్యాచట్రం 2009 భావనల్ని ఎంతో కాలం తరువాత మాకు గుర్తు చేసుకున్నందుకు ధన్యవాదాలు. సైన్స్, గణితబోధనలపై ఎన్‌సిఎఫ్ భావనల్ని కూడా త్వరగా ఇవ్వగలరు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం.

పార్వతి, కరుణామయి, బి,ఎడ్ విద్యార్థినులు, ఖమ్మం.

ఆలోచింపచేసింది

డిసెంబర్ సంచికలో ఇచ్చిన స్ఫూర్తి కథనం ఎంతో ఆలోచనాత్మకంగా ఉంది. మూల్యాంకనం తరువాత చేయాలన్న కథనం ఒక సమూల చిత్రాన్ని ఆవిష్కరించింది. మొత్తం మీద మ్యాగజైన్‌లోని ప్రతి కథనం కూడా ఎంతో ఆసక్తిదాయకంగా ఉన్నాయి. ఇదే తరహాలో కథనాలను భవిష్యత్తులో సైతం అందించగలరు.

రంగావర్ఝుల భరద్వాజ్, హైద్రాబాద్

గిజూభాయ్ సాహిత్యం పరిచయం చేయండి

బాలల మిత్రుడు గిజూభాయ్ సాహిత్యం గురించి విశ్లేషణాత్మక రీతిలో కథనాలు ఇవ్వగలరు,విద్యపై గాంధీజీ అభిప్రాయాలతో కూడిన కథనాల ఒకట్రెండు నవీనవిద్యలో వచ్చాయి, వాటి సంఖ్యను పెంచగలరు.

ఎమ్.మణిభూషణరావు, గుంటూరు.

టీచర్లు
తల్లిదండ్రులు
విద్యార్థుల
చర్చావేదిక

నవీనవిద్య

నేరుగా మీ ఇంటికే ...

ఇప్పుడే చందాదారులుగా చేరండి



డీడీ/మనియార్డర్/చెక్‌లను "నవీనవిద్య" పై తీసుకోవాలి.
మీ డీడీ, మనియార్డర్లు, చెక్‌లు పంపాల్సిన చిరునామా

Naveena Vidya
3-6-182/1&2, Urdu Hall lane, Street No.: 17, Himayathnagar,
Hyderabad - 500 029. A.P.
Ph: 040 -23220891. 90303 21433

అవుట్ స్టేషన్ చెక్‌ల క్లియరెన్స్ కోసం అదనంగా మరో 20 రూపాయలను చందా మొత్తానికి జత చేయండి.

వ్యక్తిగత వివరాలు

మీరు:
టీచర్ ☐
పేరెంట్ ☐
స్టూడెంట్ ☐

సెక్స్:
స్త్రీ ☐
పురుషుడు ☐

విద్యార్హతలు:
అండర్ గ్రాడ్యుయేషన్ ☐
గ్రాడ్యుయేషన్ ☐
పోస్టుగ్రాడ్యుయేషన్ ☐

వృత్తి:
ఉపాధ్యాయుడు (ప్రయివేటు) ☐
ఉపాధ్యాయుడు (ప్రభుత్వ) ☐
ఇతర ఉద్యోగాలు ☐
బిజినెస్ ☐

పేరు: ____________________
అడ్రస్సు: ____________________
____
పిన్ నెంబర్: ____________________
ఫోన్ నెంబర్: ____________________
డీడీ/చెక్ నెంబర్: ____________________
బ్యాంకు: ____________________
తేదీ: ____________________



3 సంవత్సరాలు

అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలుగుజాతి పురోగతికి అలుపెరుగని కృషి.

ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాలలో అభివృద్ధిపరుస్తూ, ప్రజా సంక్షేమమే పరమావధిగా, 3 సంవత్సరాలుగా సమర్థ పాలన అందిస్తున్నారు గౌ॥ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి. అభివృద్ధి ఫలాలు రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికీ, ప్రతి వర్గానికి చేరేలా ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఆకలితో బాధపడకూడదని చర్యలు తీసుకున్నారు. బడుగు, బలహీన వర్గాలు, మహిళలు, మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. దేశంలోనే మొదటిసారిగా, ఎస్సీ, ఎస్టీల ఉపప్రణాళికలకు చట్టబద్ధత కల్పించారు. ఆడపిల్లలకు ఉజ్వల భవిష్యత్తునిస్తూ బంగారు తల్లి చట్టం తీసుకొచ్చారు. ఎన్నడూ లేనివిధంగా రైతుల ప్రయోజనాలను కాపాడుతున్నారు. అందరికీ విద్య, ఆరోగ్య సంరక్షణలే లక్ష్యంగా కొత్త విధానాలను అమలు చేశారు. యువతకు ఉపాధి అవకాశాలను పెంచారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టారు.

3 సంవత్సరాలుగా అభివృద్ధి, ప్రగతి బాటలో విజయవంతంగా కొనసాగుతున్నాము. తెలుగు ప్రజల పట్ల అంకితభావం, నిబద్ధతల వలననే ఇది సాధ్యపడింది.

శ్రీమతి డి. కె. అరుణ
సమాచార, పౌర సంబంధాల శాఖామాత్యులు

జారీ చేసినవారు: సమాచార, పౌరసంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

8 మాస్టారూ... మీరే స్ఫూర్తిదాతలు



12 మా పిల్లల వికాసంలో నా పాత్ర
14 సైన్స్ విండో
16 నాబడి... నా ప్రయోగం-12
28 పిల్లలకు లైంగిక విజ్ఞాన ఆవశ్యకత
38 భావోద్వేగాలపై యాజమాన్యత
40 3 పాఠాలు
42 పిల్లల సక్సెస్‌కు పెద్దలకు టిప్స్
44 నైట్ అవుట్ చేస్తున్నారా?!
46 సంఖ్యామానం - ప్రయోగం
50 మార్పులు సరే, మార్గం తప్పుతున్నామేమో...
52 విద్య, మౌలిక హక్కు పట్ల ఎన్‌సిపిసిఆర్
56 బీదపిల్లలకు చదువు అందని ద్రాక్షేనా?!
58 ప్రయోగం ఫలించిన వేళ...
59 లయబద్ధంగా, వేగంగా రాయండి
60 ప్రాథమిక పాఠశాలల జనవరి సిలబస్
62 ఉన్నత పాఠశాలల జనవరి సిలబస్
64 విలువల కోసం బడి
66 వృత్త్యంతర విద్య, ఉపాధ్యాయుల శిక్షణ

24 భాష అంటే...!

30 వినడం... చదవడం.. లోపాలు అధిగమించే మార్గాలు

33. KiDs Zone

20 గణితబోధన ద్వారా చేకూరే విలువలు



వ్యక్తిత్వ వికాస రచనలు

సాఫ్ట్ స్కిల్స్
రూ. 60/-


నాలుగో ఆపిల్
రూ. 60/-

సూత్రధారులు
రూ. 60/-

ఒక్కడు
రూ. 125/-


గుడ్‌పేరెంట్
రూ. 60/-

నేనుసైతం
రూ. 60/-

గుడ్ స్టూడెంట్
రూ. 60/-

క్షమచేయొద్దు-క్షమచేయండి
రూ. 70/-

కౌన్సిలింగ్ సీక్రెట్స్
రూ. 125/-


లీడర్‌షిప్
రూ. 130/-

మాస్టర్ మైండ్
రూ. 130/-


మైండ్‌మేజిక్
రూ. 130/-

విజయం మీదే
రూ. 130/-

క్షమ చేయొద్దు - క్షమ చెయ్యండి
రూ. 60/-


జీనియస్
రూ. 60/-

మాటేమంత్రం
రూ. 60/-


టర్నింగ్ పాయింట్
రూ. 60/-

పాఠం చెప్పటం ఒక కళ
రూ. 100/-

ఇదండీ నా కథ
రూ. 125/-



లీడర్‌షిప్ ముచ్చట్లు
రూ. 75/-



ధీరూభాయి అంబాని - ఎదురీత
రూ. 60/-


ధీరూభాయిజమ్
రూ. 60/-

భారతీయ వ్యక్తిత్వ వికాసము
రూ. 150/-


విజయపథం
రూ. 60/-

ఎమెస్కో బుక్స్

ఎమెస్కో బుక్స్



మాస్టారూ... మీరే స్ఫూర్తిదాతలు

ఉపాధ్యాయులకు, చిన్నారులకు స్ఫూర్తిదాతలు కావాలంటే.... వారు లక్ష్యాలను ఏర్పరుచుకొని... లక్ష్యాలను సాధించే విధంగా ఉత్తేజాన్ని కల్పించడమే. ఇతరుల నుంచి ప్రభావితం కావడమే స్ఫూర్తి పొందడం. మీ విద్యార్థులు మిమ్మల్ని ఎంత ఎక్కువగా గౌరవిస్తే, వారు అంత స్ఫూర్తిని, ప్రోత్సాహాన్ని పొందే అవకాశం ఉంటుంది. మీ పిల్లలు మీ నుంచి స్ఫూర్తి పొందాలంటే.. ఈ కింది పద్ధతులు పాటించండి.

విద్యార్థులకు మీరు బోధించే పాఠ్యాంశాల పట్ల అమితమైన ఆసక్తిని కనబరచండి. ఎంతక్లిష్టమైన పాఠాన్ని చెబుతున్నప్పటికీ వారిలో ఉత్సాహం, ఆసక్తిని పెంచే విధంగా కాస్తంత హాస్యాన్ని జోడించండి. తద్వారా మీ ఆలోచనా సరళిని తేలిగ్గా అర్థం చేసుకోగలుగుతారు.

ప్రతి పాఠ్యాంశమూ నిజజీవితంలో ఏవిధంగా ఉపయోగ పడుతోందో వారికి విడమరిచి చెప్పండి. తద్వారా ఇలాంటి విషయాలను చిన్నారులు మరింత శ్రద్ధగా వినడానికి, సృజనాత్మకంగా ఆలోచించడానికి దోహదపడుతుంది.

విద్యార్థులతో అరమరికలు లేని గురుశిష్య బంధాన్ని ఏర్పరచుకోవాలి. వారు స్వేచ్ఛగా, భయంలేకుండా అడిగి తెలుసుకునే విధంగా అనుకూలించాలి. పిల్లలకు సహాయకారిగా ఉంటూ.. వారి అన్నివేళలా మద్దతునిస్తూ, వారిపట్ల దయ, కరుణ చూపించాలి. మీరు వారికి అన్నివిధాలా గైడ్ అన్న వాతావరణం కల్పించాలి. అప్పుడే మీరు వారికి మంచి మోడల్ అవుతారు.

విద్యార్థులతో వారి లక్ష్యాలను గురించి తరచుగా చర్చించండి. వాటినెలా సాధించాలన్నదానికి మీ వ్యక్తిగత అనుభవాలు జోడించి చెప్పండి. చిన్నారుల లక్ష్యాల సాధనకు అవసరమైన శిక్షణ, నేర్చుకోనేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించడానికి ప్రయత్నించండి. అదే వారిలో గొప్ప స్ఫూర్తినిస్తుంది.

విద్యార్థులకు మీరుచేసే సూచనలు, హెచ్చరికలు స్ఫూర్తిదాయకంగా ఉండాలి. ఏమాత్రం చులకనగా ఒక్క మాట వచ్చినా విపరీత అర్థాలు తీసుకుంటారు. కనుక వారిలో ఉత్తేజాన్ని నింపే మాటలే తరగతి గదిలో మాట్లాడండి.

స్ఫూర్తినిచ్చేవారు కొందరుంటారు. వారి బాటలో నడవాలని అందరూ భావిస్తారు. కొందరు ప్రయత్నించి విజయాలు సాధిస్తారు. ఇంతకీ ఇతరులకు ఎలా స్ఫూర్తినిస్తారు? తోటివారికి స్ఫూర్తిప్రదాత కావాలంటే ఈ సూత్రాలు అనుసరించండి...

మీరు చూపించే అభిమానాన్ని గుర్తించనంత వరకు... ఎదుటివారు మీరు చూపే ఆదరణ ఎంతదైనా మిమ్మల్ని పెద్దగా లెక్క చేయరు. అయినప్పటికీ మీ సహజ స్వభావాన్ని వీడవద్దు. ఇతరులతో కలిసి మెలసి ఉండేందుకు మనస్ఫూర్తిగా ఆసక్తి చూపండి.

ప్రతి ఒక్కరూ ఏదో సందర్భంలో ఇబ్బందులు, సమస్యలు ఎదుర్కొంటారు. ఆ సమయంలో వారికి మద్దతుగా నిలవండి. ఆ పరిస్థితుల నుంచి వారిని బయటపడేలా ఉత్సాహపరచండి. ఆయా పరిస్థితుల నుంచి బయటపడటానికి వారికి మీరు స్ఫూర్తిని ఇచ్చినవారవుతారు.

మీ చుట్టూ ఉండే వ్యక్తులు, పరిసరాలు, ప్రకృతి ఇలా సమస్త జీవప్రాణి నుంచి స్ఫూర్తిని, ఉత్తేజాన్ని పొందగలరు.

నిజానికి మీరు ఇతరులతో పంచుకోవాల్సిన అంశాలు చాలా ఉంటాయి. మీ జీవితానుభవాన్ని, మీ జ్ఞానాన్ని మీ దృష్టికోణంలో పలువురితో పంచుకోండి. కొన్ని సందర్భాల్లో మీ మాటలు, చేతలే ఇతరులకు స్ఫూర్తి కావచ్చు.

మీ విజయాలతోపాటు, అపజయాలనూ ఇతరులతో పంచుకోండి. తద్వారా సమస్యలు, ఇబ్బందులు తమకే కాదు... ఇతరులకూ ఉంటాయన్నది వారూ గ్రహిస్తారు.

నిజాలు వాస్తవాన్ని తెలియజేస్తాయి, కథలు స్ఫూర్తిని ఇస్తాయంటారు. బాల్యం నుంచీ వింటున్న కథలు, సామెతలు... అన్నీ చాలా పర్యాయాలు స్ఫూర్తినిస్తుంటాయి. అందుకనే మీరు నేర్చుకున్న, మీకు తెలిసిన ఆసక్తికరమైన అంశాలు, సంఘటనలు, కథలు ఇతరులకూ చెబుతుండాలి. స్వీయ స్ఫూర్తికి కొన్ని కథలు రూపొందించుకోవాలి.

ఇతరులకు స్ఫూర్తినివ్వాలంటే మీకు తెలిసిన సమాచారాన్ని, ఏదైనా అంశాన్ని స్పష్టంగా తెలియజేసే మాటకారితనం ఉండాలి. ఇతరులకు సులభంగా, చక్కగా అర్థమయ్యేలా ఆకట్టుకునేవిధంగా చెప్పగలగాలి. అందుకనే మీరు ఏదైనా ఎవరితోనైనా చెప్పేటప్పుడు మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. మీలోని మాటకారితనానికి పదునుపెట్టండి.

మనం చదువుకునే రోజుల్లో కొంతమంది ఉపాధ్యాయులు.. స్ఫూర్తినిచ్చేవారిలా కాకుండా అనుక్షణం మనల్ని వేధించినవారే. వారు మనం ఏ పనైనా ఎలా చేస్తామని సవాల్ చేస్తున్నట్టు ప్రవర్తించేవారు. మీరూ బాగా ఆ పరిస్థితిని ఎదుర్కొని నిలబడి ఉండవచ్చు. ఇతరుల సమస్యలు అర్థంచేసుకుని వాటి నుంచీ వారు బయటపడేందుకు ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొని వారికి సహకరించడంలో స్ఫూర్తిప్రదాత కావచ్చు.

పాఠ్యపుస్తకాలతో పాటు అదనపు సమాచారాన్నిచ్చే పుస్తకాలు చదువుతుండండి. నిరంతర అధ్యయనం వల్ల ఇతరులకు అవసర సమయంలో ఆ సమాచారాన్ని ఇచ్చివారికి ఎంతో మేలు చేసినవారవుతారు. మీకు స్ఫూర్తినిచ్చిన పుస్తకాల గురించి ఇతరులతో తరచుగా చెబుతుండండి. మీరు చదివిన అంశాల్ని ఇతరులతో చర్చిస్తుండడం, వారి నుంచి తెలియని విషయాలను తెలుసుకోవడం ఎంతో మంచిది.

మీకు మీరే స్ఫూర్తి...

అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేకపోయినా, దరిదాపులకు రాలేకపోతున్నా వెనుకబడిపోతున్నామని భావించడం కరెక్టే. మీలో స్ఫూర్తిదాయక ఆలోచనలు తగ్గడం అందుక్కారణం కావచ్చు. ఉపాధ్యాయులను, తోటివారినే స్ఫూర్తిదాతలుగా తీసుకోవాలని లేదు. మీకు మీరే స్ఫూర్తి తెచ్చుకోవచ్చు. అదెలాగంటారా.. ఈ చిట్కాలు అనుసరించండి...

లక్ష్యాన్ని నిర్ణయించుకోండి...

మీరు ఏం సాధించాలనుకున్నారో స్పష్టంగా నిర్ణయించుకోవాలి. అప్పుడు దాన్ని సాధించడానికి అనుసరించాల్సిన మార్గాలు, సూచనలు, సలహాలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇస్తారు. లక్ష్యం మిమ్మల్ని ఆ దిశగా వెళ్లేందుకు ఉత్సాహపరుస్తుంది. జీవితంలో దేన్నయినా సాధించాలన్నది పట్టుదలను, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. పరీక్షలు, భావిజీవితంలో స్థిరపడటం గురించి ఐడి సమయం నుంచే ఆలోచించాలి. అప్పుడే ఇతరులకూ స్ఫూర్తిదాయకంగా, రోల్‌మోడల్స్‌గా నిలుస్తారు.

మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి...

మీ తల్లిదండ్రులతోనూ, ఉపాధ్యాయులతోనూ, స్నేహితుల తోనూ చర్చించడంలో విసిగెత్తారా? మీరు చెప్పదలచుకున్నది ఎవరైనా విని, అర్థంచేసుకోవాలని అనుకుంటున్నారా? కొన్ని సందర్భాల్లో మీరు మానసికంగా కొంత ఒత్తిడికి లోనుగావచ్చు. అప్పుడు మీ పరిస్థితిని మీరే ప్రశ్నించుకోవాలి. ఇతరులకు మీరు చెప్పదలచుకున్నది ఎందుకు స్పష్టం చేయలేకపోతున్నాననేది ప్రశాంతంగా ఆలోచించండి. పరిష్కారం అదే లభిస్తుంది. అదే మీకు మంచి స్ఫూర్తినిస్తుంది.

ఉద్విగ్నతకు లోనుకాకండి...

మీరు సాధించాలనుకున్న లక్ష్యాలు మీ ఉద్విగ్నతపై ఆధారపడి ఉంటాయి. విజయాన్ని ఎలా సాధించాలి?, మనసును అదుపులో పెట్టుకోడం ఎలా వంటివి కొంతవరకే ఉపకరిస్తాయి.

మీకు మీరు స్ఫూర్తి పొందడమెలా?...

కొన్నాళ్లు స్పందించకపోవచ్చు, ఇంకొన్నాళ్లు స్పందనతో ఉత్సాహంగా ఉంటున్నావని అంటాడు ఓ జ్ఞాని. స్తబ్ధుగా ఉన్న రోజుల్లో పుస్తకాలు వదిలేసి అందరితో కలిసి తిరగాలని, ఆడుకోవాలని అనిపిస్తుంది. అలాంటి సమయంలో ఈ క్రింది సూత్రాలు అనుసరించి స్ఫూర్తి పొందండి.

1. బొమ్మలు వేయడం వస్తే బొమ్మలు వేస్తుండండి. మంచి సినిమాలు చూడండి, సంగీతాన్ని ఆస్వాదించండి. మంచి పుస్తకం చదవండి. మనసు ప్రశాంతత పొంది ఎంతో స్ఫూర్తి పొందుతారు.

2. ఏదీ చేయలేకపోతున్నాను, చదవలేకపోతున్నాను అని విమర్శించుకోవద్దు. నిజానికి మీ పనులన్నీ నిర్ధారించుకోనవసరం లేదు. మిమ్మల్ని ఇతరులతో పోల్చుకోవద్దు. బాధించే విధంగా ఎవరు మాట్లాడినా పట్టించుకోవద్దు. అందర్నీ మీరు సంతోషపెట్టలేరు. అందుకు ప్రయత్నించనూ వద్దు.

3. మీరు నమ్మినదాన్ని స్పష్టం చేయండి. మీరు నమ్మేది మీ అంతరాత్మను తెలియజేస్తుంది.

4. మీకు ఉత్సాహాన్నిచ్చే, స్ఫూర్తి కలిగించే అంశాలపైనే దృష్టి పెట్టండి. చుట్టూ ఉండేవారు, స్నేహాలు జీవితంలో ఏం సాధించగలమనేది తెలియజేస్తుంది. అందువల్ల మంచి ఆలోచనాపరులు, నిర్ణయాలు తీసుకోగలవారు స్ఫూర్తిదాతలతో కలిసి ఉండండి. మీకంటే బాగా ఆలోచించేవారు, చదివేవారు, మంచి నడవడిక ఉన్నవారితో స్నేహం చేయండి.



కిరణ్: మీ అన్నయ్య పెళ్లిలో మంగళ వాయిద్యాలు వద్దంటున్నాడట ఎందుకని?

చరణ్: మా అన్నయ్య లైబ్రేరియన్‌గా పనిచేస్తున్నాడు సౌండ్ వద్దంటూ!



మోహన్: ఏరా సినిమాకి వెళ్తున్నావని చెబుతున్నావ్ చేతిలో డిక్షనరీ ఉందేం?

పవన్: నేవెళ్లింది ఇంగ్లీషు సినిమాకి లేరా!

నా పిల్లల వికాసంలో నా పాత్ర

కోటె విజయ భాను,
ఎస్‌జిటి, పి. హెచ్. వాడ,
పాయకరావుపేట,
విశాఖపట్నం జిల్లా.

పిల్లలందరినీ గ్రూపులుగా విభజించి రకరకాలుగా మూల్యాంకనం చేయడం నాకు అలవాటు. పోటీతత్త్వం, టీమ్‌వర్క్ వంటి లక్షణాల లక్షణంగా ఈ పద్ధతి ద్వారా అలవాటు పడతాయని నా గట్టి నమ్మకం. కానీ పిల్లలెవరూ ఆ అమ్మాయిని తమ గ్రూపులోకి తీసుకోవడానికి ఒప్పుకోలేదు. మార్కులు పోతాయని భయం మరి!

ఆ అమ్మాయిని గ్రూపులో ఉంచితే చాలు, ఆమె ఫెర్ఫార్మెన్స్‌తో ఆ గ్రూపునకు ఎలాంటి సంబంధమూ ఉండదని పదిసార్లు నొక్కి వక్కాణించాక, ఒక గ్రూపులోకి ఆమెను తీసుకున్నారు. అటువంటి అమ్మాయిలో వ్యక్తిత్వ వికాసం, శ్రద్ధ, పద్ధతిలాంటివి ఆశించకూడదని అందరి అభిప్రాయం. ఏమో నేను మొండిదాన్ని. అక్షరమాల. గుణింతాలులాంటి ట్రెడిషనల్ పద్ధతులు పనిచేయలేదని మొదటే చెప్పాను కదా!

అప్పుడు గ్రాఫిక్ రీడింగ్‌ని ఆసరాగా చేసుకున్నాను. నీతికథలు, వివరణ, ఎక్కువగా రంగలక్ష్మితో గడపడం మొదలు పెట్టాను. మొదట వ్యక్తిగత పరిశుభ్రత మెరుగుపడింది. చింపిరిజుట్టుపోయి, రెండు జడలు రిబ్బన్లతో కట్టుకునేది. శుభ్రమైన బట్టలు కట్టుకునేది. ఆమెలో వచ్చిన ప్రతిచిన్న మార్పుకూ క్లాసంతా చప్పట్లు మారుమోగేవి! విద్యార్థులందరూ తమకు తెలియకుండానే ఆమె పట్ల బాధ్యత తీసుకోవడం మొదలుపెట్టారు. చీదరించుకున్నవాళ్లే పొగుడుతుంటే రంగలక్ష్మిలో ఆత్మవిశ్వాసం పెరిగింది.

తన గ్రూపు లీడర్ సహాయంతో అక్షరమాలలో అక్షరాలు ఒక్కొక్కటిగా చదవడం నేర్చుకుంది. నేను ఇంగ్లిష్ రైమ్స్ చెప్పినప్పుడు చాలా సంబరపడేది. కొన్నాళ్లకు తప్పుల్లేకుండా పాడటం నేర్చుకుంది. విద్యార్థుల పేర్లు ఇంగ్లిష్‌లో రాయడం నేర్చుకుంది. ఒక్కొక్కరి పేరు రాయడం నేర్చుకున్నప్పుడు ఆమె ముఖంలో సంతోషం చూడాలి. నేను, విద్యార్థులు ఇచ్చే ప్రోత్సాహం 99 శాతం పనిచేసిందని చెప్పవచ్చు. ఆఖరి పరీక్షల్లో రీడింగ్ యాక్టివిటీలో ఒక రిడెల్ ఇచ్చాను. అందులో ఒకటి... అందరూ జవాబు ఆలోచిస్తుండగానే రంగలక్ష్మి అంది.

అందరితో సఖ్యతగా మెలగడం, సహాయం చేయడం నేర్చుకుంది. తన పాఠశాలకు అందించిన లైబ్రరీ మెటీరియల్ పుణ్యమా అని కథలు వినడం, చదవడం, వాటి గురించి సొంతంగా మాట్లాడటం నేర్చుకుంది. నిజాయితీ, ఐకమత్యం మొదలైన గుణాలు ఒకరి నుంచి ఒకరికి అలవడ్డాయి. రంగలక్ష్మి వ్యక్తిత్వ వికాసం వైపు అడుగులు వేయడం చూసి అందరూ అచ్చెరువొందారు. మరి సామాన్య విద్యార్థులు అటువంటి అడుగులు వేయలేరా?

వ్యక్తి, వ్యక్తిత్వం వేర్వేరు కాదు. ప్రతి విద్యార్థికీ ఒక నడవడిక, ఒక వ్యక్తిత్వం ఉంటుంది. ఆ నడివడికనూ, వ్యక్తిత్వాన్నీ సరిదిద్ది, వికాసం వైపు నడిపించే స్నేహశీలి ఉపాధ్యాయుడు కావాలి. వ్యక్తి వికాసానికి విద్య ప్రాధాన్యత కలిగినది. అయితే విద్యనందించే విధానం ఇంకా ప్రాముఖ్యత కలిగి ఉంటుంది. మౌలిక నైపుణ్యాలను, సామర్థ్యాలను వృద్ధి చేసి, విలువలను పెంపొందించడంలో విద్య ప్రముఖ పాత్ర పోషిస్తుంది.

విద్యాబోధనలో అభ్యసన బదలాయింపునకే మనం ప్రాధాన్యత ఇస్తున్నాం. జ్ఞానాన్ని విద్యార్థి మెదడులోకి చొప్పించినంత మాత్రాన విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి సాధిస్తాడన్న నమ్మకం పేలవమైనదేగాక, హాస్యాస్పదమైనది కూడా!

పాఠశాలలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పునాది వేసి వృద్ధి చేయగలగాలి. అటువంటి వాతావరణాన్ని సృష్టించగలగాలి. నిజాయితీ, నిజం, మంచితనం, సత్ప్రవర్తన అనేవి సమాజాన్ని నిర్దేశిస్తాయి.

మనం నిర్దేశించుకున్న సూత్రాలు, ఆదర్శాలకు కట్టుబడి క్షణిక నిర్ణయాలను తావివ్వకుండా ఉండటం వల్ల, జీవించాలన్న ధైర్యం, జీవించే విధానం వస్తుంది.

మానవ మేధస్సును అభివృద్ధి పరచడంలో, సమాజం. సంస్కృతి, పరిసరాలు ప్రభావం చూపిస్తాయి. విద్యావిధానం, బోధనా పద్ధతుల ద్వారా విద్యార్థి మేధస్సును, అవగాహనా శక్తిని పెంచవచ్చు. విద్య, విద్యార్థిలోని అంత:సామర్థ్యాలను వెలికితీసి, వృద్ధి చేయాలి. అవి పౌరునిగా మారినప్పుడు, జీవితంలో అడుగుపెట్టినప్పుడు ఉపయోగపడతాయి. వెలికితీయని అంత: సామర్థ్యాలు నిరుపయోగంగా మారతాయి.

తరగతి గదులు, చర్చలు, వాగ్వివాదాలు, పరస్పర భావ ప్రకటనతో విద్యుదీకరించబడాలి. ఆచరణకు మార్గం సుగమం చేయాలి.

తరగతి గదుల్లో విద్యార్థులు తమ జ్ఞాన పరిధిని, హక్కులను తెలుసుకుంటారు. ఆత్మగౌరవం పెంపొందించుకుంటారు. తరగతి గదిలోనే తమ సామర్థ్యాలను (వాదించడం, సంభాషించడం, చలాకీతనం, చిత్రలేఖనం, గానం)వంటి నైపుణ్యాలను కనుగొంటారు.



తమ చర్చను, వాదనను, మాటలను ఎవరైనా వింటారా? లేదా? తమకు నైపుణ్యాలు కలవా? లేదా? అన్నది చాలా తేలికగా నిర్ధారించుకుంటారు. బోధనా విధానం వల్లే ఇదంతా సాధ్యమవుతుంది.

శక్తిహీనులుగా తయారైన వారు సవాళ్లను ఎదుర్కొనలేరు. శక్తిపుంజుకున్న రంగలక్ష్మి తన అంత:సామర్థ్యాలను మా అందరి సహకారంతో వెలికితీయగలిగింది. మూడు అంశాలను ఆసరాగా చేసుకొని వ్యక్తిత్వ వికాసం వైపు అడుగులు వేసింది. అవి ఏమై ఉండవచ్చు?

ఉపాధ్యాయుడు కల్పించాల్సిన వనరులివే...

ఇక తరువాత విషయాలు వాటంతట అవి జరిగిపోతాయని వేరే చెప్పాలా?



సి.వి.సర్వేశ్వర శర్మ
ప్రెసిడెంట్,
కోనసీమ సైన్స్ పరిషత్,
అమలాపురం
98668 43982

భారతీయ రసాయన కర్మాగార పితామహుడతడు

అతడొక ఉపాధ్యాయుడు, కానీ అతని ఇంటి మేడ మీద ఎన్నో ఎముకల గుట్టలు. అనుదినం ఆ ఊరి కసాయివాని వద్ద నుండి సంచుల నిండా ఎముకలు కొనుగోలు చేసి మేడ మీద పోస్తున్నాడు.

ఇరుగుపొరుగువారికి చాలా కోపమొచ్చింది. అతనికి ఎముకలతో పనేమిటి? వాటి దుర్గంధం భరించడం కష్టంగా ఉంది. పైగా ఆ ఎముకల కోసం కాకులు, గ్రద్దలు, రాబందుల విహారాలు అధికం కావడం పెద్ద సమస్యగా తయారైంది.

ఆ ఉపాధ్యాయుడి మీదకు చుట్టుపక్కల వారు దండయాత్రకు వచ్చారు. అదృష్టవశాత్తూ అతడి స్నేహితుడు వారందరికీ సర్దిచెప్పి పంపేశాడు. తనకు గల ఖాళీ స్థలంలో భద్రపరుచుకోమన్నాడు.

ఆ ఉపాధ్యాయుడు ఆ ఎముకలన్నింటినీ ఖాళీ స్థలంలో ఉంచాడు. అవి ఎండకు బాగా ఎండాయి. అప్పుడు వాటిని దగ్గరకు చేర్చి నిప్పు పెట్టాడు. పెద్ద పెద్ద మంటలు రావడం, అందునా ఎముకలు కాలడం వల్ల పోలీసులొచ్చి ఆ ఉపాధ్యాయుడిని హంతకునిగా భావించారు. అవన్నీ జంతువుల ఎముకలని వారికి నచ్చజెప్పి ఆ సమస్య నుంచి బయటపడేసరికి అతడెన్నో అవస్థలు పడ్డాడు.

కాలిన ఎముకల బూడిదను తీసుకొని తన పరిశోధనాశాలకు వెళ్లాడు ఆ ఉపాధ్యాయుడు. ఆ బూడిదకు సల్ఫ్యూరిక్ ఆమ్లం కలిపాడు. లైమ్ యొక్క సూపర్‌ఫాస్ఫేట్ ఏర్పడింది. దానికిసోడా కలిపాడు. సోడా యొక్క ఫాస్ఫేట్ ద్రవం ఏర్పడింది. ఈ ద్రవాన్ని మరిగించాడు. సోడా ఫాస్ఫేట్ స్ఫటికాలు ఏర్పడ్డాయి. కొద్దిగా స్ఫటికాలను రుచిచూశాడు. గొప్ప ఆనందం పొందాడు. వ్యర్థంగా పడి ఉన్న జంతు ఎముకల నుంచి నాడీ బలవర్థక ఔషధం తయారుచేయగలిగాడు.

తొలి ఔషధ పరిశ్రమ

ఈ ఔషధాన్ని ఎక్కువ మొత్తంలో తయారుచేయగలిగాడు. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకున్న ఔషధాల కన్నా ఇది మంచి ఫలితాలనిస్తోంది. దేశీయంగా తయారైన దీనిని వినియోగించడానికి ఎవరూ ముందుకు రాలేదు. కానీ వైద్యులు దీని విలువ గుర్తించడంతో బాగా ప్రచారంలోకొచ్చింది.

బెంగాల్ కెమికల్ అండ్ ఫార్మాస్యూటికల్స్‌వర్క్స్ అనే ఔషధ పరిశ్రమ మొదలైంది. ఇదిప్పుడు మనదేశంలో అతి పెద్ద పరిశ్రమ. 1892లో చిన్న పరిశ్రమగా మొదలైంది. ఇప్పుడీ పరిశ్రమ ఇంజెక్షన్ చేసే మందులను, సబ్బులను, పెర్‌ఫ్యూమ్‌లను, ఆల్కలాయిడ్స్ వంటి వాటిని భారీగా ఉత్పత్తి చేస్తోంది. ఆ ఉపాధ్యాయుడే ఒక సంప్రదాయమైన ధనిక కుటుంబంలో జన్మించిన ప్రఫుల్ చంద్రరే.

పట్టుదల, దీక్ష, లక్ష్యసాధన, కృషి, ఓర్పు, సహనం వంటి ఇతడి సహజ

లక్షణాలు... అతడిని విజయపథం వైపుకు నడిపించాయి. 1861 ఆగస్టు 2న ఖుల్నాలోని రర్లీ కటిపారా అనే గ్రామంలో జన్మించాడు. ఆ గ్రామం ఇప్పుడు బంగ్లాదేశ్‌లో ఉంది. అతడి తండ్రి హరిశ్చంద్రచౌదరి. తల్లి భువన మోహినీ దేవి.

ప్రాథమిక విద్య కలకత్తాలో పూర్తి చేశాడు. అక్కడ ఇంటర్ వరకు చదివాడు. ఇంగ్లాండులోని ఎడిన్‌బర్గ్ విశ్వవిద్యాలయం నుండి బిఎస్సీ, డి.ఎస్సీ డిగ్రీలు సంపాదించాడు. కలకత్తాలోని ప్రెసిడెన్సీ కళాశాలలో 1888 నుంచి 1916 వరకు అధ్యాపకునిగా పనిచేశాడు. జగదీశ్ చంద్రబోస్‌తో ఒక సంవత్సరం కలిసి పనిచేశాడు.

మాతృభాషలోనే విద్యాబోధన చేయాలనే ఆలోచనకు నాంది పలికాడు. ఒకసారి అతడు బెంజిమన్ ఫ్రాంక్లిన్ ఆత్మకథ చదివాడు. ఆ కథ రే జీవిత గమ్యాన్ని మార్చివేసింది. అతడికి సైన్స్ పట్ల మక్కువ కలిగింది.

సన్యాసిలా జీవితం గడిపిన పండితుడు

సైన్సులోనేగాక, రాజకీయం, చరిత్ర, ఆర్థికశాస్త్రాల్లో ఆయన పండితుడు. రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనేవాడు. గాంధీజీ ఆయనను సైన్సు ప్రవక్తగా అభివర్ణించేవారు. ఆచార్య అనే బిరుదునిచ్చారు. గోపాలకృష్ణ గోఖలే, మహాత్మాగాంధీవంటి వారితో సన్నిహితంగా మెలిగేవాడు.

తనకంటూ ఒక కుటుంబాన్ని ఏర్పాటుచేసుకోకుండా దేశం కోసం, దేశ ప్రజల కోసం జీవించాడు. సంస్కృతం, లాటిన్, ఫ్రెంచ్, ఇంగ్లీష్ వంటి అనేక భాషల్లో ఆయన నిష్ణాతుడు. వివాహం చేసుకోక ఆ జన్మ బ్రహ్మచారిగా ఉండిపోయాడు. ఎంత ధనం ఆయన వద్ద ఉన్నా తన అవసరాలకు మించి ఖర్చు చేయక ఒక సన్యాసిగా జీవించాడు. విదేశీ దుస్తులను విసర్జించి స్వదేశీ ఖద్దరు వాడేవాడు.

1894లో మెర్క్యూరస్ నైట్రేటును కనుగొన్నాడు. ఎక్కువ పాదరసంపై చల్లని నైట్రికామ్లం పోయడం వల్ల తెల్లని స్ఫటికాలు ఏర్పడతాయి. ఆ తరువాత అవి మెర్క్యూరిక్ నైట్రేటుగా మారతాయి. ఈ పరిశోధన అతడి జీవిత గమనాన్ని మార్చివేసింది. 1896లో ఈయన పరిశోధనా ఫలితాలను లండన్‌లోని కెమికల్ సొసైటీ జర్నల్ ప్రచురించింది.

ఆ తరువాత అతడు అమ్మోనియా నైట్రేట్‌ను తయారు చేయడానికి పూనుకున్నారు. అది రంగులేని ఒక స్ఫటిక లవణం. ఎరువుగా ఉపయోగపడుతుంది. టి.ఎన్.టి, అల్యూమినియం పొడితో కలిపితే పేలుడు పదార్థం తయారవుతుంది.

బతకడానికి అవసరమైనదానికంటే ఒక్క పైసా ఎక్కువగా ఎప్పుడూ వాడుకోలేదు. పేద ప్రజల కోసం, విద్యార్థుల కోసం తన డబ్బంతా ఖర్చు పెట్టేవాడు. పాతికేళ్లుగా తాను నివసిస్తున్న గదిలోనే 1944 జూన్16న తుదిశ్వాస విడిచిపెట్టాడు. ఎంతో అంతర్జాతీయ కీర్తిని సంపాదించుకున్నాడు.



నాబడి... నా ప్రయోగం... - 12

అమూర్త భావనల అభ్యసనకు మూర్త భావనలతో పునాది...

మేడా ప్రసాద్
అనంతపురం, 94911 32517
pragathiprasadmeda @gmail.com

"కృత్యంతో నాస్తి దుర్భిక్షం"... అరే ఇదేమిటి "కృషితో నాస్తి దుర్భిక్షం" కదా ప్రింట్ మిస్టేక్ అయిందేమో అని అనుకుంటున్నారా. లేదండీ మీరు చదివింది కరెక్టే. కృత్యంతో కృషిచేస్తే (కృత్యాధార పద్ధతిలో ఉపాధ్యాయులు పాఠాలు బోధించి.. పిల్లలతో అభ్యసింపజేస్తే..) పిల్లల్లో అజ్ఞానం అనేది లేకుండా చేయవచ్చనేది నా అనుభవ సారం. దీన్ని నిరూపించడానికి నాకు ఎన్నో ఉదాహరణలున్నాయి. కానీ తాజా తరగతి గది అనుభవంతో దీన్ని వివరించే ప్రయత్నం చేస్తాను...

బోధనాంశం

2వ తరగతి గణితంలో 3, 5, 7 అంకెలతో ఏర్పడే మూడంకెల సంఖ్యలను వీలైనన్ని రాయడం అనే అంశాన్ని పిల్లలకు నేర్పడం. మొదట ఈ భావనను బోధించడానికి నేనెంచుకున్న బోధనా పద్ధతి... ఉపన్యాస పద్ధతి.

బోధించిన విధానం

3, 5, 7 అంకెలను నల్లబల్లపై రాసి ఆ అంకెల స్థానాలను మార్చి 357, 375, 735, 753, 537, 573 అనే మూడంకెల సంఖ్యలు రాయొచ్చని చెప్పాను.

విశ్లేషణ

రెండో తరగతిలోని మొత్తం 15 మంది పిల్లల్లో మొదట ఇద్దరు అర్థం చేసుకొని మూడు వేర్వేరు అంకెలతో ఏర్పడే మూడంకెల సంఖ్యలను సరిగ్గా చెప్పారు. దీన్ని గమనించిన తరువాత మరో ముగ్గురు పిల్లలు సరిగ్గా చెప్పారు. చివరిగా మరో ఇద్దరు పిల్లలు సరిగ్గా చెప్పారు. అంటే మొత్తం 15 మంది పిల్లల్లో ఏడుగురు మాత్రమే చెప్పారు. మిగిలిన ఎనిమిది మందిని ప్రయత్నించమంటే మలి ప్రయత్నంలో ఒక ముగ్గురు మాత్రం కొన్ని తప్పులతో చెప్పే ప్రయత్నం చేశారు. మిగిలిన ఐదుగురు బిక్కమొహం వేసుకొని చూస్తున్నారు.

మరి తరగతిలో పిల్లలందరికీ అర్థమయ్యేలా చేయాలంటే ఏం చెయ్యాలి? నాలో నేనే వేసుకున్న ఈ ప్రశ్నకు నా ఆత్మారాముడు వెంటనే చెప్పిన సమాధానం 'కృత్యాధార పద్ధతి'లో బోధించమని. మరి కృత్యం చేసి చూపాలంటే, పిల్లలతో చేయించాలంటే బోధనోపకరణాలు కావాలి. మరి ఈ బోధనాంశం కోసం ఇంతవరకు నేను బోధనోపకరణాలు తయారుచేసుకోలేదు. ఎలా చెబితే వారికి అర్థమవుతుందా అని ఆలోచిస్తున్న నా దృష్టి చాలా రోజుల నుంచి సేకరించి పెట్టుకున్న ఖాళీ పౌడరు డబ్బాలపై పడింది. వెంటనే కొన్ని చార్టు ముక్కలపై 0 నుంచి 9 అంకెలను విడివిడిగా బోల్డ్







మార్కర్‌తో రాసి ఖాళీ పౌడరు డబ్బాల పైన సెలోఫిన్ టేపుతో అంటించి బోధనోపకరణం సిద్ధం చేసుకున్నాను. ఏదో ఒకరోజు బోధనోపకరణంగా ఉపయోగించకోవచ్చని సేకరించి ఉంచుకున్న ఖాళీ పౌడరు డబ్బాలు ఆరోజు అలా ఉపయోగ పడ్డాయన్నమాట. అందుకే అనిపిస్తుంది ఉపాధ్యాయులు ఆలోచిస్తే కాదేదీ బోధనోపకరణానికి అనర్హం.

సవరణాత్మక బోధన

సవరణాత్మక బోధన అంటే... పిల్లలకు ఒక అంశాన్ని ఉపాధ్యాయులు ఒక పద్ధతిలో బోధించిన తరువాత పిల్లల్లో కొందరికి అర్థంగాక "మీరు బోధించిన పద్ధతి ద్వారా నాకు అర్థం కాకపోతే, నాకు అర్థమయ్యే పద్ధతిలో మీరు బోధించలేరా...?" అని అడిగే ధైర్యం లేక బిక్కమొహం వేసుకొని మనవైపు బేలగా చూస్తూ ఉండే పసి మనసులను అర్థం చేసుకొని వారికి మరొక పద్ధతిలో ఆ అంశాన్ని బోధించి

అర్థమయ్యేటట్లు చేసే బోధనా ప్రయత్నమే.

సవరణాత్మక బోధనలో నేనెంచుకున్న బోధనా పద్ధతి... కృత్యాధార బోధనాభ్యసన పద్ధతి.

బోధించిన విధానం

అంకెలు రాసి అతికించి ఉంచుకున్న ఖాళీ పౌడరు డబ్బాల్లో మూడు వేర్వేరు అంకెలున్న డబ్బాలను(6, 9, 3 అంకెలున్న డబ్బాలు) తీసుకొని వాటిని పిల్లలకు కనబడేటట్లు బల్లపై వెనకగా ఉంచి ఖాళీ పౌడరు డబ్బాలపైన ఉన్న అంకెలను చదవమని పిల్లలకు చెప్పి వారితో చదివించాను. వాటిని ముందుకు తీసుకొచ్చి 693 అనే సంఖ్య ఏర్పడుతుందని చెప్పి ఆ సంఖ్యను పలకపై రాశాను. తరువాత ఆ డబ్బాలను క్రమ పద్ధతిలో మారుస్తూ 639, 369, 396, 963, 936 సంఖ్యలు ఏర్పడతాయని వారికి చూపిస్తూ ఆ అంకెలను పలకపై రాశాను. ఈ పద్ధతిలో బోధిస్తున్నప్పుడు పిల్లల మొహంలో ఉపన్యాస పద్ధతిలో బోధిస్తున్నప్పుడు కనబడ్డ అయోమయం స్థానంలో తామూ చేయగలమన్న ఆత్మవిశ్వాసం ప్రస్ఫుటంగా కనిపించింది. తరువాత పిల్లలకు వేరే అంకెలున్న ఖాళీ పౌడరు డబ్బాలు, పలక ఇచ్చి కృత్యం చేయండని, ఆ అంకెలతో వచ్చే మూడంకెల సంఖ్యలను పలక మీద

రాయండని చెప్పాను. మొదట బాగా వచ్చిన పిల్లలు క్రమపద్ధతిలో ఖాళీ పౌడరు డబ్బాలను మారుస్తూ ఏర్పడిన సంఖ్యలను చక్కగా పలకపై రాసి కృత్యం పూర్తిచేశారు. ఉపన్యాస పద్ధతిలో బిక్క మొహం వేసుకొని కూర్చున్న పిల్లలు తదుపరి కృత్యం చేయడానికి తమకు అవకాశం ఇవ్వాలని అప్రయత్నంగా చేతులు పైకెత్తి అవకాశం తీసుకొని కృత్యాన్ని పూర్తిచేయడం, విజయ గర్వంతో వెళ్ళి వాళ్ళస్థలంలో కూర్చోవడం చూసి నాకు వృత్తిధర్మం నిర్వర్తించానన్న తృప్తిని (జాబ్ శాటిస్ఫాక్షన్) కలిగించింది. "కృత్యంతో నాస్తి దుర్భిక్షం" అని మరోసారి అనిపించింది.

"కృత్యంతో నాస్తి దుర్భిక్షం" అని నేను నమ్మడానికి కారణం మరో ముఖ్యమైన దృగ్విషయంతో వివరించే ప్రయత్నం చేస్తాను.

మా పాఠశాల గ్రంథాలయంలో(అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కూడా తప్పక ఉంటాయి) ఉపాధ్యాయులు తమ వృత్తి నైపుణ్యం పెంచుకోవడానికి దోహదపడే చాలా పుస్తకాలు(రాజీవ్ విద్యా మిషన్ వారు సరఫరా చేసిన) ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలలో పనిచేసే

ఉపాధ్యాయులకు అందుబాటులో లేని అత్యంత విలువైన ఉత్ప్రేరకాలుగా పనిచేసే ఆ పుస్తకాలను నేను కూడా నా వృత్తి నైపుణ్యం పెంచుకోవడానికి వీలున్నా లేకున్నా చదివే నేను, ఆ పుస్తకాల్లో "పిల్లలు – లెక్కలు – టీచరు" అనే పుస్తకం చదవడం జరిగింది. ఆ పుస్తక రచయిత వృత్తిరీత్యా ఉపాధ్యాయులైన పోరెడ్డి అశోక్‌గారు 'అమూర్తమైన గణితాన్ని పిల్లలు నేర్చుకునే క్రమం', 'గణిత ఫోబియాను దూరం చేయడం ఎలా?', 'సంఖ్యా పరిచయంలో వివిధ దశలేమిటి', 'కూడికలు తీసివేతలు చేసేటప్పుడు పిల్లలు చేసే తప్పులేమిటి?' అనే అంశాలపైన సోదాహరణంగా వివరించే ప్రయత్నం చేశారు. తీసివేతలు చేసేటప్పుడు పిల్లలు చేసే తప్పులేమిటి? అనే అంశంపైన పోరెడ్డి అశోక్‌గారు ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని 8 పాఠశాలల్లో 3వ తరగతి చదివే 120 మంది పిల్లలపైన పరిశోధన జరిపి దాదాపు 90 శాతం మంది పిల్లలు తప్పుచేస్తున్నారు అని తాను ఫలితాన్ని విశ్లేషించి. లెక్కలు బోధించే ఉపాధ్యాయులు ఇటువంటి అంశాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని, విద్యార్థులు గణిత సమస్యలను తార్కికాలోచన శక్తితో పరిష్కరించే దిశగా ఉపాధ్యాయులు బోధించాలని కోరారు. ఈ విషయం నన్ను బాగా ఆలోచింపజేసింది ఎందుకంటే ఇదే అంశం(రెండు లేదా అంతకంటే ఎక్కువ సున్నాలు వరుసగా ఉన్న సంఖ్యనుంచి (ఉదా : 1000, 2000, 3000, 4000...) ఒకంకె లేదా రెండంకెల సంఖ్యలను తీసివేయమని చాలామంది పిల్లలను(మూడో తరగతి ఆపై తరగతులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల మరియు వివిధ రకాల ప్రైవేటు పాఠశాల పిల్లలను) అవకాశం వచ్చిన ప్రతిసారీ అడిగి పరిశీలించేవాడిని ఫలితం పోరెడ్డి అశోక్‌గారి పరిశోధనకు అతికినట్లు సరిపోయింది. ఒకటీ అర సందర్భాలలో కరెక్టుగా చేసినా సున్నాలు కొట్టేసి వాటిస్థానంలో తొమ్మిదులు ఉంచారెందుకని ప్రశ్నిస్తే, 'అదంతే, అలాగే చేయాలని మా మిస్ చెప్పింది లేదా మా సార్ చెప్పారు' అని చెప్పడం జరిగింది.



దీనికి కారణం నేను మీకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదనుకుంటా. ఒక గణిత భావనను ఎక్కువ శాతం పిల్లలు తప్పుచేస్తున్నారంటే లోపం ఎక్కడుందో ఉపాధ్యాయలోకానికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదనుకుంటా. ఈ తరహా తీసివేతలను నేను గతంలో మూడో తరగతి విద్యార్థులకు షార్ట్‌కట్ పద్ధతిలో నేర్పించి, అటువంటి తీసివేత లెక్కలున్న కృత్యపత్రాలను వారికిచ్చి పిల్లలందరూ కరెక్టుగా చేసేటట్లు తర్ఫీదిచ్చాను. కానీ ఎందుకు సున్నాల స్థానంలో తొమ్మిది వచ్చిందని అడిగితే... పిల్లలు బిక్క మొహం వేస్తున్నారు. గణితంలో పిల్లలు తాము చేసిన పనికి కారణాలు చెప్పేలా ఉంటేనే కార్యాకారణ చింతన అనే విద్యా ప్రమాణం సాధించినట్లవుతుంది. లేకుంటే గుడ్డి పద్ధతిలో లెక్క చేసినట్లవుతుంది. మరి ఈ తరహా తీసివేత లెక్కలను పిల్లలు దోషాల్లేకుండా అవగాహనతో కార్యాకారణ చింతనతో చేయాలంటే ఏం చేయాలని ఆలోచిస్తున్న నాకు నా ఆత్మారాముడు రొటీన్‌గా ఇచ్చిన సమాధానం... 'కృత్యాధార పద్ధతి'లో బోధించమని.

మరి కృత్యాధార పద్ధతిలో బోధించాలంటే బోధనోపకరణాలు కావాలి. ఏ బోధనోపకరణమైతే ఈ అంశాన్ని పిల్లలకు చక్కగా బోధించ

చిట్టి: మా అమ్మ రోజుకో అగ్గిపెట్టె తగలేస్తుందని మా నాన్న తిట్టారు. ఇప్పుడు రోజుకో అగ్గిపుల్ల మాత్రమే వాడుతుంది.
సంధ్య: అవునా! అదెలా సాధ్యం?
చిట్టి: ఉదయం వెలిగించిన గ్యాస్ రాత్రి వంటయ్యే వరకూ ఆర్పట్లేదు.



రాజు: మా కుక్క రెండు రోజులుగా కనిపించడం లేదురా!
బంటి: అయితే పత్రికలో ప్రకటన ఇవ్వలేక పోయారా!
రాజు: ఇవ్వొచ్చు కానీ దానికి చదవడం రాదుగా...!

వచ్చు, పిల్లలతో అభ్యసింపజేయవచ్చు అని ఆలోచించిన నాకు చాలారోజుల తరువాత స్ఫురించిన ఆలోచనను వెంటనే అమలులోపెట్టి బోధనోపకరణం రూపొందించుకున్నాను. ఆ బోధనోపకరణం పేరు "తీసివేత యంత్రం".

తీసివేత యంత్రం తయారీకి కావలసిన సామగ్రి

0.5 సెం.మీ మందం, ఒకటిన్నర అడుగు పొడవున్న నాలుగు కడ్డీలు, ఒక ఇంచు వెడల్పు ఒకటిన్నర అడుగు పొడవున్న ఒక ఇనుప పట్టీ, చెక్క దిమ్మ, వృథాగా ఒక ఇంచు మందం ఉన్న ప్లైవుడ్ షీటు.

తీసివేత యంత్రం తయారుచేసుకున్న విధానం

ఇనుప పట్టీ పైన నాలుగు ఇనుప కడ్డీలను నాలుగు ఇంచుల ఎడంతో వెల్డింగ్ చేయించుకొని, దానిని చెక్క దిమ్మెపైన బిగించి మా విద్యా వాలంటీర్ లక్ష్మీనారాయణ సహాయంతో పెయింట్ వేయించి కృత్యానికి సిద్ధంగా ఉంచుకున్నాను. తరువాత ఒకట్లకు, పదులకు, వందలకు, వేలకు ప్రాతినిధ్య పరచడానికి మా ఇంట్లో ఉన్న ప్లైవుడ్ షీటును కార్పెంటర్ దగ్గరికి తీసుకెళ్ళి పదులను ప్రాతినిధ్య పరచడానికి రెండు ఇంచుల పొడవు వెడల్పులతో ఇరవై బిళ్ళలుగా కత్తిరించుకున్నాను. అలాగే పదులను ప్రాతినిధ్య పరచడానికి మూడు ఇంచులు పొడవు, రెండు ఇంచుల వెడల్పు ప్లైవుడ్ బిళ్లలను ఒక ఇరవై, వందలను ప్రాతినిధ్య పరచడానికి నాలుగు ఇంచుల పొడవు, రెండు ఇంచుల వెడల్పు ఉన్న ప్లైవుడ్ బిళ్లలను ఒక ఇరవై, చివరిగా వేలను ప్రాతినిధ్య పరచడానికి ఐదు ఇంచుల పొడవు, రెండు ఇంచుల వెడల్పు ఉన్న బిళ్లలను ఒక ఇరవై కత్తిరించి ఉంచుకొని వాటిని 0.5 సెం.మీ. కడ్డీలలోకి సులభంగా చొప్పించేంత రంధ్రాన్ని ఆ బిళ్లల మధ్యలో వేయించాను.



తండ్రి: ఏరా బిట్టూ! ఎందుకు ఏడుస్తున్నావ్

బిట్టు: అమ్మ నిన్న కొట్టింది!

తండ్రి: మరి ఈ రోజు ఏడుస్తున్నావేం?

బిట్టు: నిన్న మీరు లేరుగా మరి!



టీచర్: కావ్యా మతిమరుపుకి, జ్ఞాపకశక్తి తేడా చెప్పు?

కావ్య: మనకు ఇవ్వాల్సినవి గుర్తు పెట్టుకోవడం జ్ఞాపకశక్తి, మనం ఇవ్వాల్సినవి మరిచి పోవడం మతిమరుపు

గణితబోధన ద్వారా చేకూరే విలువలు

– కొమ్మల వెంకట సూర్యనారాయణ
లెక్చరర్, డైట్, బొమ్మూరు

ప్రతి శాస్త్రానికీ బోధించడం ద్వారా కొన్ని విలువలు చేరతాయి. భాషాశాస్త్రాలను బోధించడం ద్వారా కొన్ని విలువలను సాధించగలిగితే, సాంఘిక శాస్త్రం బోధించడం ద్వారా కొన్ని విలువలు, గణితం బోధించడం ద్వారా మరికొన్ని విలువలు సాధించగలుగుతాం.

విశాల దృక్పథంతో చూస్తే గణితశాస్త్రానికి 'యంగ్' 'మునిక్'లు సూచించిన ప్రయోజన విలువ, 'బ్లాక్ హార్స్ట్' , 'స్మార్లింగ్'లు సూచించిన సమాచార విలువ, ' మునిక్' సూచించిన సిద్ధపరిచే విలువ, సాంసకృతిక విలువ, క్రమశిక్షణ విలువ ముఖ్యమైనవిగా భావించవచ్చు. గణితానికి ఉన్న మరో ముఖ్యమైన విలువ వినోదపు విలువ.

ఉత్తమ గణిత ఉపాధ్యాయుడు బోధించే ప్రతి గణిత భావనను పై విలువలను దృష్టిలో ఉంచుకొని ఆయా భావనలను బోధించడం జరుగుతుంది. ఇప్పుడు ఒక్కొక్క విలువను అర్థం చేసుకుందాం.

ప్రయోజన విలువ

గణితానికి అపారమైన ప్రయోజన విలువ ఉన్నదని చెప్పొచ్చు. సూటిగా చెప్పాలంటే గణితం లేనిదే మానవ మనుగడే ప్రశ్నార్థకమని చెప్పొచ్చు. ఎందుకుంటే రోజువారీ దినచర్యలో కూలీవాని నుంచి కోటీశ్వరుని వరకు అంకెలతో అనుబంధం ఉండని క్షణం ఉండదు. విద్య, వైద్య, పారిశ్రామిక, రక్షణ, ఆర్థిక వంటి అనేక రంగాల్లో నిరంతరం గణితం ఉపయోగిస్తూనే ఉంటాం. ఇంత అపారమైన ప్రయోజం కలిగిన గణితం బోధనలో విద్యార్థులకు గణితానికి ఉండే ప్రయోజన విలువను వివరించే విధంగా గణిత భావనలను వివరించాలి. అంతేగానీ గణిత భావనల సమాచారాన్ని విద్యార్థుల మెదడులో నింపే విధంగా భావించి బోధన చేయరాదు. అందుకే గణితంలో వివిధ భావనలకు సంబంధించిన నిత్య జీవితంలో ప్రయోజనాన్ని సందర్భోచితంగా విద్యార్థుల మనసుకు హత్తుకునేలా ఆ ప్రయోజనాన్ని అర్థం చేసుకొని ఆచరణలో పెట్టేలా వివరించాలి.

ఉదాహరణకు సంకలన భావన వివరించిన సందర్భంలో నిత్య జీవితంలో సంకలన సమస్యలు ఉదహరించాలి. ఉదాహరణకు మీ ఇంట్లో నెలవారీ తెచ్చుకునే కిరాణా సామానులు.., వాటికయ్యే మొత్తం సొమ్ము గురించి చెప్పాలి.

అదే గుణకార భావన వివరించిన సందర్భంలో నిత్య జీవితానికి అనుసంధానిస్తూ మీ ఇంటిలో ప్రతిరోజూ 2 లీటర్ల చొప్పున పాలు తీసుకుంటే 31 రోజులు గల నెలల్లో ఎన్ని లీటర్ల పాలు కొన్నట్లు? అదేవిధంగా లీటరు పాలుకు 36 రూపాయల చొప్పున నెలకు ఎంత సొమ్ము చెల్లించాలి వంటి సమస్యలను అడగాలి. ఇక భాగహార భావన వివరించిన సందర్భంలో మీ ఇంట్లో మీ అమ్మగారు ఒక్కొక్క రేకులో నాలుగు ఇడ్లీలు పట్టేలా ఐదు రేకులు గల ఇడ్లీ పాత్రలో ఇడ్లీలు తయారుచేస్తే మీ ఇంట్లో నలుగురు ఉంటే ఒక్కొక్కరికి ఎన్ని ఇడ్లీలు వస్తాయి? అని అడగాలి.

ఈ విధంగా బోధించే ప్రతి భావనలోనూ అవకాశమున్న ప్రతి సందర్భంలోనూ గణితాన్ని నిత్య జీవితంలో ఉండే ప్రయోజనాన్ని వివరించి బోధించడం ద్వారా ప్రయోజన విలువ సిద్ధిస్తుంది.



వినోదపు విలువ

గణిత బోధన ద్వారా విద్యార్థులకు గణితానికి ఉండే విశేషమైన వినోదపు విలువ ఆకళింపు చేయవచ్చు మరియు ఆస్వాదించేలా చేయవచ్చు. ఇటువంటి అవకాశం గణితానికి మాత్రమే విశేషంగా ఉంది. గణితంలో చిత్రవిచిత్రాలు, తమాషాలు, సరదాలు, సంఖ్యానమూనాలు. సంఖ్యాశ్రేణులు, చిక్కు ప్రశ్నలు, పజిల్స్, గేమ్స్, మెదడుకు మేత వేసే ప్రశ్నలు వంటి ఎన్నో అంశాలున్నాయి. వీటిని అవకాశం వచ్చినప్పుడల్లా పరిచయం చేయడం ద్వారా విద్యార్థులకు గణితం పట్ల అత్యంత ఆసక్తిని పెంపొందించవచ్చు.

ఉదాహరణకు ఈ దిగువ సంఖ్యా నమూనా చూడండి! ఎంత అందంగా ఉంది!



అదేవిధంగా సంకలన భావన వివరించిన తరువాత సంకలన భావన పునర్బలనం కోసం కింద గేమ్స్ ఆడించండి. ఎంతో ఆనందంగా ఆటలో నిమగ్నమై సంకలన ప్రక్రియలు అసంకల్పితంగా చెస్తారో!

ఉపాధ్యాయుడు ఒక విద్యార్థిని పిలిచి ఈ విధంగా చెప్పాలి. "ఈ ఆటలో మన ఇద్దరిలో ఒకరు 1 లేదా 2 అనే అంకె పైకి చెప్పి ప్రారంభించాలి. తదుపరి ఆ చెప్పిన అంకెకు 1 లేదా 2 కలిపి ఇంకొకరు ఈసారి పైకి చెప్పాలి. ఈ విధంగా ఒకరి తరువాత మరొకరు చెప్పుకుంటూ వెళ్లాలి. ఆఖరికి ఎవరు 20 చెబుతారో వారు నెగ్గినట్లు" అని చెప్పాలి.

ఈ ఆటను రెండు లేదా మూడుసార్లు ఆడి ప్రతిసారీ ఆడి ఉపాధ్యాయుడే గెలుపొందడం ద్వారా దాని వెనక గల రహస్యం పిల్లలు తమకు తామే తెలుసుకుంటారు. గెలుపొందడంలో రహస్యం ఏమిటంటే, ఎవరు మొదట 2తో ప్రారంభిస్తారో వారు గెలుపొందడానికి అవకాశం ఉంటుంది. ఎందుకంటే అవతలివారు తదుపరి అంకెలు ఏవిధంగా చెప్పినా వీరు 5, 8, 11, 14, 17, 19 చివరగా 20 చెప్పి గెలుపొందుతారు. అవతల వ్యక్తి ముందుగా 2తో ప్రారంభిస్తే మాత్రం ఇవతల వ్యక్తి 5 లేదా 8 లేదా 11 లేదా 14 లేదా 17ల్లో ఏదో ఒక అంకె దొరకబుచ్చుకునే ప్రయత్నం చేస్తే మరలా గెలుపొందే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో సంకలనం చేస్తున్నామనే ఆలోచన లేకుండా(అసంకల్పితంగా) సంకలన ప్రక్రియలు చేస్తూ విద్యార్థులు ఆసక్తిగా పాల్గొంటారు.

ఈ విధంగా గణిత బోధన ద్వారా గణితానికి గల వినోదపు విలువను విద్యార్థుల్లో కల్పించవచ్చు.

అంతేగాకుండా విభిన్న పద్ధతుల్లో ఆలోచనలకు అవకాశం గల విషయమేదైనా ఉన్నదంటే అది నిర్ద్వంద్వంగా గణితశ్రాస్తమే అని చెప్పొచ్చు. విద్యార్థులకు బోధించే గణితాంశం విభిన్న ఆలోచనల ద్వారా విభిన్న పద్ధతులలో సమస్యకు సాధనలు ఉంటాయని భావిస్తే ఆ దిశలో ప్రోత్సహించి చేయించాలి.

ఉదాహరణకు, 10వ తరగతి వైశ్లేషిక రేఖాగణితంలో ఎ,బి అనే రెండు బిందువులను కలిపే రేఖాఖండాన్ని త్రిధాగరించే బిందువులు కనుగొనండి... అనే సమస్యను సాధారణంగా ఉపాధ్యాయుడు ఎ,బిలను కలిపే రేఖాఖండాన్ని 1:2 నిష్పత్తిలోనూ అదేవిధంగా 2:1 నిష్పత్తిలోనూ విభజించే బిందువులు త్రిధాగరించే బిందువులు అవుతాయని వివరిస్తాం. కానీ ఈ సమస్యను ఇంకా చాలారకాలుగా సాధించవచ్చు. ఉదాహరణకు ఒక విద్యార్థి ఈ సమస్యను ఎబిలను

కలిపే రేఖాఖండాన్ని 1:2 నిష్పత్తిలో విభజించి, ఆ బిందు నిరూపకాలు, బి బిందు నిరూపకాలను కలిపెడి రేఖాఖండ మధ్య బిందు నిరూవకాలు కనుగొనడం ద్వారా ఈ సమస్యను సాధించాడు. త్రికోణమితిలో అనేక సమస్యలు వివిధ పద్ధతుల్లో చేయవచ్చు. ఉదాహణకు ను వదిరకాలుగా రుజువు చేయవచ్చు.

ఈ విధంగా గణితానికి ఒక్కదానికే ఈ సౌలభ్యం ఉన్నదనే విషయాన్ని గణితోపాధ్యాయుడు గుర్తించి బోధించాలి.

2. క్రమశిక్షణ విలువ

గణితమనేది ఒక విధమైన కచ్చితమైన ఆలోచన. గణితాధ్యయనం ద్వారా ఒక వ్యక్తి జీవితంలో క్రమశిక్షణ అలవడుతుంది. గణితాధ్యయనం ద్వారా నైతిక విలువలు, ఆత్మవిశ్వాసం పెంపొందేలా గణిత సమస్యలు రూపొందించాలి.



కానీ కొన్ని సమస్యలను పరిశీలించి క్రమశిక్షణ విలువలో భాగమైన నైతిక విలువలనే ప్రశ్నించే విధంగా ఉంటున్నాయి. వాటిని పున:పరిశీలించి పునరావృతం కానివ్వరాదు. ఇటువంటి రెండు ఉదాహరణలు:

ఉదా 1 : ఒక వ్యాపారి బియ్యం కొని 10శాతం లాభానికి అమ్ముతున్నాడు. అతడు ఉపయోగించే తూకపురాయి నిజ బరువు కన్నా 20 శాతం తక్కువగా ఉంది. మొత్తం మీద వ్యాపారికొచ్చే లాభశాతం ఎంత?

ఉదా 2 : ముగ్గురు బాటసారులు ఒక కోతిని తమ వెంట తీసుకెళ్తూ రాత్రి కాగానే ఒకచోట విశ్రమించారు. మొదటిజామున అందులో ఒకడు లేచి వారి వద్ద ఉన్న పళ్ల నుంచి వాటిని బయటికి తీసి పళ్లు సమానంగా పంచుకుంటే ఒకటి మిగిలిపోతుందని తెలుసుకొని కోతికి ఒక పండు వేసి తన వాటా పళ్లను తన మూటలో కట్టుకొని నిద్రపోతాడు. ఇదేవిధంగా రెండో జాములో రెండో వ్యక్తి తదుపరి మూడో జాములో మూడో వ్యక్తి అదే పద్ధతిలో చేసి నిద్రపోతారు. తెల్లవారి ముగ్గురు లేచి సంచిలోని పళ్లను లెక్కించి సమానంగా పంచుకొని ఒకటి మిగలిపోగా అది కోతికి వేసి ప్రయాణం సాగించారు. మొదట సంచిలో కనీసం ఎన్ని పళ్లుంటాయి? విలువలకు తిలోదకాలు ఇచ్చే ఇటువంటి సమస్యలు పాఠ్యపుస్తకంలో లేకుండా చేయాలి.

గణితం నేర్చుకోవడంలో క్రమపద్ధతిని అవలంబించడం, గణిత సమస్యలు పరిష్కరించడంలో సోపానాలు, కచ్చితమైన హేతువాద ఆలోచన నిర్ణయాలు, గణనలు చేయడంలో వేగం, కచ్చితత్వం వంటి అంశాలు నిత్యజీవితంలో క్రమశిక్షణ పెంపొందడానికి ఎంతగానో తోడ్పడతాయి.

3. సిద్ధపరిచే విలువ

గణితానికీ, ఇతర విషయాలకూ సంబంధించిన మరో వైవిధ్యం, గణితానికి గల భావనల నిచ్చెనల పద్ధతి. అనగా చాలా గణితాంశాలు ఒకదానిపై మరొకటి ఆధారపడతాయి. అంతేగాకుండా ప్రాథమిక స్థాయిలో బోధించే గణితం ప్రాథమికోన్నత స్థాయి గణితాంశాలకు పునాది. ఈ స్థాయిలో బోధించే అంశాలు ఉన్నత పాఠశాల స్థాయి గణితాంశాలకు ఆధారంగా, ఈ స్థాయిలో బోధించే అంశాలు కళాశాల స్థాయి గణితాంశాలకు మూలాధారంగా ఉండేలా గణితాంశాల క్రమం ఉండాలి.

4. సమాచార విలువ

ప్రస్తుత ప్రపంచంలో సాంకేతికాభివృద్ధి గణనీయంగా అభివృద్ధి సాధించిన సందర్భంలో ప్రపంచమే ఒక చిన్న కుగ్రామంగా మారిపోయిన ఈ సందర్భంలో చాలా సమాచారం గణితాంశాలు అని గుర్తు చేస్తూ గణితానికి గల సమాచార విలువను తెలియజేయాలి.

5. సాంస్కృతిక విలువ

ఆధునిక నాగరికతను ప్రతిబింబించే వాణిజ్యం, వ్యవసాయం, పరిశ్రమలు, వైద్య, రవాణా సౌకర్యాలు, మానవ నాగరికత అభివృద్ధికి ప్రతిబింబాలు. వీటన్నింటికీ మూలాధారం 'గణితం". అందుకే స్మిత్ అంటాడు.. "ఆధునిక మానవుని కార్యకలాపాలైన వాణిజ్యం, పరిశ్రమలు, ప్రభుత్వ యంత్రాంగం మొదలైనవాటిని గణితశాస్త్ర తర్కం ప్రకారం ప్రదర్శించవచ్చు". ఈజిప్టులోని పిరమిడ్లు, ఆగ్రాలోని తాజ్‌మహల్ ఇంకా అనేకమైన కట్టడాలు, సాంస్కృతిక వారసత్వ నిర్మాణాలు అన్నీ గణిత సౌష్టవాలు, గణిత సూత్రాల ఆధారంగానే నిర్మింపబడ్డాయి. మన సాంస్కృతిక వారసత్వ సంపద అంతా గణితంపై ఆధారపడిందని విద్యార్థులకు వివరించడం ద్వారా, గణితానికి గల సాంస్కృతిక విలువ అవగాహన అవుతుంది.



విజయవాణి ప్రింటర్స్

("మాబడి", "పాఠశాల" మాసపత్రికల ప్రచురణాసంస్థ)

చౌడేపల్లె - 517 257, చిత్తూరు జిల్లా

Phone : 08581 - 256234, 9440804085, Fax : 08581 - 256213 E-mail : vijayavani_printers@yahoo.com

ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు...

నూతన విద్యాసంవత్సర శుభాకాంక్షలు!

35 సంవత్సరాలుగా పదవతరగతి విద్యార్థుల కోసం "పాఠశాల" మాసపత్రికను, ఏడవతరగతి విద్యార్థుల కోసం "మాబడి" మాసపత్రికను, అయిదవ తరగతి విద్యార్థుల కోసం "మాబడి" రంగుల పత్రికను క్రమం తప్పకుండా ప్రచురిస్తున్నాం. ఇంతకాలం ఆదరించిన మీకందరికీ కృతజ్ఞతలు.

గడిచిన సంవత్సరం పెద్ద సంఖ్యలో చందాదారులుగా చేరి ఎక్కువ మంది 500 మార్కులకు పైగా సాధించి ఉత్తీర్ణులైనట్లు మాకు తెలియజేసినందులకు సంతోషిస్తున్నాము. ఈ సంవత్సరం ప్రత్యేకంగా ఓ పథకాన్ని ప్రవేశ పెడుతున్నామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం.

పదవ తరగతి తెలుగు మీడియం విద్యార్థుల కోసం

విడి ప్రతి రూ.15/-

సంవత్సర చందా రూ.150/-

ప్రతి పది చందాలకు ఒక చందా ఉచితం.

అంటే పది చందాలు కట్టినవారికి ప్రతినెలా పదకొండు పుస్తకాలు వస్తాయి.

చందా కట్టిన ప్రతి విద్యార్థికి 75 రూ॥ విలువైన "వార్షిక పబ్లిక్ పరీక్షల ప్రశ్నాపత్రాల విశ్లేషణసంచిక" **ఉచితంగా డిసెంబరు నెలలోగా పంపిస్తాం.**

పదవ తరగతి ఇంగ్లీషు మీడియం విద్యార్థుల కోసం

విడి ప్రతి రూ.18/-

సంవత్సర చందా రూ.180/-

ప్రతి పది చందాలకు ఒక చందా ఉచితం.

ఏడవ తరగతి విద్యార్థుల కోసం

తెలుగు మీడియం సంవత్సర చందా రూ.100/-

ప్రతి పది చందాలకు ఒక చందా ఉచితం.

ఇంగ్లీషు మీడియం సంవత్సర చందా రూ.120/-

ప్రతి పది చందాలకు ఒక చందా ఉచితం.

అయిదో తరగతి విద్యార్థుల కోసం రంగుల్లో వెలువడుతున్న పత్రిక

విడి ప్రతి రూ.7/-

తెలుగు మీడియం మాత్రమే

సంవత్సర చందా రూ.70/-

ప్రతి పది చందాలకు ఒక చందా ఉచితం.

చందాలు యం.ఓ.ద్వారా పంపాలి. ఎక్కువ చందాలకు ఒకేసారి పైకం పంపువారు డి.డి.ద్వారా "విజయవాణి ప్రింటర్స్" పేరుతో చిత్తూరులో ఏ బ్యాంకులోనైనా చెల్లుబాటు అగునట్లు పంపవచ్చు.

చందా పంపినవారికి జూన్ నెల 2011 నుండి మార్చి నెల 2012 వరకు మా సొంతఖర్చుతో పోస్ట్ ద్వారా పంపబడును. జూన్ నుండి డిసెంబరు వరకు సిలబస్ ప్రకారం నెలవారీ పాఠ్యాంశములు మరియు జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలలో మోడల్ పేపర్స్ ప్రచురించబడును.

ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా మీ సహాయసహకారాలు అందించగలరని ఆశిస్తూ...

యం.ఓ.లు చేయాల్సిన చిరునామా

పాఠశాల / మాబడి, విజయవాణి ప్రింటర్స్

చౌడేపల్లె - 517257, చిత్తూరు జిల్లా

సదా మీ సేవలో

సర్క్యులేషన్ మేనేజర్

పాఠశాల / మాబడి

భాష అంటే

భాష అంటే భావప్రకటన సాధనమనే అర్థం చెప్పడం పరిపాటి. కానీ ఒక దాన్ని గురించి ఆలోచించడానికి,అనుభూతి ప్రకటనకు, ప్రతిస్పందించడానికి ఉపయోగపడే మాధ్యమంగా పేర్కొనడం మర్చిపోతుంటాం. పిల్లలతో ఎక్కువ సమయం గడిపేవారు, వారికి బోధనలో నిమగ్నమయ్యే ఉపాధ్యాయులు ఈ భాషను ఉపయోగించడంలో అత్యంత వైరుధ్యం ప్రదర్శించాల్సి ఉంటుంది. ఎందుకంటే పిల్లల పెంపకం, అభివృద్ధి క్రమంలో భాష కీలక పాత్ర పోషిస్తుంది. పిల్లలు తమ చుట్టూ లోకాన్ని పరిచయం చేసుకోవడానికి,అర్థం చేసుకోవడానికి తగిన సామర్థ్యాన్ని, ఆలోచనను పెంచే సాధనం భాషే అవుతుంది. మాతృభాష ఏదైనప్పటికీ పిల్లల కొన్ని మౌలిక అవసరాలకు భాష ఉపకరిస్తుంది. పిల్లల జీవితంలో కీలకపాత్ర పోషించే భాషను వారి పరంగా ఆలోచించి, ఆ విధంగా అమలుచేయగలిగితేనే మనం మంచి ఉపాధ్యాయులం, మంచి తల్లిదండ్రులవుతాం.

పిల్లల ఆటబొమ్మలకు సంబంధించే వారి భాషా ఉంటుంది. వారి ఆటలు, అనుభవాలే పదాల అవసరాన్ని తెలియజేస్తాయి. వారికి ఆ అనుభవాన్ని చెబుతాయి. పదాల సాయంతోనే పిల్లలు తమ వస్తువులు, బొమ్మలతో సంబంధం పెంచుకుంటారు. అంటే వారి ఆటపాటలు, వారి వస్తువులతో సంబంధంలేని మాటలు వారికి అర్థం లేనివే! అంతెందుకు పెద్దవాళ్లు పిల్లలకు పిల్లి, కుక్క, ఆవు, గేద లేదా రంగుల్నీ చూపించి ఆడించే యత్నం చేస్తుంటారు. నిజానికి వారి ఆటలోనో, ఒక బొమ్మలోనో వాటితో చూసి ఉంటేనే పెద్దల మాటలకు అర్థం తెలిసి నవ్వుతారు, కేరింతలు కొడతారు. అలా పదాలు భవిష్యత్తులో అర్థవంతంగా ఉపయోగపడతాయి. పదాలు, పిల్లల శారీరక అనుభూతి అనేవి ఇంట్లో పెద్దవారికి, ఉపాధ్యాయులకు ప్రత్యేక బాధ్యతను తెలియజేస్తాయి. సాధారణంగా బడిలో చేరిన పిల్లలకు తల్లిదండ్రులు అన్నీ చెప్పి, తెలియజేసి ఉంటారని ఉపాధ్యాయులు అనుకుంటారు. నిజానికి తల్లిదండ్రులు తమ పిల్లల్ని అనేకరకాల బొమ్మలు, వస్తువులతో ఆడేందుకు, తెలుసుకునేందుకు వీలు కల్పించరు. త్వరత్వరగా వారు అన్నీ నేర్చేసుకోవాలన్న తాపత్రయంలో బడిలో వేస్తుంటారు. టాప్ దగ్గర నీళ్లతో ఆడుతుంటేనో, వంటింట్లో గిన్నెల మూతలు తీయాలన్న ఆరాటంలో గిన్నెలు పడేస్తుంటేనో పెద్దవాళ్లు పిల్లల మీద విసుక్కుంటుంటారు. అబ్బబ్బ గోల భరించలేకపోతున్నానని కోపగించు కుంటూంటారు. కానీ పిల్లలన్న తర్వాత గోలచేస్తారని, వారికి కొత్త వస్తువును చూసినపుడు పట్టుకోవాలనో, ఆడాలనో అనిపిస్తుందన్న ఆలోచన పెద్దవారికి రాదు.

పిల్లల విషయంలో తల్లిదండ్రులు చేసినా, చేయకున్నా ఉపాధ్యాయులు చేయవలసినది మాత్రం చాలా స్పష్టం. పిల్లలు తమ ఆటలో, వస్తువులతోనో సమయం గడుపుతూ ఉపయోగించే భాషకు అనువైన వాతావరణం కల్పించాలి. అందుకు ఇలా చేస్తే బావుంటుంది.

పిల్లలు తమకు ఇష్టమైన బొమ్మనో, వస్తువునో బడికి తెస్తుంటారు. ఈకలు, పుల్లలు, విరిగిన బొమ్మలు.. ఏవో ఒకటి తెచ్చి వాటితో ఆడటానికి, మాట్లాడటానికి ప్రయత్నిస్తుంటారు. వాటి గురించి తెలుసుకోవడానికి, పేర్లు రాయడానికి ప్రయత్నిస్తుంటారు. అందుకు వీలు కల్పించాలి. ఇంటి దగ్గర ఏం చేశావు? దేనితో ఆడుకున్నావు? అని పిల్లల్ని అడిగి వివరాలు వినాలి.

పిల్లల్ని క్లాస్‌రూమ్ నుంచీ బయటికి తీసుకువచ్చి బడి ఆవరణలో చెట్లు, రాళ్లు.. అన్నీ చూపించాలి. తద్వారా వారికి బయటి కొత్త ఆకారాలు, వస్తువులతో పరిచయమేర్పడుతుంది. అలాగే స్కూలు బయటికీ స్టడీ విజిట్‌లా తీసికెళుతూంటే వారికి అనేక సంగతులు తెలుస్తాయి. చదువు పట్ల ఎంతో ఆసక్తి చూపుతారు.

పిల్లలు కొత్త వస్తువులు తాకి వాటితో ఆడటానికి, పడేసి కేరింతలు కొట్టడానికో, ఇతరులతో కలిసి నవ్వుకోవడానికో బొమ్మలు, వస్తువులను అందుబాటులో లేకుండా చేసి క్లాస్‌రూమ్‌లోనే బంధిస్తే వారి భాషాభివృద్ధికి బడి ఎందుకూ ఉపయోగపడదు.

పిల్లలు క్రమేపీ భాషను నేరుస్తూనే వారి అవసరాలకు దాన్ని అనేక విధాలా ఉపయోగిస్తుంటారని చెబుతూంటారు. అదేమిటో తెలుసుకుందాం..



చేసే పనికి కామెంటరీ

పిల్లలు చాలా సందర్భాల్లో తాము చేస్తున్న పని గురించి బయటకు చెప్పుకుంటుంటారు. అంటే చేస్తున్న పనికి వారే కామెంటరీ చెప్పుకోవడం అన్నమాట. ఆ కామెంటరీ ఎవరైనా వింటున్నారా లేదా అన్నది వాళ్లు పట్టించుకోరు. ఇలా చేయడం వల్ల వారికి ఆ పని పట్ల ఆసక్తి పెరుగుతుంది.

ఇతరులు ఎలా చేయాలో చెబుతూంటారు

పిల్లలు తాము గమనించిన ఓ వింత విషయాన్నో లేదా ఆకట్టుకున్న మరో విషయాన్నో వివరించడంలో భాష వినియోగిస్తుంటారు. ఎదుటివారికి అంతే ఆశ్చర్యపోతూ చెప్పేస్తుంటారు. వారి భావ వ్యక్తీకరణే వారి భాష వినియోగ ప్రాధాన్యత. అందుకే ఎన్నో రకాలుగా మరీ మరీ చెప్పడానికి ప్రయత్నిస్తుంటారు. అంటే వారిలా ఇతరులూ ఆ వింతను చూసి ఆశ్చర్యపోవాలని వారి ఉద్దేశం. ఇందులో సహజసిద్ధమైన మానవ సంబంధ కోణం కనపడుతుంది. ఆ సమయంలో ఎవరైనా అడ్డుకుంటే పిల్లల్లో భాషాభివృద్ధికి ఆనకట్ట వేసినట్టవుతుంది.

courtacy Sathyanram

ఆడటం

రెండున్నర సంవత్సరాల వయసు నుంచే చిన్న చిన్న పదాలు ఆటకు ఆలవాలమవుతాయి. ఒకే పదాన్ని పలురకాలుగా పలుకుతూ ఆనందిస్తుంటారు. అందులో చిత్రమైన సరదాను అనుభవిస్తుంటారు. నిజానికి సంబంధంలేని పదాల్ని ఉపయోగిస్తుంటారు. ఆ తెలియనితనంలోనే పదాలను మరింత నేర్చుకునే యత్నమూ చేస్తుంటారు. ఏదో కొత్త పదాన్ని పలికానన్న సంతోషం పంచే యత్నం చేస్తారు. ఈ నేపథ్యంలోనే చిన్న చిన్న పద్యాలు, పాటలు వింటారు. స్పష్టంగా పలికేందుకు ప్రయత్నిస్తుంటారు. కాస్తంత పెద్దపిల్లలు పదాలతో ఆడుతూ వారిలో సృజనాత్మకతను, శక్తిని తెలియజేస్తుంటారు.

వరించే యత్నం

పిల్లలు తమ ఆటవస్తువులు లేదా చూసినదాన్ని గురించి ఎంతో చెప్పడానికి ప్రయత్నిస్తుంటారు. ఆ సమయంలో వారి భాషలో అనేక కథలు, వస్తువుల వివరణలు అన్నీ గమనించవచ్చు. వాళ్లకి మాత్రమే తెలిసినట్టు, వాళ్లే చూసినట్టు ఎంతో ఆశ్చర్యపోతూ, గుక్కతిప్పుకుండానూ చెప్పేస్తుంటారు. కాస్తంత పెద్ద పిల్లలయితే చుట్టుపక్కల జరిగినవి, చూసినవి కాస్తంత ఎక్కువ అలంకారాలతో వివరిస్తుంటారు.

జీవన సంఘటనలకు ప్రాతినిధ్యం

గతాన్ని గుర్తుచేసుకుంటున్నపుడు అచ్చం పెద్దవారిలానే భాషను వినియోగించే ప్రయత్నిస్తుంటారు. అందుబాటులో లేని వస్తువుగురించో, జరిగిన సంఘటన గురించో లేదా ఒక వ్యక్తి గురించో చెప్పడం, గుర్తు చేసుకోవడంలో భాషను బాగా ఉపయోగిస్తుంటారు. పిల్లలు మరింత భావోద్రేకానికి గురై, ఉద్విగ్నభరితంగా చెప్పడం గమనిస్తుంటాం. ఉదాహరణకు పిల్లలు దేన్నయినా చూసి భయపడితే దాన్ని గురించి పదే పదే పలు రకాలుగా చెబుతూంటారు. వాళ్లకి భయం తగ్గే వరకూ అది కొనసాగిస్తారు.

పిల్లలు తాము ఆడుకునే బొమ్మ లేదా వస్తువును తమదిగానే భావించి దాని భావాన్ని కూడా వారే వివరిస్తుంటారు. ఇతరుల బాధ, భావాన్ని తమదిగా చేసుకుని వ్యక్తీకరించడంలో భాష ఎంతో ఉపయోగపడుతుంది.

పిల్లలు ఒక్కోసారి తాము చేయబోయే పనులు, ఆలోచనలు, ఊహాగానాలు చెబుతూంటారు. ఆశ్చర్యంగా అవి కొన్ని సందర్భాల్లో జరుగుతూంటాయి. జరగబోయేది చెప్పడంలో వారి భాషాకౌశల్యం గమనించవచ్చు. కొన్నిసందర్భాల్లో ఆ భావన భవిష్యత్‌ను ఊహించే అవకాశమిస్తుంది.

ఏదైనా సందర్భంలో సమస్య తలెత్తితే పిల్లలు పరిష్కరించగలరన్న ఆలోచన వచ్చినప్పుడు వారికే ఆ అవకాశాన్ని ఇవ్వాలి. ఉదాహరణకు బస్సు ఉన్నట్టుండి ఆగిపోయినా...తలస్నానం చేసేటపుడు తలమీద ఎందుకు నీళ్లు పోసుకోవాలని ప్రశ్నించినపుడు సమాధానం వారినే ఇవ్వమనాలి. మూడేళ్ల వయసు పిల్లలు అలాంటి సమస్యల్ని అర్థంచేసుకోగలరు. అయితే కారణం, వివరణ చెప్పలేక పోవచ్చు. కానీ ఇంట్లో పెద్దవాళ్లు అలాంటి విషయాల గురించి మాట్లాడటం, చర్చించుకుంటున్నపుడు వారు ఉపయోగించే భాషను గ్రహించిన వారు చెప్పగల్గుతారు. ఆ పరిశీలన ఉన్న పిల్లల్ని వివరణ ఇవ్వడానికి ఉత్సాహపరచాలి.

పైన పేర్కొన్న సమస్యలేగాకుండా ఇతర సమస్యల్ని పిల్లలు శాస్త్రపరంగా అర్థం చేసుకోలేరు. ఉదాహరణకు తుపానుకు చెట్లు ఎందుకు కూలిపోతాయి? వర్షం ఎలా కురుస్తుంది? మొదలైనవి నాలుగు, ఐదేళ్ల వయసు పిల్లల ఆలోచన, అవగాహన పరిధికి మించినవి. అయినా వాటిని తెలుసుకోవడంలో భాష ఎంతో ఉపయోగపడుతుంది. కారణం సరైనదా కాదా అన్నది పక్కన పెడితే వారు ఆ సమయంలో కొత్త పదాలను ఉపయోగించే ప్రయత్నం చేయడం గమనిస్తాం. అలాంటి సందర్భాల్లో వారి వివరణను మెచ్చుకుని ఉత్సాహపరచడం ద్వారా వారిలో భాషాభివృద్ధికి వీలుంటుంది. ఏదైనా ఒక సందర్భం గురించి ఇంట్లో పెద్దవాళ్లు మాట్లాడుకుంటుండటాన్ని ఎంత ఆసక్తితో వింటూంటే పిల్లల్లో ఆ పదాలను ఉపయోగిస్తూ మరింత కొత్త పదాలను నేర్చుకోవడానికి ఉపయోగించడానికి వీలవుతుంది.

పిల్లల జీవితంలో అనేకరకాలుగా భాష ఉపయోగ పడటాన్ని మనం గమనించవచ్చు. భాష ఎంతో సులభసాధ్యమైన భావప్రకటనా మాధ్యమంగా వారిలో చూడగలం. సందర్భానుసారం దాన్ని ఉపయోగించడం నేర్చుకుంటాం. రోజువారీ జీవితంలో మనం దీన్ని బాగా గమనించవచ్చు. మనమంటే ఒకరికి కోపంగా ఉందని తెలిస్తే ఎంతో కోపాన్ని, ఆవేశాన్ని వ్యక్తంచేస్తూ తెలియకుండానే ఎపుడూ అనని మాటల్ని అనేస్తుంటాం. జీవితంలో పలు సందర్భాల్లో ధైర్య సాహసాలు ప్రదర్శించడంలో భాష ఎంతో ఉపయోగపడుతుంటుంది. కొన్ని సందర్భాల్లో భాష ఆయా పరిస్థితులను అవగాహన చేసుకునే వీలుకల్పిస్తుంది. మన చుట్టూ జరిగే పలు ఘటనలకు మన స్పందన తెలియజేయడంలో భాషది కీలకపాత్ర. ప్రపంచవ్యాప్తంగా జరిగే ఎన్నో ఘటనలు ఎంతో వివరణలతో పత్రికల్లో వస్తుంటాయి. ఆ వార్తాకథనం, దానికి సంబంధించిన బొమ్మలు ఆ వివరణను కళ్లముందుంచుతాయి. పిల్లలూ ఫోటోలాంటి వారే. పిల్లలు ఏదైనా ప్రమాదాన్ని చూస్తే ఎంతో భావోద్వేగంతో దాన్ని మరింత వివరించడంలో భాషను ఉపయోగిస్తారు. ఆవేశపూరితంగా చెప్పడంలో భాష, పదాలు అందక చెప్పిందే చెబుతూంటారు. అప్పటి వారి భావోద్వేగాన్ని వ్యక్తం చేయడంలో పూర్తి వివరణ ఇచ్చామన్న నమ్మకం ప్రదర్శిస్తారు.



మొత్తానికి మనం చెప్పాలనుకున్న దానికి భాష కొంత న్యాయం చేకూరుస్తుంది. ఒక రూపం ఇస్తుంది. ఏదైనా అంశాన్ని ఎంతో నెమ్మదిగా, పద్ధతిప్రకారం చెప్పాలనుకున్నపుడు ఇతరుల నుంచీ అదే విధానాన్ని ఆశిస్తారు. అలాగే ఏదైనా ఒక అంశాన్ని ఎంతో సూక్ష్మంగా పరిశీలించాలనుకున్నపుడు అదే దృష్టి కోణాన్ని ఇతరుల నుంచీ ఆశిస్తారు. వివరించడానికి, పరిశీలనకు భాషను ఉపయోగించడంలో అలాంటి వారు ఆ పరిస్థితిని అర్థంచేసుకునే వాతావరణాన్ని కల్పిస్తారు. ఒక సమూహంలో, సంస్థలో భాషను అందుకు ఉపయోగించకుంటే అక్కడ ఉండే పిల్లలు తర్వాతి కాలంలో దేన్నయినా వివరించడంలో, ప్రశాంతంగా చర్చించడానికి అనుకూలించరు. పిల్లల్ని అదుపులో ఉంచాలనే ఉద్దేశంలోనే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు భాషను ఉపయోగిస్తే పిల్లలు మున్ముందు భాషను అందుకే ఉపయోగిస్తారు. ఆదేశానుసారం పనిచేసే వారిగా మారతారు.

భాష సృష్టించే వాతావరణంలోనే పిల్లలు పెరిగి పెద్దవారవుతారు గనుక పిల్లల్ని మంచి పౌరులుగా తీర్చి దిద్దేది భాషే. ఈ తరహా

వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం. పిల్లల జీవితంలో భాష ప్రాధాన్యత ఎరిగిన ఉపాధ్యాయులు పిల్లల విజ్ఞత, భావోద్వేగాల అవసరాలకు స్పందిస్తారు. పిల్లల పలు సందేహాలకు సమాధానాలు ఇచ్చేటపుడు ఉపాధ్యాయులు ఉపయోగించే భాష ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటుంది. అందుకే పిల్లలు అడిగిన దానికి సరిగా సమాధానం చెప్పాలంటారు. పిల్లలు ఉపయోగించిన పదాల్ని అర్థం చేసుకుని ఉపాధ్యాయుడు తగిన విధంగా వారికి అర్థమయ్యే పదాలతో సమాధానం చెబుతూంటే పిల్లలు భాష పరంగానూ అభివృద్ధి చెందడానికి వీలుంటుంది. ముందుగా ఊహించి అర్థంలేని సమాధానాలు చెబుతూ ఆసక్తి లేకుండా పదాలను ఉపయోగిస్తుంటే పిల్లల అభివృద్ధిని, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను అడ్డుకున్నవారవుతారు.

పిల్లల లైంగిక విద్యపై అవగాహన

ఎదుగుతున్న పిల్లలకు సెక్స్ ఎడ్యుకేషన్ కల్పించాలని మనదేశంలో ఇటీవల కాలంలో చాలారకాల ఆలోచనలు, చర్చలు జరుగుతున్నాయి. పిల్లలకు సెక్స్ ఎడ్యుకేషన్ కల్పించాలన్న భావన మొట్టమొదటిసారిగా ఎప్పుడు కలిగిందన్న విషయాన్ని కచ్చితంగా చెప్పడం కష్టమే. పెద్ద కుటుంబాలు, ఉమ్మడి కుటుంబాలు అంతరించిపోవడం... వాటిస్థానే ఒకరిద్దరు పిల్లలున్న చిన్న కుటుంబాలు ఏర్పడటం, సింగిల్ పేరెంట్ కుటుంబాల సంఖ్య పెరగడంలాంటి సామాజిక పరిణామాలు చోటుచేసుకుంటున్నప్పటి నుంచి పిల్లలకు సెక్స్ ఎడ్యుకేషన్ క్లాసులు నిర్వహించాలన్న భావన ఊపందుకుంది.

ఉమ్మడి కుటుంబంలో పెరిగే పిల్లలు... వివిధ వయస్సు వ్యత్యాసాలున్న స్త్రీ, పురుషుల మధ్య బాంధవ్యాలు, చుట్టరికాలు అనే చట్రంలో ఎదుగుతారు. ప్రతిఘటన వారి కళ్లముందే జరుగుతూ ఉంటుంది. మళ్లీ మళ్లీ జరుగుతూనే ఉంటాయి. వ్యక్తుల జీవితంలో చోటుచేసుకునే అన్ని పరిణామాలూ.. అవి ఎలా జరుగుతున్నాయో అలాగే... ఒకేసారి వారి దృష్టిపథం ముందు కదలాడతాయి. తన ఇంటిలోగానీ, చుట్టుపక్కల ఇళ్లలోగానీ పిల్లలు పుట్టడం... ప్రశాంతంగా సాగిపోయే వారి బాల్య జీవితం... దిశమొలలతో తిరుగాడే పిల్లలు.. చంటి పిల్లలకు పాలిస్తున్న తల్లులు.. ఇవన్నీ వారికి నిత్యకృత్యాలుగా కనిపిస్తాయి.

వయస్సు పెరగడంతోనే కౌమార దశ... ఆ తరువాత యువతీ యువకులు చాలా తక్కువ వయస్సులోనే పెళ్లి చేసుకోవడం, గర్భం రావడం, పిల్లలను కనడం చాలా సర్వసాధారణం జరిగిపోయేది. కుటుంబ వాతావరణంతో పాటు ప్రకృతిలో సంభవించే అనేక పరిణామాలకు ప్రత్యక్ష సాక్షిగా నిలిచే పదేళ్ల పిల్లలు రెండు రెళ్లు నాలుగు అన్నంత తేలిగ్గా 'జీవిత సత్యం' తెలుసుకుంటారు. పెంపుడు జంతువులతో పాటు పెరగడం కూడా కొంతవిధంగా సాయపడుతుంది. ఈ సత్యాల్ని కూడా ఓ టెక్స్టు పుస్తకంలో పాఠంలా కాకుండా.. భావావేశ పూరితంగా, సమాజం అందించే విశేషార్థ సూచికల ద్వారా తెలుసుకుంటాడు.

చిన్న కుటుంబాల్లో పెరిగే పిల్లలు వీటిని కోల్పోతున్నారు. వీరు నేర్చుకునే జీవిత సత్యాలు చాలా కృత్రిమంగా ఉంటాయి. వీటి గురించి తెలుసుకోవాలంటే హైస్కూలులో బయాలజీ పాఠాల మీద ఆధారపడాల్సిందే. భావావేశంతో ముడిపడి.... సమాజంలో అంతర్భాగమైన ఈ సత్యాల్ని అవగతం చేసుకోవడానికి ఈ పాఠ్య పుస్తకాల పరిజ్ఞానం ఏ మాత్రమూ సరిపోదు. ఇక వీటికితోడు వివిధ మాధ్యమాల ద్వారా లభిస్తున్న అవాంఛనీయ దృశ్యాలు, ఇతర ఉద్దీపనాలు కౌమార దశలో ఉన్న బాలబాలికలకు మింగుడుపడని సమాచారాన్ని అందిస్తున్నాయి. వీటన్నింటినీ క్రోడీకరించుకొని స్పందించాల్సిన పరిస్థితి వీరిపైనే ఉంది.

మరోవైపు పిల్లలను సర్వస్వతంత్రులుగా పెంచడంతోపాటు... భావిజీవితంపై సమగ్ర అభిప్రాయాన్ని కలిగించడం తమ బాధ్యతని ఆలోచించే తల్లిదండ్రుల సంఖ్య పెరుగుతుండడంతో... స్కూళ్లలో సెక్స్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన ఓ విస్తృతమైన కోర్సు అవసరముంది.

ఇది మూడు దశలుగా ఉంటే బాగుంటుంది. జీవశాస్త్రపరంగానూ, భావావేశపరమైనదిగానూ, మూడోది సామాజిక కోణం. జీవశాస్త్ర కోణం ఎప్పుడూ కూడా... పరిణామ క్రమాన్ని విశదీకరించే విధంగా ఉండాలి. ప్రకృతిలో లైంగిక పునరుత్పత్తి ఎందుకు అవసరమైంది... ప్రారంభంలో ఎలా ఉండేది... తదుపరి దశలో అది వివిధ రకాల జీవుల్లో ఎలాంటి మార్పు చెందిందన్న అంశాలు ఇందులో ప్రస్తావించాలి.

చాలా పుస్తకాల్లో లైంగికావయవాల గురించి... లైంగిక ప్రక్రియ గురించి ప్రస్తావన చాలా తక్కువగా ఉంటుంది. అయితే మానవ శరీరంలో ఉండే వివిధ రకాల హార్మోన్లు, వాటి ప్రభావ ఫలితంగా వయస్సుకు రావడం, గర్భధారణ, పిల్లలు పుట్టడం, వారికి పాలు పట్టడం... అదేవిధంగా తల్లి గర్భంలో ఏక కణ జీవిగా ప్రారంభమై... ఓ నవజాత శిశువుగా ఎలా రూపుదిద్దుకుంటోంది... ఈ మొత్తం ప్రక్రియను వివరించడం వల్ల... దీనిపై అవగాహన కలుగుతుంది.

భావావేశాల విషయానికొస్తే... సైకాలజీ ఆఫ్ ఎమోషన్స్‌తో ప్రారంభించాలి. సాహిత్యంలో ఉన్న ఎన్నింటినో దీనికి ఉదాహరణలుగా తీసుకోవచ్చు. సాహిత్యం మనలోని భావావేశాలకు అద్దం పడుతుంది. వ్యక్తుల అవసరాలను బలీయంగా వ్యక్తంచేసే దశలో వెలువడ్డ భావావేశాల ఫలితంగా మన జానపద సాహిత్యం, పురాణాలు రూపుదిద్దుకున్నాయి. లైంగిక వాంఛ నుంచి అనేక భావాలు ఉద్భవిస్తాయి. మోహం, సొంతం చేసుకోవాలనుకోవడం, అసూయ, దౌర్జన్యం వంటి గుణాలే కాకుండా... ఆరాధనా భావం, త్యాగం,



పరహిత వాదం వంటి మంచి గుణాలను పెంపొందిస్తుంది. సమాజ దృక్పథంలో లైంగిక వాంఛల్ని అర్థం చేసుకోవడానికి... సామాజిక, మానవ శాస్త్రాల దృష్టికోణం విద్యార్థికి ఎంతగానో ఉపయోగపడుతుంది.

సెక్స్ అనేది కేవలం ఇద్దరు వ్యక్తులకు సంబంధించినది కాదు. ఇది సమాజం మీద పెద్దమొత్తంలో ప్రభావం చూపుతుంది. సమాజ తిరస్కారానికి గురైన మహిళలు, అక్కరలేని పిల్లలు సమాజానికి భారంగా మారతారు. లైంగిక అవసరాల కోసం జరిగే హింస, సుఖవ్యాధులు... సాఫీగా సాగిపోయే సమాజాన్ని దెబ్బతీస్తాయి. అందుకే సమాజంలో సెక్స్‌ను క్రమబద్ధీకరించడానికి... అనేక మార్గాలను ఎంచుకున్నారు. మతపరమైనదీ, ఆచార వ్యవహారాల్లో ముడిపడినదనే భావన కల్పించడంతోపాటు... ఓ చట్టం.. లేనిపక్షంలో సామాజిక ఒత్తిడి కలిగించడం వంటి పంథాను దీని కోసం సమాజం అనుసరిస్తోంది. ఈ ప్రక్రియ సజావుగా, సాఫీగా, నిరాటంకంగా ఓ వలయం ప్రకారం సాగిపోవాలంటే... వ్యక్తుల కోరికలకు..., సమాజం పడే ఆందోళనకు మధ్య చక్కని సమన్వయం ఎంతైనా అవసరముంది.



వినడం...

చదవడం... లోపాలు, అధిగమించే మార్గాలు

లోకాన్ని చూడటానికి కళ్లు ఎంత ముఖ్యమో, జ్ఞానాన్ని పొందడానికి చదవడం అంతే ముఖ్యం. చదవడం అంటే కేవలం లిపిరూపంలో శబ్దాలను ఉచ్చరించడమే కాదు. చదివిన అంశాన్ని అవగాహన చేసుకోవటం, అర్థవంతంగా తిరిగి చెప్పగలగడం, చదివిన అంశంలోని మూలభావనను అర్థం చేసుకొని వ్యక్తం చేయగలగడం ముఖ్యం. చదివిన అంశంలోని భావనకు తన అనుభవాలను జోడించి చెప్పగలగడం. చదివిన అంశంలోని భావనలను వివిధ ప్రక్రియల్లో వ్యక్తపరచడం చదవడంలో భాగమే. అందుకే చదవడంలో పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా పాఠ్యేతర అంశాలను కూడా చదవడానికి అవకాశం కల్పించాలి. చదవడం అనే ప్రక్రియలోనే అనేక సామర్థ్యాలు ఇమిడి ఉన్నాయి. ఆలోచించడం, పదాలను గుర్తించడం, భావాన్ని గ్రహించడం, రాబోయే పదాలను ఊహించడం, అన్వయించుకోవడం, నూతన భావనలను ఏర్పరచుకోవడం, అనుభవాలను, అనుభూతులను అర్థవంతంగా వ్యక్తపరచడం అనే అంశాలు చదవడంలోనే ఉంటాయి.

పిల్లల స్థాయి, వారిని అర్థంలేని ప్రశ్నలు వేయకుండా ఉండటం, చిన్న చిన్న పదాలతో వారికి అర్థమయ్యేలా బోధించడం వంటి బోధనా కౌశల్యం ఉపాధ్యాయుల్లో లేకపోవడం అందుకు ఒక కారణం. అక్షరాలను గుర్తించడం, వాటిని పదంగా ఎలారాయాలి, పాఠంలో పదాలకి అర్థాలు చెప్పడం, చెప్పించడంలో సులభమార్గం తెలియకపోవడం మరో కారణం కావచ్చు. అలాగే క్లాస్ నిర్వహణా చాతుర్యం లేకపోవడం, కేవలం విద్యార్థుల తప్పొప్పులు పట్టుకోవడం తప్ప వారి ఊహాశక్తిని, ఉత్సాహాన్ని గుర్తించలేకపోవడం కూడా కారణాలు కావచ్చు.

- విద్యాబోధన ఎలా ఉండాలన్నది ఉపాధ్యాయులకు శిక్షణలో చదివే సమయం ఇవ్వరు. సర్వీసులో ఉండగా అందుకు తీరికా ఉండదు.
- పాఠ్య పుస్తకాలు కూడా చదవడానికి వీలు కల్పించే మార్గాన్ని అంతగా అనుసరించకుండా రూపొందించడం.
- అణగారిని వర్గాల నుంచీ వచ్చే పిల్లలు ముఖ్యంగా తొలితరానికి చెందినవారు ఉపాధ్యాయుడు చెబుతున్నది, పాఠ్య పుస్తకాల్లో ఉన్నది తమ అభివృద్ధికే అన్నది అంగీకరించలేకపోవడం.

- తరగతి గదిలో అందరికీ చక్కగా కనిపించేట్టు, అర్థమయ్యేట్టు గుర్తులు, చార్టులు, నోటీసులు ఏర్పాటుచేయడం వల్ల పిల్లలకు వాటిని పలకడం, రాయడం తెలుసుకోను వీలుంటుంది.
- ఎవరైనా బాగా చదవగలిగే పిల్లల చేత చదివిస్తూ నాటకీయంగా ఇతరులకు అర్థమయ్యేలా చేయాలి..
- పిల్లల అనుభూతులు రాయించి వాటిని క్రమపద్ధతిలో చదివి వినిపించడానికి ప్రోత్సహించాలి.
- పాఠ్యేతర అంశాలను చదివించడం, కథలు, పద్యాలు చెప్పించాలి.
- బడికి వెళ్లిన మొదటితరం విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాలను స్వయంగా రూపొందించి, క్లాసుకు ఇవ్వడానికి వీలు కల్పించాలి.

ధారాళంగా చదవడం, అర్థం చేసుకోవడానికి కొన్ని కృత్యాలు

పాఠం చదివి శీర్షిక పెట్టడం – కారణాలు చెప్పడం

కథను పొడిగించడం

అర్థంగాని వాటిని గుర్తించడం – జట్లతో చర్చించడం

పాఠంలోని పేరాలకు తగిన చిత్రాలు గీయించడం

చిత్రానికి సంబంధించిన అంశాలు పాఠంలో ఎక్కడ ఉన్నాయో గుర్తించడం

బహుళైచ్ఛిక ప్రశ్నలు రాయించడం

పాఠానికి ప్రశ్నలు రాయించడం

తప్పొప్పులను గుర్తించడం

సందర్భ సహిత వాక్యాలు

వాక్యాలను క్రమంలో అమర్చడం

పాఠం ఆధారంగా ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయించడం

పిల్లలకు వినడం, మాట్లాడే సామర్థ్యం పాఠశాలలకు రాకముందే ఉంటుంది. కానీ నైపుణ్యంతో వినడం, మాట్లాడటంపై పాఠశాలల్లో దృష్టి కేంద్రీకరించాల్సి ఉంది. అవగాహనతో విని అర్థం చేసుకోవడం, వ్యక్తపరచడానికి దోహదపడే అంశం. భాష కేవలం ఉచ్చారణ కోసం



కాదు. పిల్లల్ని వినేట్లుగా చేయడంలో అనేక రకాల సమస్యలను ఉపాధ్యాయుడు సమర్థవంతంగా ఎదుర్కొనాల్సి ఉంటుంది.

పిల్లలకు పూర్తిగా అర్థమయ్యేలా వాళ్లు అర్థం చేసుకునేలా పాఠం చెప్పడానికి మూడుస్థాయిలు ఉంటాయి. మూడు స్థాయిల్లోనూ లక్ష్యాలుంటాయి. ప్రతి స్థాయిలోనూ పలురకాల యాక్టివిటీలు ఉంటాయి. అయితే విద్యార్థులు పాఠాలు బాగా వినేట్టు చేయడానికి ఉపాధ్యాయులు ఉపయోగించే విధానం మాత్రం ముందు చెప్పదలుచుకున్నదాని సారాంశం వారికి అర్థమయ్యేలా చేయడం, ప్రత్యేకించిన సమాచారం వారికి చెప్పడం. దీనివల్ల విద్యార్థులు పాఠాన్ని మనసుపెట్టి వినడానికి ఎంతో అవకాశముంటుంది. సాధారణంగా మంచి విద్యార్థులు ఎక్కువమంది ఉన్న క్లాసులో చెప్పినట్టుగానే అన్ని క్లాసుల్లోనూ చెబుతుంటారు. కానీ అంత బాగా అర్థంచేసుకోలేని, వెనుకబడిన విద్యార్థుల మాటేమిటి? అన్నది ఉపాధ్యాయులు కూడా ఆలోచించాలి.

వినేట్లుగా చేయడంలో ఇబ్బందులు

కొత్త పాఠ్య పుస్తకాల్లోని విజ్ఞానం పిల్లలు నేర్చుకోవడానికి వెనుకంజ వేయడానికి సగం కారణమవుతోందన్నది చాలామంది ఉపాధ్యాయుల మాట. గ్రామీణ నేపథ్యంలోని పిల్లలకు చాలా పదాలు పలకడం తెలియకపోవడం, గ్రామర్ పరిజ్ఞానం లేకపోవడం వల్ల కూడా వారు క్లాసులో వినలేకపోతున్నారు. కొన్ని సందర్భాల్లో అసలు ఉపాధ్యాయులతోనే పెద్ద సమస్య ఎదురవుతోంది. చాలామంది డల్ విద్యార్థుల క్లాసులో పాఠాలు చెప్పడం ఇబ్బందిగా ఉందని చాలామంది ఉపాధ్యాయులు అంటుంటారు. వీళ్లందరికీ చెప్పలేక ఛస్తున్నాం అంటూ లోలోపల బాధపడిపోతుంటారు. నిజానికి ఒక పాఠం ఎలా చెప్పాలన్న ప్రణాళిక కాగితం మీదే ఉంటుందిగాని దానిని ఎంతమంది అమలు చేస్తున్నారు? డల్ విద్యార్థులకు బాగా అర్థమయ్యేలా చెప్పడానికి వాళ్లమీద ఎక్కువ దృష్టి పెట్టడానికి తగిన సమయమేది? అని అంటున్నారు. లెసెన్ ప్లాన్ ప్రకారం చెప్పడం మొదలెడితే డల్ విద్యార్థి అలానే ఉండిపోతాడట!

త్వరగా అర్థంచేసుకోలేని, వినిపించుకోలేని విద్యార్థులకు ముఖ్యంగా ఇంగ్లీషు క్లాసులో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయులు ఎంతో శ్రమించాల్సి ఉంటుంది.

చక్కగా వినడానికి విద్యార్థులకు ఇలా సహకరించాలి

తొలిదశలో బోధించడానికి ఎక్కువ సమయం తీసుకోవాలి. ఈ స్థాయిలో విద్యార్థులకు అర్థమయ్యేలా సులభ పద్ధతిలో చెప్పడానికి వీలుగా పాఠాన్ని సిద్ధం చేసుకోవాలి. దానికి సంబంధించిన వివరాలను కూడా వినియోగించాలి. ప్రతి పాఠ్యాంశం ఆధారంగా కింది పద్ధతులు అమలుజేయవచ్చు...

కఠిన పదాలను పదే పదే వల్లె వేయించాలి.

గ్రామర్ పరంగా వాక్యనిర్మాణాన్ని వివరించాలి.

వదిలేసిన అంశాలను వివరణల ఆధారంగా పూరించాలి.

వినే విధానంలో శిక్షణ ఇవ్వాలి.

విశ్లేషాత్మక వివరణ ఇవ్వాలి.

వినడంలో కొన్ని టిప్స్ చెప్పాలి.

టేప్ ద్వారా వినే దశలో ఉన్నవారికి అలా వినడానికి లక్ష్యాన్ని వివరించాలి. వాళ్లు విన్న తర్వాత చిన్న చిన్న ప్రశ్నలతో వారి నుంచి సమాధానాలు రాబట్టాలి. ఆ సమాధానాల ఆధారంగా వారి శ్రద్ధ స్థాయి స్పష్టమవుతుంది. కొందరిని మరింత ఉత్సాహపర్చాల్సి వస్తుంది. విద్యార్థులు మరింత శ్రద్ధగా వినగలిగేందుకు వారిని మరింత ఉత్సాహపరచడానికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలి.

Kids Zone

పేదవాడైన రాజుగారి అన్న



పృథ్వీపాలుడు ఔదార్యం గల రాజు. ఆయన కొలువలోకి పండితులు ఎప్పుడూ స్వేచ్ఛగా ప్రవేశించే వీలు ఉండేది. ఒకరోజు బిచ్చగాడిలా కనిపిస్తున్న ఒక వృద్ధుడు పృథ్వీపాలుడి కొలువులోకి ప్రవేశించబోయాడు. అతడి అవతారం చూసి ద్వారాపాలకులు అడ్డుకున్నారు.

"నాతో ఈ విధంగా ప్రవర్తించకూడదు. నేను రాజుగారి అన్నని" అని చెప్పాడతడు.

"ఇలాంటి వేషాలు మా దగ్గర కుదరవు. మా రాజుగారికి అన్నలుగానీ, తమ్ముళ్లుగానీ లేరు." అని అన్నారు ద్వారపాలకులు.

" నా మాటలు నమ్మకపోతే మీరు నేరుగా రాజు దగ్గరికి వెళ్లి మీ అన్న కలవడానికి వచ్చాడు అని చెప్పండి." అని చెప్పాడు ఆ వ్యక్తి.

ద్వారపాలకులు చెప్పింది వినగానే పృథ్వీపాలుడు ఎంతో ఆశ్చర్యపోయాడు. "అవునా.. వెంటనే అతన్ని నా ముందుకు తీసుకురండి." అని ఆదేశించాడు.

ఆ వ్యక్తిని చూడగానే రాజు, "అన్నగారికి స్వాగతం,. ఏమిటి విశేషాలు?" అని అడిగాడు.

అతను రాజుగారి ముందు ఆసీనుడవుతూ, "సోదరా.. నా దగ్గర మంచి వార్తలేమీ లేవు. నేను చాలా ఇబ్బందుల్లో ఉన్నాను. నా రాజ్యం రోజురోజుకి కూలిపోతున్నది. నాకున్న ముప్పై రెండు మంది సేవకులలో ఒకరిద్దరు మాత్రమే మిగిలిరు. నా ఐదుగురు రాణులు కూడా ముసలివారైపోయారు. దయచేసి నాకు సాయం చేయి." అన్నాడు.

పృథ్వీపాలుడు అతని వైపు చాలా ఆసక్తిగా చూశాడు. తరువాత తన కోశాధికారితో అతనికి ఒక యాభై వరహాలు ఇవ్వమని చెప్పాడు. "యాభై వరహాలు చాలా తక్కువ." చెప్పాడతను.

"సోదరా.. ధనానికి చాలా ఇబ్బందిగా ఉంది. నా ఖాండాగారం తరిగిపోయింది." అన్నాడు రాజు.

ఆ వృద్ధుడు ఒక్కసారి గాఢంగా నిట్టూర్చి, "ఏడు సముద్రాల అవతలున్న సముద్రపు ఒడ్డులో బంగారు ఇసుక ఉంది. నాతో వచ్చి ఆ బంగారు ఇసుక తీసుకువచ్చి నీ భాండాగారం నింపుకో అన్నాడు."

"మరి ఆ సముద్రాలను దాటటం ఎలా?" సందేహంగా అడిగాడు పృథ్వీపాలుడు.

నా పాదాల మహత్యాన్ని నువ్వు గమనించే ఉంటావు. నేను సముద్రంలోకి అడుగుపెడితే అక్కడి నీరు కూడా ఆవిరైపోతుంది." అన్నాడు వృద్ధుడు.

పృథ్వీపాలుడు, అతడు కోరినంత ధనం ఇచ్చి పంపించమని కోశాధికారికి ఆదేశించాడు. వృద్ధుడు వెళ్లిపోయాక ప్రధానమంత్రి, "ప్రభూ.. మీ ఇద్దరి సంభాషణ నాకు అర్థం కాలేదు." అన్నాడు.

పృథ్వీపాలుడు చిన్నగా నవ్వి. "అతడు ఒకప్పుడు బాగా బతికిన పండితుడు. అదృష్టం నాణేనికి ఒకవైపు నన్ను రాజుగా రెండో వైపు అతడిని పేదవాడిగా చేసి మమ్మల్ని అన్నదమ్ములుగా చేసింది. అతను నివసించే రాజ్యం వేరొకటి కాదు. అతని శరీరమే. అతనికి ముప్పై రెండు సేవకులంటే అతని పండ్లు. ఐదుగురు రాణులంటే అతని పంచేంద్రియాలు. అంతేకాదు, భాండాగారం తరిగిపోయింది అని నేనన్న మాటకు,తనెక్కడ కాలు పెట్టినా సముద్రాలు సైతం ఇంకిపోతాయని లోపం, తనపై వేసుకున్నట్లు మాట్లాడినా సున్నితంగా నన్ను విమర్శించాడు" అని వివరించి చెప్పాడు.





ముగ్గురు పంటలేయాలి. ముందుగా ఎవరు పండితే వారు అతడిని ఏనుగు మీద ఎక్కించాలి. మరి ఏనుగేది? మిగతా ఇద్దరూ ఏనుగుగా మారతారన్నమాట. ఎలాగంటే.. ఇద్దరు ఎదురెదురుగా నిలుచుని తమ కుడి అరచేతులను పైకి లేపి నిచ్చెన కట్టాలి. ఎదురు బాలుడు కూడా అలాగే కట్టాక ఇద్దరు చేతులు కలుపుతారు. ఇప్పుడు ఆ నిచ్చెన ఏనుగు అన్నమాట. పండిన బాలుడు చేతుల మధ్య కూర్చుండబెట్టుకొని పైకి లేపి ఊరేగించాలి. అప్పుడు ఇలా పాడాలి. ఏనుగమ్మ ఏనుగు, ఏనుగు ఒళ్లు నల్లనా ఏనుగు కన్నులు తెల్లనా, ఏనుగు మీద రాముడు ఎంతో చక్కని దేవుడు. చివరి దాకా తీసుకెళ్లి అక్కడ దించాలి. ఇప్పుడు రెండో బాలుడు, తరువాత మూడో బాలుడు ఇలా ఊరేగుతారు.

KiDs

నమ్మలేని నిజాలు

మగ తేనటీగకు నాలుగు ముక్కులు ఉంటాయి తేనెటీగల గుంపుకి ఒకే రాణి ఈగ ఉంటుంది. పోతు ఈగలు వెయ్యిదాకా ఉంటాయి. తేనే సేకరణకు 30వేల నుంచీ 60 వేల 'పనిఈగలు' ఉంటాయి!



నీటి గుఱ్రం భారీగా ఉన్నా అది మనకన్నా వేగంగా పరిగెత్తగలదు.

గేడ 800మీటర్ల ఎత్తు నుంచి కూడా భూమి మీద తిరుగుతున్న చిన్న కోడిపిల్లను స్పష్టంగా చూడగలదు.

సీతాకోక చిలుకలకు ఆహారపదార్థం పైన నిలబడి తినగలవు. పదార్థం రుచి తెలుసుకునే శక్తి వాటి కాళ్లకు ఉంటుందిట





పైన్ మొక్కలు పొడిగాలికి విచ్చుకుంటాయి. అదేవిధంగా తడిగాలికి ముడుచుకుంటాయి.



ఒంక ట్రేలో చల్లని నీరు మరో ట్రేలో వేడి నీరు పోసి ఫ్రిజ్‌లో పెడితే అనూహ్యంగా వేడిగా ఉన్న నీరు ముందు గడ్డగడతాయి.

రోదసీలో ఉన్న వ్యోమగాములు ఏడవలేరట. గురుత్వాకర్షణ శక్తి లేకపోవడం వల్ల కన్నీళ్లు రావట. అదేవిధంగా వ్యోమగాముల గుండె సంకుచించి పరిమాణం చిన్నది అవుతుంది.

బుల్డాన్ అనే చీమ మనపై ఒక రంధ్రంచేసి దానిలోకి ఒక రసాయనాన్ని జొప్పిస్తుంది. ఇలా 30సార్లు చేస్తే మనిషి చనిపోతాడు.

గుడ్లగూబ

గుడ్లగూబ ఒక మాంసాహార పక్షి. పురుగులు,చిన్న క్షీరదాలు, చిన్న పక్షులు, కొన్ని జాతుల చేపలు వీటి ఆహారం. రాత్రిపూట తిరిగే ఈ పక్షికి సంబంధించి దాదాపు 200జాతులు వరకు ఉన్నాయి. ప్రస్తుతం రెండుజాతులకు చెందిన గుడ్లగూబలు మాత్రమే ఉన్నాయి. ఇవి ధృవప్రాంతంలో మినహా ప్రపంచంలోని అన్నిప్రాంతాల్లోనూ వీటిని చూడవచ్చు. గుడ్లగూబలు మనిషి మరణాన్ని ముందుగా ఊహించగలవని భావిస్తారు. గుడ్లగూబ అరిస్తే ఎవరో ఒకరు మరణిస్తారనేది నమ్మకం.గుడ్లగూబ ఇంట్లోకి ప్రవేశిస్తే ఆరునెలల పాటు తాళం వేసే సంప్రదాయం ఇంకా కొన్ని గ్రామల్లో ఉంది.

బుల్లెట్ ప్రూఫ్ అద్దాలు ఎందుకు పగలవు?



మామూలుగా రాతితో కొడితే అద్దాలు పగిలిపోతాయి. బుల్లెట్‌ప్రూఫ్ అద్దాల విషయంలో అలా జరగదు. ఎందుకంటే బుల్లెట్ ప్రూఫ్ అద్దాలను సిలికాన్ నైట్రైడ్‌తో కూడిన పింగాణీ పదార్థంతోనూ, అతి దృఢమైన స్టీలుతోనూ, గరుకైన నైలాన్ పొరలతోను తయారు చేస్తారు. దృఢమైన పింగాణీ వేగంగా వచ్చే తుపాకీ గుండును హఠాత్తుగా ఆపివేయడంతో దాని శక్తి గాజుపలకలోకి చొచ్చుకుపోకుండా, తగిలిన ప్రదేశంలో పై పొరలోనే వివిధ దశలకు వ్యాపిస్తుంది. అలా వేగం కోల్పోయిన తుపాకీ గుండు గాజు పలక అవతల వైపునకు పోకుండా ఆ గాజులోని నైలాన్ పొరలతో చేసి గజిబిజి జాలీలో చిక్కుకు పోతుంది. అందువల్ల బులెట్ ప్రూఫ్ అద్దాలు పగలవు.

ప్లేయర్లు: క్లాస్‌లో ఉన్నవారంతా

ఆటస్థలం: క్లాస్‌రూమ్

ఆడేవిధానం: క్లాసులో పాఠాలు వింటూంటాంగదా. అదే ఆటగానూ మార్చుకోవచ్చు. ఇలా.. ప్రతీ వరుసలోనూ సరిసంఖ్యలో విద్యార్థులు కూర్చోవాలి. వరుసలోని చివరి ప్లేయర్‌కి చాక్‌పీస్ లేదా క్రేయాన్ ఇస్తారు. బెల్ కొట్టగానే అతను పరుగున వచ్చి క్లాస్‌రూమ్ బయట బోర్డు మీద ఒక పదం రాయాలి. అది వాక్యం రాయడానికి సరిపడేలా ఉండాలి. అలా పదం రాసి తిరిగి వారి స్థానంలోకి వెళ్లాలి. తర్వాత అతని ముందున్న ప్లేయర్‌కి చాక్ లేదా క్రేయాన్‌ను ఇవ్వాలి. అతను వెళ్లి మొదటి పదానికి పక్కనే తగినవిధంగా రెండో పదం రాస్తాడు. ఇలా ఆ వరుసలోని వారంతా కలిసి ఒక వాక్యాన్ని పూర్తి చేయాలి. అయితే చివరగా వెళ్లే ప్లేయర్ అందులో తప్పులు సవరించవచ్చు.

ఇక మార్కుల విషయానికి వస్తే వేగంగా రాస్తే 25, స్పెల్లింగ్ కరెక్ట్‌గా రాస్తే 25, గ్రామర్ తప్పులు లేకుండా రాస్తే మరో 25, బాగా రాసినందుకు మరో 25 మార్కులు ఉంటాయి. ఇలా ఏ వరుసలో ఉన్నవారు ఎన్ని మార్కులు ఎక్కువ తెచ్చుకుంటే ఆ వరుస విజేతగా ప్రకటిస్తారు. ఈ ఆటలో మాథ్స్ కూడా చేయవచ్చు. జాగ్రఫీ అయితే నదులు, రాజధాని నగరాలు, సరిహద్దులు మొదలైన వాటి పేర్లు రాయాల్సి ఉంటుంది. హిస్టరీ అయితే గొప్ప గొప్ప వ్యక్తులు, నాయకులు, రచయితల పేర్లు రాయాలి. బాగుంది కదూ.. ఆటతో పాటు చదివినట్టూ ఉంటుంది!

Kids Zone

బయో బ్యాటరీలు

1సెంమీ 2 సెంమీ సైజులో కాపర్, జింక్ ఎలక్ట్రోడ్స్‌ను తయారు చేసుకుని ఉంచుకోవాలి. ఇందులో కాపర్ ఎలక్ట్రోడ్ యానోడ్‌గాను, జింక్, ఎలక్ట్రోడ్ క్యాథోడ్‌గాను పనిచేస్తాయి.

ఈ ఎలక్ట్రోడ్స్‌ను బ్రహ్మజెముడు ఆకుల్లో గుచ్చి విద్యుత్ వలయం ఏర్పరచాలి. ఆకులు దళసరిగా ఉంటే ఈ బయో బ్యాటరీ ఎక్కువ కాలం పనిచేస్తుంది. ఈ ఎలక్ట్రోడ్‌ల చివరి భాగాలు గరుకు కాగితంతో బాగా రుద్ది ఈ ఆకులలో గుచ్చాలి. దీని ఈ. ఎమ్.ఎఫ్ 500మిల్లీ వోల్టుల వరకు ఉంటుంది. మంచి ఆకులు ఎంపిక చేసుకుంటే దీని వోల్టేజి 800మిల్లీ వోల్టుల వరకు ఉంటుంది. 75శాతం ఆవు పేడ, 25శాతం ఉప్పు మిశ్రమం చేసి గాజు పాత్రలో తీసుకోవాలి. కాపర్, జింక్ ఎలక్ట్రోడ్‌లను పటంలో చూపినట్లు వీటిలో అమర్చి విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చు. ఈ బయోబ్యాటరీల సహాయంతో రిస్టు వాచీలు, కాలిక్యులేటర్లు పనిచేస్తాయి.

వీటిని సులువుగా తయారు చేయవచ్చు. చౌక పైగా కాలుష్యరహితం. నిర్విరామంగా కొన్నిరోజులు వాడుకోవచ్చు. ఎలక్ట్రోడ్స్ పాడుకావు. తిరిగి వాడుకోవచ్చు.





బ్రహ్మజెముడు ఆకులు



టెలివిజన్ తెరకు నీలిరంగు ప్లాస్టిక్ ఎందుకు?

టెలివిజన్ సెట్‌లో పిక్చర్ ట్యూబ్ ఉంటుంది. ఆ ట్యూబ్ నుంచి హానికరమైన అతి నీలలోహిత కిరణాలు, ఎక్స్ కిరణాలు బహిర్గతం అవుతాయని చాలా మంది భయం. ఈ విషయాన్ని ధృవీకరించే సాక్ష్యాలు ఇంతవరకు లభించలేదు. ఈ రకమైన హానికిరణాలను శోషణం చెందించుకోవడం కోసం కొంతమంది టెలివిజన్ తెరకు నీలిరంగు గాజుపలక తగిలిస్తారు.

ట్యూబ్ తెర గోడలు గాజుతో చేయబడి ఉంటాయి. వీటి మందం అంగుళంలో నాలుగోవంతు ఉంటుంది. అతి నీలలోహిత కిరణాలను గాజు ప్రతిభావంతంగా పీల్చుకుంటుంది. ఒకవేళ ట్యూబ్ అతి నీలలోహిత కిరణాలను స్వల్పంగా ఉత్పత్తి చేసినా అవి ట్యూబ్‌ను దాటి బయటకు వచ్చే అవకాశం చాలా తక్కువ.

టెలివిజన్ నుంచి ఎక్స్ కిరణాలు ఏవైనా వస్తున్నాయేమోనని వాటి ఉనికిని పసిగట్టే ప్రయత్నాలు ఎన్నో చేశారు. దీని చుట్టూ ఉండే ఎక్స్ కిరణాలు స్థాయి ప్రకృతి సహజంగా ఉండే స్థాయి కన్నా తక్కువగానే ఉంది. అంటే హాని చేయగల వికిరణాలు ఏమీ టెలివిజన్ నుంచి బయటకు రావడం లేదని స్పష్టమైంది.

టెలివిజన్‌కు వినియోగించే నీలిరంగు తెర గాజుతో కాక ప్లాస్టిక్‌తో తయారు చేయబడి ఉంటుంది. ఈ ప్లాస్టిక్ తెర గాజుతెర మందం కన్నా తక్కువగా ఉంటుంది. పైగా గాజుకన్నా ప్లాస్టిక్‌కు సాంద్రత ఎక్కువ. అంటే ఈ నీలిరంగు తెర ఏ రకంగాను రక్షణకు పెట్టుకున్నదికాదు.

ఈ నీలి తెర బొమ్మ గేర్లు లేకుండా కనిపించేందుకు వాడతారు. లేదా తెరమీద బొమ్మ చుక్కలు చుక్కలు మధ్య ఏర్పడినట్లు కనపడకుండా ఉండేందుకు బహుశా వాడతారు.



మంచిమాటలు

విద్య అంటే క్రమేణా మన అజ్ఞానాన్ని శోధించడమే.

– విల్ డ్యూరంట్

చదవడం రావడమే విద్య కాదు, అనుభవంతో అంతకు మించి తెలుసుకునేదే అసలైన విద్య.

– పీట్ సీగర్

అనాలోచిత మనసు స్థానంలో ఆలోచించే మనసునివ్వడమే విద్య ప్రాధాన్యత – మాల్కమ్ ఫోర్బ్స్



ముక్కలు చేసినా లెక్కలు నేర్పే దీర్ఘ చతురస్రం!

దీర్ఘచతురస్రం (Rectangle) మీకు తెలుసుకదా... దీన్ని మూడు త్రిభుజాలుగా ముక్కలు చేస్తే పాపం... అది ముక్కలైనా మనకు చక్కని సూత్రాలను నిరూపించి చూపిస్తుంది. బోర్డుమీద ఎన్నిసార్లు చూసినా, క్లాసులో ఎన్నిసార్లు చేసినా కన్‌ఫ్యూజ్ అనిపించే సూత్రాలను ఒక పేపరు, స్కేలు, పెన్సిల్, కత్తెర తీసుకుని కొన్ని నిముషాల్లో చాలా క్లియర్‌గా అర్థం చేసుకోవచ్చు. మరి ఆ పని చేద్దామా.....

ముందు ఒక గ్రాఫ్ పేపర్ తీసుకోండి. దానిమీద మీకిష్టమైన కొలతలతో ఒక దీర్ఘచతురస్రాన్ని నిర్మించండి. దానికి ABCD అని పేరు పెట్టండి. ఈ దీర్ఘచతురస్రాన్ని బట్టి మనకు ADRBCR పొడవు...............ABRCDR

వెడల్పు.............. వైశాల్యం=పొడవు×వెడల్పు .... BCIAB అనే విషయాలు అర్థమవుతున్నాయి కదా! (బొమ్మ1)

ఇప్పుడు AD భుజముమీద ఏదోఒక చోట ఒక బిందువు (P)ని గుర్తించండి. తరువాత BP, PCలను కలపండి. దీర్ఘచతురస్రంలో మూడు త్రిభుజాలు కనబడుతున్నాయి కదా.....(బొమ్మ2)

మూడు త్రిభుజాలను కట్‌చేయండి. ఇప్పుడు మన దగ్గర మూడు త్రిభుజాలు... ΔBPA, ΔBPC, ΔCPDలు ఉన్నాయి. (బొమ్మ3) మధ్యలో ఉన్న BPC త్రిభుజం మీద రెండువైపులా ఉన్న త్రిభుజాలను అమర్చండి. అయితే ఇలా అమర్చేటపుడు కొన్ని విషయాలు గుర్తుంచుకోవాలి. P బిందువు (శీర్షము) మీద B బిందువు రావాలి. అలాగే ΔP మీద ΔC బిందువు రావాలి. ఇప్పుడు BPC త్రిభుజాన్ని మిగిలిన రెండు త్రిభుజాలు పూర్తిగా కవర్‌చేయటం మనం చూడవచ్చు. అంటే PBC త్రిభుజానికి మిగిలిన రెండు త్రిభుజాలు సమానమన్నమాట. (బొమ్మ4)

దీర్ఘ చతురస్రంలోని మధ్యభాగాన్ని మిగిలిన రెండు భాగాలు పూర్తిగా ఆక్రమించాయి కాబట్టి దీన్ని బట్టి మనకు కొన్ని సూత్రాలు స్పష్టంగా అర్థమవుతున్నాయి..... దీర్ఘచతురస్ర వైశాల్యం =2× త్రిభుజ వైశాల్యం. అంటే.....BCx.AB= 2xBPC త్రిభుజవైశాల్యం. ΔPBC మీద మిగిలిన రెండు త్రిభుజాలు కరెక్ట్‌గా సరిపోయాయి కాబట్టి దీన్ని డబుల్ చేస్తున్నామన్నమాట. అప్పుడుPBC త్రిభుజం వైశాల్యం= మొత్తం దీర్ఘచతురస్ర వైశాల్యంలో సగం తీసుకుంటే సరిపోతుంది కదా....

దీనికి సూత్రం.......(బొమ్మ 5)

గుర్తుంచుకోండి.....దీర్ఘ చతురస్రం పొడవు, త్రిభుజం భూమిగా, వెడల్పు, త్రిభుజం ఎత్తుగా మారుతుంది

(బొమ్మ1)



(బొమ్మ2)



(బొమ్మ3)



(బొమ్మ4)



(బొమ్మ5)

$$\Delta \text{వైశాల్యం} = \frac{BC \times AB}{2} = \frac{\text{భూమి} \times \text{ఎత్తు}}{2}$$

నిశ్చల్ స్మార్ట్ లెర్నింగ్ సొల్యూషన్స్ సౌజన్యంతో...

nischal's
smart learning solutions pvt. ltd.
access to excel...

Visit our exclusive outlet at:
5th Floor, Varun Towers - I, Begumpet, Hyderabad, A.P., India - 500 016.
Tel : +91-40-3258 4602 / 3258 4635, Mobile: 7702 7707 11 / 12
e-mail : contact@nsls.in url : www.nsls.in
SMS <MATHS> to 56677, Toll Free No.: 1800-200-7002

భావోద్వేగాల యాజమాన్యత

డా॥ నస్రీన్ బాను (సీనియర్ శాస్త్రవేత్త),
శ్రీమతి. కె.ఉషారాణి (రీసెర్చ్ అసోసియేట్)
అఖిల భారత సమన్వయ పరిశోధనా పథకం, గృహ విజ్ఞానం(శిశు సంవర్ధనా విభాగము) ఫోన్: 9949349384

'భావోద్వేగాలపై యాజమాన్యత' అనగా... 'మనుషులు తమ భావ వ్యక్తీకరణ ద్వారా ఇతరులను ఎలా ప్రభావితం చేయగలరో' దాని పట్ల అవగాహన కలిగి ఉండడం.

డేనియల్ గోల్‌మెన్ అనే ప్రముఖ రచయిత 'భావోద్వేగ తెలివి తేటలు' అనే పుస్తకంలో ఈ కింది విషయాలను క్రోడీకరించారు.

- 'భావోద్వేగాలనేవి' మనం నేర్చుకున్న స్పందనలు.
- ఈ స్పందనలను మనం చిన్నప్పుడే మనం, మన చుట్టూ ఉండే పరిస్థితులు, సాంఘిక కట్టుబాట్ల ద్వారా నేర్చుకుంటాము.
- ఇవి మన చుట్టూ ఉండే పరిస్థితులపై ఆధారపడతాయి.
- ఇవి మనం నేర్చుకున్న స్పందనలైనా, మనం వీటిని మార్చుకోవచ్చు
- కాలానుగుణంగా ఈ స్పందనలు మారుతు ఉంటాయి.
- మన దృష్టి, దృక్కోణం, జ్ఞానం ద్వార ఈ భావోద్వేగాల తీవ్రతను తగ్గించుకోవచ్చు.

మన మనసస్తత్వం, ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, విశాలమైన దృక్పథం, అనుభవం, నీతినిజాయితీలు, ఆదర్శాలు, కోరికలు, ఆకాంక్షలు, మంచి-చెడుల విచక్షణ మొదలగు అంశాలు మన భావోద్వేగాలను ప్రభావితం చేస్తాయి.

భావోద్వేగాల యాజమాన్యత అంటే మనం ఎప్పుడూ మన భావాలను వ్యక్తపరచాలి, ఎప్పుడూ మనభావాలను అదుపులో ఉంచుకోవాలి అనే విషయంపై మనకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండడం. అంటే మన సంతోషం, ప్రేమ, ఆశ్చర్యం వంటి అనుకూల భావాలను వ్యక్తపరచాలి. ఎప్పుడూ మనం మన కోపం, పగ, ప్రతీకారం, అసూయ, నేరం/సిగ్గు వంటి వ్యతిరేక భావాలను మనకు, ఇతరులకు హాని కలుగని విధంగా వ్యక్తపరచాలి లేదా వాయిదా వేయాలి అనే విషయాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండడం.

భావోద్వేగాల యాజమాన్యత అనేది నిరంతర ప్రక్రియ. దీనికి మనం మన నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి. ఈ భావోద్వేగాల నిర్వహణ అనేది చిన్ననాటి నుండే నేర్పించాలి. మన భావాల వ్యక్తీకరణ పై మనకు పూర్తి నియంత్రణ ఉండాలి. దీని అర్థం...

- ముందుగా మన భావాలను తెలుసుకోవాలి.
- ఇతరుల భావాలను కూడా అర్థం చేసుకోవాలి.
- ఈ భావాలు ఎందువల్ల కలుగుతున్నా వాటి కారణాలు తెలుసుకోవాలి.
- మన భావ వ్యక్తీకరణ, ఇతరుల భావాలను ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకోవాలి.

భావోద్వేగాల ప్రాముఖ్యత

మన జీవితంలో భావోద్వేగాలు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి.

సరైన నిర్ణయాలు తీసుకోవడం

మన భావోద్వేగాలనేవి విలువైన సమాచారానికి ఆధారం. ఇవి మన జీవితంలో సరైన నిర్ణయాలు తీసుకోవడానికి ఎంతగానో సహకరిస్తాయి. మన భావోద్వేగాలను సరైన రీతిలో ఉంచుకున్నట్లయితే మనం జీవితంలో సరైన నిర్ణయాలు తీసుకోగలమని పరిశోధనా ఫలితాలు వెల్లడిస్తున్నాయి.

ప్రవర్తనను అంచనా వేయడం

భావోద్వేగాల ద్వార మనం, మన ప్రవర్తనను, ఇతరుల ప్రవర్తనను అంచనా వేయగలం.



మనుగడ కోసం

భావోద్వేగాలు లేకపోతే మనిషికి మనుగడే లేదు. మన జీవితం భావోద్వేగాల సమ్మిళితం. మనలోని భావాలు మనకు మార్గనిర్దేశకాలు. ఉదా: మనం ఒంటరిగా ఉన్నప్పుడు, నలుగురితో కలవాలని ఆరాటపడతాం; మనకు భయమేస్తే భద్రత కోసం చూస్తాం; మనం నిరాదరణకు గురైతే సరైన ఆదరణ కోసం తపిస్తాం. ఇలా మన భావోద్వేగాలు మన జీవితంలో మనల్ని ముందుకు నడిపించే సాధనాలు.



సంతోషం

సంతోషంగా ఉండటం అనేది ఒక భావోద్వేగం. మనం సంతోషంగా ఉన్నప్పుడు సంతృప్తిగా, ఆశావాదిగా ఉంటాం. ఈ సంతోషమనేది మన ఆశలు, కోరికలు తీరినప్పుడు కలుగుతుంది, అవి తీరనప్పుడు దు:ఖం కలుగుతుంది.

హద్దులు ఏర్పర్చుకోవడం

ఇతరుల ప్రవర్తన మనకు ఇబ్బందికరంగా ఉన్నట్లయితే, వాటిని ముందుగా గ్రహించి, మన భావోద్వేగాల ద్వారా ఇతరుల ప్రవర్తనను నియంత్రించడమే కాకుండా ఇతరులు ఏ హద్దులో ప్రవర్తించాలో నిర్ణయించుకోగలం.



సంభాషణలు ఉపకరిస్తాయి

ఇతరులతో సరైన రీతిలో సంభాషించడానికి మన భావోద్వేగాలెంతో తోడ్పతాయి. మన ముఖవళికలతో మనం ఎన్నో భావాలను వ్యక్తపరచవచ్చు. మనం సరిగ్గా పరిశీలించినట్లయితే మనం ఇతరుల భావాలను గ్రహించగలం.

ఐకమత్యం

మానవజాతిని ఐకమత్యంగా ఉంచగలిగే మాహాశక్తి భావోద్వేగం. నిజంగా చెప్పాలంటే..., మన మతం, మన రాజకీయం, మన సంస్కృతి మనల్ని కలిసి ఉండటానికి సహకరించటం లేదు, కాని మన భావోద్వేగాలే మనకు తోడ్పడుతున్నాయి.

ఎన్నో సంవత్సరాల క్రితం చార్లెస్ డార్విన్ 'మనుషులు, జంతువుల భావవ్యక్తీకరణ' అనే పుస్తకంలో ఈ విషయాన్ని ఎప్పుడో పేర్కొన్నాడు. తాదాత్మ్యం, కరుణ, సహకారం, క్షమ మొదలగు భావోద్వేగాలు మనల్ని ఐకమత్యంగా ఉండడానికి తోడ్పడుతున్నాయి.



మన భావోద్వేగాలను తెలుసుకోవడం

భావోద్వేగాలనేవి శక్తివంతమైన స్పందనలు. దీని అర్థం ఏమనగా... ప్రతి ఒక్కరూ తమ భావోద్వేగాలను సరిగ్గా అవగాహన చేసుకోవాలి. మన భావోద్వేగాలపై మనకు సరైన అవగాహన లేనట్లయితే, మనం మన జీవితంలో ముఖ్యమైన నిర్ణయాలను తీసుకోలేము.

వ్యక్తీకరణ

భావాలను మనం సరైన రీతిలో వ్యక్తీకరించడం ద్వారా వ్యక్తుల మధ్య సంబంధాలను పటిష్టం చేసుకోగలం.

భావోద్వేగాల నిర్వహణ

మన భావోద్వేగాలను తెలుసుకొని, సరిగ్గా నియంత్రించుకోగలిగితే, మనం విజయాన్ని సాధించగలం. కోపం, అపనమ్మకం, నిరుత్సాహం, చిరాకు, వ్యాకులత చెందడం, భయం వంటి ప్రతికూల భావోద్వేగాలు జీవితాన్ని దు:ఖమయం చేస్తాయి. కాబట్టి అనుకూల భావోద్వేగాలను పెంపొందించుకొని ప్రతికూల భావోద్వేగాలను నియంత్రించుకోగలిగితే, మనం మన జీవితాన్ని ఆనందదాయకం చేసుకోవచ్చు.



పాఠాలు

చుక్కా రామయ్య
ప్రముఖ విద్యావేత్త



నేను కొత్తగా 20 మార్చి 1950లో ఉపాధ్యాయునిగా బడికిపోయిన తొలిరోజు. సంగారెడ్డిలో నియామకం. శంకరప్ప అనే ఉపాధ్యాయుని ఇంట్లో ఉండేవాడిని. పిల్లలకు నేను టీచర్ అని తెలిసిన రెండు రోజుల తరువాత... నేను బడికి వచ్చినా, రోడ్డు మీద కనిపించినా పిల్లలు తమ రెండు చేతులు దగ్గరకు తీసి, నమస్కారం పెట్టేవారు. నేను ఒకే చేయి పైకిలేపి ఉపేవాణ్ణి, తల ఊపేవాడిని. నన్ను రెండుమూడుసార్లు మా శంకరప్ప గమనించాడు. మేమిద్దరం కలిసి వెళుతున్నాగానీ ఆయనకు నాకు కలిసి నమస్కరించేవారు. నేను తల ఊపేవాణ్ణి. శంకరప్ప అప్పటికే 50 సంవత్సరాలు పైబడినవాడు. ఆయన మాత్రం తన రెండు చేతులు దగ్గరగా తీసుకొని ఆ పిల్లలకు అంతే వినయంగా నమస్కారం చేసేవాడు. నేను ఆయన్ని అడిగాను. అంత చిన్నపిల్లవాడికి అంత వినయంగా నమస్కరించడం ఎందుకండీ అన్నాను. నువ్వు పిల్లల కోసం ఉద్యోగం చేస్తున్నావా? లేదా? మనం పిల్లలను ఎంత వినయంగా చూస్తే మనల్ని కూడా వాళ్లు అంత రెట్టింపు వినయంతో చూస్తారు, కాబట్టి పిల్లలకు కూడా మనం వినయంగా ప్రతి



నమస్కారం చేయాలయ్యా అన్నాడు. సంగారెడ్డిలో ఇది నా కొచ్చిన మొదటి పాఠమిది. అప్పటి నుంచి ఇప్పటికీ నేను పిల్లలకు రెండు చేతులు జోడించే నమస్కారం పెడతాను. పిల్లల యోగక్షేమాలు మనం తెలుసుకుంటే మన యోగక్షేమాలు కూడా వాళ్లు తెలుసుకుంటారు.

నేను భువనగిరిలో పనిచేసే కాలంలో 10వ తరగతిలో అందరికన్నా పెద్దవాడు.. నాకన్నా రెండేళ్లు పెద్ద. ఆ పిల్లవాడి పేరు బాలకిష్టారెడ్డి. అతను క్లాసులో నాకు శిష్యుడే కావచ్చును. జీవితంలో మాత్రం నాకు గురువు. మేం హాస్టల్ నడిపించాం. అందులో చాలామంది పేదవర్గాల పిల్లలే ఉన్నారు. ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాల నుంచి వచ్చిన వాళ్లే. ఆనాడు ఈ హాస్టల్ పేరు ఒక కులం

పేరున పెట్టమన్నారు. నా ఉద్దేశం పిల్లలకు సహాయం కావాలన్నది లక్ష్యం. అందుకే ఆ పేరు ఒప్పుకున్నాను. అప్పుడు మా బాలకిష్టారెడ్డి మాత్రం అభ్యంతరం తెలిపాడు. కులాల పేరు వద్దు అన్నాడు. కులాల వల్ల మనం హాస్టల్ విద్యార్థులను విభజించిన వాళ్లమౌతామన్నాడు. మనం సమాజానికి ఆదర్శంగా ఉండాలంటే కులం లేని పేరు పెడితే బాగుంటుందన్నాడు. అంతటితో ఊరుకోకుండా మీకు సూర్యాపేటలో ఉన్న ఖానాజీ తెలుసా అని అడిగాడు. ఆయన మా పిల్లలకు హాస్టల్లో ఇంగ్లిష్ బోధించేవాడు.

ఖానాజీ కులం మీకు తెలుసునా అన్నాడు. అతని క్యారెక్టర్‌తో మనం గౌరవిస్తాం. పేరుతో సహా కులం ఉంటే దానిలో ఇమిడి ఉన్నటువంటి కుల అక్షరాలు గౌరవాన్ని, అగౌరవాన్ని ఇవ్వవచ్చును. కాబట్టి మన హాస్టల్‌కు ఏ పేరూ వద్దన్నాడు. అతని సామాజిక స్పృహకు నేను అభినందనలు తెలిపాను. అతనే మా విద్యార్థి సంఘానికి నాయకుడయ్యాడు. అతని కొడుకే ఇప్పుడు నల్గొండలో ఒక కాలేజీ ప్రిన్సిపాల్. ఆయన పేరు భాస్కరరెడ్డి. ఇప్పటికీ అతనిని నేను భాస్కరనే పిలుస్తాను. ఇది కేవలం అతని తండ్రి ఆశయాలకు ప్రతీకగా భాస్కర్ అనే ఇప్పటికీ అంటాను. ఇది నాకు రెండో పాఠం.

పిల్లలుకు మనకన్నా ఎక్కువగా సామాజిక స్పృహ ఉంటుంది. ఆనాడుండే విద్యార్థులు కొంతమంది ప్రజాఉద్యమంలో పనిచేసి వచ్చారు కాబట్టి వారికి నాకన్నా ఎక్కువ సామాజిక స్పృహ ఉండేది. కాబట్టి తరగతి గదిలో మనం చదువు చెప్పినంత మాత్రాన వారికంటే మనం శ్రేష్ఠులనుకోవడం తప్పని తేలింది.

నాకు ఎ.పి. రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ మూడోపాఠం చెప్పింది. ప్రతిరోజూ ఉదయం నేను ప్రిన్సిపాల్‌గా చేయాల్సిన పని... పిల్లల పాకీదొడ్లు చూడడం, స్నానాల గదులు చూడడం లేదా వంటశాలలు పరిశీలించడమే. ఒకరోజు చూస్తే చాలదా, ప్రతిరోజూ ప్రిన్సిపాల్ పోయి ఈ పని చేయాలా అని అన్నారు. కానీ నేను ఈ మూడు గదులు చూస్తున్నప్పుడు ఆ కాలేజీలో కీలకమైన మనుషులతో మాట్లాడే అవకాశం దొరికింది. ఈ మనుషులు చాలా తక్కువ జీతం గలవాళ్లు. కారణం వారి పనిగాకుండా వారి జీవితాల గురించి మాట్లాడేవాడిని. పాకీ పనిచేసే మనిషిని నీ పుట్టినరోజు ఎప్పుడని అడిగేవాడిని. నాకేం తెలుసు అనే సమాధానం వచ్చేది. మీ నాయన ఎప్పుడు పుట్టిండని అడిగేవాడిని. నాకు తెల్వదన్నాడు. ఎప్పుడు చనిపోయాడన్నాడు. ఆ తేదీ కూడా తెల్వదన్నాడు. కానీ పెత్రామావాస్య నాడు అందరికీ బియ్యం మిస్తామన్నాడు. పేదలకు చచ్చిన రోజు, పుట్టిన రోజులుండవు. వాళ్ల కళ్ల ముందు పనిచేసే రోజులే ఉంటాయని నాకతనితో మాట్లాడినప్పుడు తెలిసింది. ఈ సంభాషణ చాలా చిన్నదే కావచ్చు. కానీ ఇలాంటి వ్యక్తిగత విషయాలు అడగడం వల్ల ఈ సంభాషణ వల్ల కాలేజీపైన అతనికి అంకితభావం ఏర్పడింది. ప్రిన్సిపాల్ తన వ్యక్తిగత విషయాలు అడగడం అతనికెంతో సంతోషం కలిగించిందని తెలుసుకున్నాను. ఈవిధంగా నేను వంట మనిషి పుట్టినరోజు రాసి, తెలుసుకొని వారికి ఆ రోజు స్వీట్లు ఇస్తే ఎంతో సంతోషపడిపోయేవారు. కేవలం పని గురించి అడిగిందానికన్నా వారి యోగక్షేమాలు, వారి పిల్లల గురించి, వారి ఊరి గురించి, వారి జీవనశైలి గురించి అడిగితే పరోక్షంగా వారికి ఆ సంస్థపైనా అభిమానం కలుగుతుంది. ప్రిన్సిపాల్ అనే వ్యక్తి బాస్ కాదు, కాకూడదు కూడాను. కేవలం ఒక భాగస్వామి మాత్రమే. అది అందరికీ ఉత్తేజం, స్ఫూర్తిని కలిగించే స్థానం అనుకుంటాను. వారికి తక్కువ జీతం దొరుకుతున్నప్పటికీ 30 సంవత్సరాలుగా వారు అదే సంస్థలో పని చేస్తూ ఉంటారు. కళాశాల అంటే గోడలు కావు. బెంచీలు కావు. కేవలం పిల్లలు మాత్రమే కాదు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అందులో పనిచేసే సిబ్బంది అందరూ కలిస్తేనే ఒక కుటుంబంగా ఏర్పడుతుంది. వారే ఆ విద్యాలయాలకు రూపురేఖలు దిద్దుతారు. ఆ త్యాగశీలత, అంకితభావం గలవారి వల్లే ఆ స్కూలుకు లేదా కాలేజీకి పేరు వస్తుంది. త్యాగం చేసిన వాళ్ల పేరు ఆ బడికి పేరుగా మారుతుంది. కానీ ఈనాడు పంతుళ్ల పేరు, ఉద్యోగస్తుల పేరు తెల్వదు. కేవలం విద్యా వ్యాపారం చేసేవాళ్ల పేరే తెలుస్తుంది. ఇది వ్యాపారయుగం. అది జ్ఞానయుగం.

పిల్లల సక్సెస్‌కు పెద్దలకు టిప్స్

డా. బి.వి.పట్టాభిరామ్



సహజంగా ప్రతి పేరెంట్ తన కొడుకు లేదా కూతురు చదువులో అద్భుతంగా రాణించాలని, ఊరూవాడా అంతా వారి అమోఘ తెలివితేటలను మెచ్చుకోవాలని అనుకోవడం సహజమే. దానికి కావల్సింది మంచి చదువు చెప్పించడం, నిపుణులైన టీచర్లతో శిక్షణ ఇచ్చించడం, ఇంటర్‌నెట్‌లోని సమాచారం ఎప్పటికప్పుడు అందించడం కాదు.

ఆ మాటకొస్తే అసలు అలాంటివేవీ కూడా లేకుండా విజయం సాధించి, రాష్ట్రస్థాయిలోనేకాదు, జాతీయస్థాయిలో పేరు తెచ్చుకున్న విద్యార్థుల గురించి మనం రోజూ పేపర్లో చదువుతూనే ఉన్నాం. మరి వారి విజయానికి సక్సెస్ ఫార్ములా ఏమిటి? వారు పాటించిన మాన్యువల్ ఏది? అసలు రహస్యం ఏమిటి?

రహస్యాలు లేవు. ఫార్ములాలు అసలే లేవు. మాన్యువల్ లేనేలేదు. వారి వారి కోరికలు ఎంత లోతుగా ఉన్నాయో తెలుసుకోగలిగితే చాలు. వారి విజయం వెనక తల్లిదండ్రుల ఒత్తిడి లేదు. హై ఎక్స్‌పెక్టేషన్స్ అసలే లేవు. దానికి ఉదాహరణ. ఇటీవల ఐఎఎస్‌లో విజయం సాధించిన వారు ఇచ్చిన స్టేట్‌మెంట్లే. ఇద్దరు, ముగ్గురు పేరెంట్స్ తమ పిల్లలు ఏం చదువుతున్నారో తెలియని నిరక్షరాస్యులు. ఇక్కడ వారి విజయానికి బహిరంగ రహస్యం ఏమిటంటే పేరెంట్స్ తమ పాత్రను మించకుండా పోషించారు.

మీ పిల్లలు చదువుకునే యంత్రాలు కారు. వారికి చాలా ఆలోచనలు ఉంటాయి. వారు బడి నుంచి రాగానే, చదువు చదువు అంటూ వెంటబడటం, ట్యూషన్‌కు పరిగెత్తించడం మంచిది కాదు. పాలేరుకైనా విరామం ఇస్తారుగానీ పిల్లలకు ఇవ్వకపోతే ఎలా? కాబట్టి రాగానే సరదాగా నవ్వుతూ మాట్లాడండి.

సహజంగా తండ్రి సాయంత్రం ఇంటికి

వచ్చేటప్పటికి, పిల్లలు పుస్తకాలు ముందేసుకుని శ్రద్ధగా చదువుతూ ఉండాలని అనుకుంటాడు. అలాగాకుండా సాయంత్రం ఏడు నుంచి తొమ్మిది వరకో, లేదా మరో వీలైన సమయమో కేటాయించాలి. ఎప్పుడూ చదువుతూ ఉండాలని శాసిస్తే, చదువుకన్నా నాటకం చేయాల్సి వస్తుంది.

పిల్లలకు, ఫ్రెండ్స్ అతిగా ఉండటం వల్ల సమయం వృధా అవుతుంది కానీ, అసలు ఫ్రెండ్స్ లేకపోతే కమ్యూనికేషన్స్ నేర్చుకోరు. పిల్లల్ని తమ ఫ్రెండ్స్‌తో కలవనివ్వండి. ముఖ్యంగా క్లాస్‌మేట్స్‌ని కలవాలి. వారి ఆస్తులూ అంతస్తులు చూడకండి. క్లాస్‌మేట్ అంటే క్లాస్‌మేట్.

మీ ఆస్తి, హోదాలు మీ పిల్లల చదువుకు ఆటంకం కాకుండా చూడండి. మీ అబ్బాయి మాత్రం సిల్కు బట్టలు, సెల్‌ఫోన్లు, లేటెస్ట్ పరికరాలు స్కూలుకు పట్టుకెళితే, మిగతా పిల్లలు అసూయ చెందవచ్చు, లేదా మీ వాడికి అహం పెరగవచ్చు. అది వారి మధ్య స్పర్ధలకు దారితీయవచ్చు. ఇటీవల నలుగురు పిల్లలు స్కూలు సెలవు కోసం అటువంటి క్లాస్‌మేట్‌ని చంపేయడం పేపర్లో చదివారు కదా!



పిల్లలు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం కలిగించండి. మీరు చెప్పిందే వినాలని, మీరు చెప్పిన సమయంలోనే చదవాలని, అన్ని గంటలు చదివి తీరాలని.. వంటి నిబంధనలు పెట్టకండి. అవి భయంతో చేస్తారు, తప్ప, ఇష్టంతో చేయరు. పైగా ఆ చదువు పెద్దల కోసం చేస్తున్న త్యాగం అనుకుంటారు.

ఎదురు దెబ్బలు, అదురు దెబ్బలు ఏ రంగంలోనైనా తప్పవు. అలాగే మీ పిల్లలకు సాటిపిల్లలతో ఏవో చిన్న చిన్న కలహాలు వచ్చినప్పుడు మీరు ఆవేశంగా కలగజేసుకోవద్దు. ఆనక వాళ్లిద్దరూ ఎలాగూ ఫ్రెండ్స్ అయిపోతారు. మరీ తీవ్రమైన విషయం అయితే తప్ప మీరు తలదూర్చకండి. ప్రాబ్లమ్ సాల్వ్ చేసుకోవడం వాళ్లు కూడా నేర్చుకోవాలి కదా!

పేరెంట్స్ ఇద్దరూ ఉద్యోగాల్లో ఉంటే, పిల్లలు ఇంటికొచ్చేసరికి ఎవ్వరూ ఉండరు. అలాంటి సమయంలో చదువుకోమని అంటుంటారు. అలసిపోయివచ్చిన పిల్లలు ఎలా చదువుతారు? అని ఆలోచించరు. అందుకే వారికి కబుర్లు చెప్పే వృద్ధులు, బంధువులు ఉంటే మంచిది. పది, ఇంటర్, ఆ పైన చదివే పిల్లలుంటే తల్లిదండ్రుల్లో ఒకరు సెలవు పెట్టడం పట్ల భవిష్యత్తులో సమస్యలు రావు. లేదా హాస్టల్ బెస్ట్.

పిల్లలు ఇంట్లో చిన్న చిన్న దొంగతనాలు చేశారని తెలిస్తే, అదొక పెద్ద సీను చేయకుండా కూర్చోబెట్టి నచ్చజెప్పాలి. "ఇదంతా నీదే కదా! నీ ఇంట్లో నువ్వే దొంగతనం చేయొచ్చా? అయినా నీకు డబ్బు ఎందుకు కావాలి? ఎంత కావాలి? అని సున్నితంగా అడిగి, చిన్నస్థాయిలో పాకెట్ మనీ ఇవ్వొచ్చు. అయితే ముందుగా, అసలు మీరు తెచ్చే డబ్బుకి లెక్క మీకు తెలుసా? చూడాలి. డబ్బును తాళం వేసిన బీరువాలో ఉంచాలి.

పిల్లలకు తల్లిదండ్రులు చెప్పేమాట ఒక్కటే... "చెప్పింది విను" అని. ఆ తల్లిదండ్రులు కూడా ఆ మాటను ఆచరించాలి. భార్యాభర్తలిద్దరూ ఒకరి మాటను మరొకరు మనసు పెట్టి వింటే ఆ సంసారంలో మహదానందం నెలకొంటుంది.

ఎక్కువగా మాట్లాడకు, నోర్మూసుకొని చెప్పింది విను. ఎదురు ప్రశ్నలు వేయొద్దు... వంటి ఒన్‌వే ట్రాఫిక్ మాటలు విడిచిపెట్టాలి. నా ఇష్టం, నన్నెవరూ అడగడానికి వీల్లేదు. నన్ను ప్రశ్నించే దమ్ముందా నీకు? లాంటి అహంకారపూరిత స్టేట్‌మెంట్ల వలన ఉన్న మర్యాద కూడా పోతుంది.

పూర్వం విద్యార్థులు మార్కులు తక్కువ వస్తే ప్రోగ్రెస్ రిపోర్టు మీద తండ్రి సంతకం వారే పెట్టేవారు. ఇప్పటి పిల్లల్లో కొందరు మరీ ముదిరిపోయారు. తండ్రి క్రెడిట్‌కార్డు మీద సంతకాలు పెట్టేసి, డబ్బులు డ్రా చేస్తున్నారు. పేరెంట్ అకౌంట్‌లో సొమ్మును ఎప్పటికప్పుడు చూసుకొని డైరీలో రాసుకోవాలి. తండ్రికి ఆ లెక్కలేకపోతే పిల్లలు డబ్బు లెక్కలేకుండా ఖర్చు పెడతారు.

పిల్లలు తమకు అబద్ధాలు చెబుతున్నారని తల్లిదండ్రులు కౌన్సిలర్ల వద్ద వాపోతూ ఉంటారు. నిజానికి పెద్దలకు నిజం చెప్పే అవకాశం ఇవ్వాలి. అబద్ధాలు చెప్పడానికి కారణాలు నాలుగు... 'శిక్ష తప్పించుకోవాలి, పేరెంట్స్ నిజం చెప్తే బాధపడతారు, నన్ను గుర్తించడం

లేదు, నాన్న కూడా అబద్ధాలు చెప్పాడు' వంటివి. పేరెంట్స్ బాగా ఆలోచించండి.

పిల్లల్లో నత్తిగా మాట్లాడేవారు, భయపడుతూ మాట్లాడేవారు, వినికిడి సరిగ్గా లేనివారు, బ్లాక్‌బోర్డు మీద అక్షరాలు దూరం నుంచి చదవలేని వారు.. ఇలాంటి సమస్యలున్నప్పుడు... పిల్లల్ని డాక్టరు వద్దకు తీసుకెళ్లాలి. తగిన చికిత్స చేయించడం మంచిది, లేదా వారు ఫ్రెండ్స్ హేళనకు నిశ్శబ్దంగా గురై బాధపడుతుంటారు. అలాంటి సమయంలో పేరెంట్స్ ఎమోషనల్ సపోర్టు అందించాలి.

ప్రేరణ కలిగించడం కూడా పెంపకంలో భాగమే. పిల్లలు ఒక మంచి పని చేసినప్పుడు, మంచి మార్కులు తెచ్చుకున్నప్పుడు పేరెంట్స్ అభినందించడం మామూలే. కానీ తప్పు చేసినప్పుడు కూడా సున్నితంగా హెచ్చరిస్తూ,

ప్రేరణ కలిగించడం కళ. "ఈసారి మార్కులు బాగా రాలేదు. ఫర్వాలేదు. ఈసారి ఫైనల్స్‌లో బాగా తెచ్చుకోవాలి. ఒకే" అనాలి.

ఉత్సాహపరచకపోయినా ఫర్వాలేదుకానీ నిరుత్సాహపరిస్తే పిల్లలు రెండు రకాలుగా స్పందిస్తారు. మొదటిది... తమకేది రాదు, తమకు రిక్షా తొక్కడమే మార్గం అనుకోవచ్చు. రెండోవది... తమ తల్లిదండ్రులు ఎప్పుడూ తిడుతూనే ఉంటారు కాబట్టి, వారి మాటల్ని లెక్కచేయాల్సిన అవసరం లేదనుకోవచ్చు.

ఇంటి దగ్గర చాలా బుద్ధిగా ఉంటూ, చెడుస్నేహాల వల్లో పడి వ్యసనాలకు గురవుతున్న అబ్బాయిల్తోపాటు అమ్మాయిలు కూడా ఈ మధ్య పెరుగుతున్నారు. కాబట్టి తల్లిదండ్రులు ముఖ్యంగా కొడుకుతో తండ్రి, కూతురుతో తల్లి ఫ్రెండ్లీగా మాట్లాడుతుండాలి. వాళ్ల గురించి కొంపమునిగే వార్తలు బయటివారు చెప్పేలోగా తామే తెలుసుకోవాలి.

పన్నెండు నుంచి ఇరవై రెండేళ్లదాకా పేరెంట్స్‌కి పరీక్షలాంటిది. ఈ పదేళ్లలో పిల్లల్ని ప్రేమగా, స్నేహంగా పెంచాలి. చదువు గురించి, పద్ధతుల గురించి పదేపదే చెప్పకుండా, సున్నితంగా చెప్పీ చెప్పనట్లుగా చెప్పాలి. అప్పుడే కౌమారదశలో ఉన్న పిల్లలు వింటారు. అంటే వాళ్లకు ఛాయిస్ ఇచ్చినట్లుగా ఉండాలి.

కొన్ని సందర్భాల్లో పిల్లలు తాము ఇతరులంత గొప్పవారం కాదనీ, తన క్లాస్‌మేట్ నాన్నకు పెద్ద కారుందనీ, వాళ్లు మల్టీ కాంప్లెక్సుల్లో సినిమాలే చూస్తారని, రెండు బంగ్లాలున్నాయని, వాళ్లే అదృష్టవంతులనీ అంటుంటారు. అటువంటి సమయంలో తల్లిదండ్రులు వారికి, డబ్బు వల్ల ప్రేమాభిమానాలు దొరకవనీ, ఇతరులతో పోల్చుకోవద్దనీ, ఈనాడు గొప్పవారైన ఒకప్పటి పేదల చరిత్రలు చెప్పాలి. పేపర్లో వచ్చే అటువంటి వారి క్లిప్పింగ్స్ చూపించాలి.

కొన్ని కుటుంబాల్లో ముగ్గురు పిల్లలు, ఒక్కొక్కరూ ఒక్కో విధంగా ప్రవర్తించవచ్చు. ఒకరి పద్ధతికి మరొకరు భిన్నంగా ప్రవర్తించవచ్చు. అంతమాత్రాన తల్లిదండ్రులు బాగున్నవారిని పొగిడి, మిగతావారిని తెగడకూడదు. ఒక తోటలో ఎర్రగులాబీలు, పచ్చగులాబీలు, తెల్లగులాబీలు పూస్తున్నట్లే ఇది కూడా.

పిల్లల్లో కుతూహలం అధికంగా ఉంటుంది. అదేమిటి? ఇదేమిటి? అని పదేపదే అడుగుతుంటారు. బహుశా ఇదే ప్రశ్న అన్ని దేశాల పిల్లలూ అడుగుతారేమో. అందుకే అటువంటి పిల్లలు అడిగినవాటికి ఓపిగ్గా సమాధానం చెప్పాల్సిందే. "నోర్మూయ్, నీకు అనవసరం" లాంటి బెదిరింపు సమాధానాలు వద్దు.

ఈ రోజుల్లో చిన్న క్లాసుల పిల్లలకూ ర్యాంకుల పిచ్చి పట్టింది. అది చదువులో పోటీతత్వంగా తల్లిదండ్రులు భావించి తెగ ఆనందపడిపోతున్నారు. ఈ ర్యాంకుల పిచ్చితో, పోటీపడి మార్కులు సాధించాలన్న తపనతో కంటికి కునుకు లేకుండా పుస్తకాల పనిపడుతున్నారు. చదవడం మంచిదే కానీ పోటీ పిచ్చిలోపడి ఆరోగ్యాన్ని పాడుచేసుకోవాల్సిన అవసరం లేదు. ఆరోగ్యం దెబ్బతింటే అన్నాళ్లు చదివినది వ్యర్థమేగదా? అది తెలుసుకోవాలి. చాలామంది విద్యార్థులు 8వ తరగతి నుంచే పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్నారు. మామూలు చదువుతోపాటు ఐఐటి కోర్సుల ప్రవేశ పరీక్షలకు తల్లిదండ్రుల ఒత్తిడి లేదా ఉపాధ్యాయుల ఒత్తిడి వల్లనో విద్యార్థులు మరింత శ్రమించాల్సి వస్తోంది. ఈ శ్రమను అధిగమించడానికి ఎంతో కష్టపడి చదవాల్సి వస్తోంది. అందుకే చాలామంది 7, 8 తరగతులవారూ ఎక్కువ సమయాన్ని పుస్తకాలతోనే గడపాల్సి వస్తోంది. ఇందులో భాగంగానే రాత్రిళ్లు నిద్రకు కూడా ఫుల్‌స్టాప్ పెడుతున్నారు. దీనివల్ల విద్యార్థుల్లో సామర్థ్యం తగ్గే అవకాశాలున్నాయి. అంతకుముందులా బాగా అర్థమయ్యేలా చదవడం, రాయడం, మంచి మార్కులు సాధించడమన్నది ఈ నైట్‌అవుట్ కారణంగా తగ్గుతుందని పరిశీలకులు అంటున్నారు. స్కూలు పిల్లలు రాత్రిళ్లు ఎక్కువ సమయం మేల్కొని ఉండటం అనారోగ్యమని డాక్టర్లూ చెబుతున్నారు. చదువు ఎంత ముఖ్యమో ఆరోగ్యమూ అంతే ముఖ్యం గనుక ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలంటున్నారు.

అనారోగ్యం తెచ్చుకోవడమే

రాత్రిపూట సమయాన్ని మించి చదివితే ఆరోగ్యం దెబ్బతింటుంది. అంతకంటే ముందు నీరసిస్తారు. ముఖ్యంగా పరీక్షల సమయంలో ఆ విధంగా చదవడం మంచిది కాదు. శరీరానికి అలసట పెంచడమే అవుతుంది. నిద్రలేమితో ఏకాగ్రత దెబ్బతింటుంది. అందుకే రాత్రి పది తర్వాత చదివే అలవాటును మానుకోవాలి. కొత్తగా నైట్ అవుట్ చేయాలనుకున్నవారు వెంటనే ఆ ఆలోచనకు స్వస్తి చెప్పండి. ఉదాహరణకు శేఖర్ అనే విద్యార్థి ఐటిఐ ప్రత్యేక కోర్సు తీసుకుంటూ పరీక్షల ముందు నీరసపడి పరీక్షలు సరిగా రాయలేకపోయాడు. దీనికి కారణం అతను పరీక్షలకు సంసిద్ధమయ్యేందుకు వేసుకున్న ప్రణాళికలో రాత్రిపూట ఎక్కువ సమయం చదవాలని భావించాడు. నిజంగానే చాలారోజులు రాత్రిళ్లు ఎక్కువ సమయం మేల్కొని చదివాడు. కానీ సరిగ్గా పరీక్షల సమయంలో నీరసించి ఉత్సాహం కొరవడి పరీక్షలు అనుకున్నంత బాగా రాయలేకపోయాడు.

సమయాన్ని పాటించాలి

రాత్రిపూట ఎక్కువ సమయం మేల్కొని చదవడం వల్ల మార్కులు, ర్యాంకుల మాట ఎలా ఉన్నా అనారోగ్యానికి గురయ్యే అవకాశాలే ఎక్కువ. అందువల్ల రోజూ క్లాసులకు వెళుతూ పాఠాలు చక్కగా వింటూ చదువుతూ నోట్స్ బాగా ప్రిపేర్ చేసుకుంటే చదవడం, రాయడం, విజయం సాధించడమూ సులభమే. విద్యా సంవత్సరం ప్రారంభంలో నిర్లక్ష్యంగా ఉండేవారే పరీక్షల సమయంలో నైట్ అవుట్ ఆలోచనలు అమలుజేస్తుంటారు. ఇది మంచిది కాదు. అందువల్ల ఏ తరగతి విద్యార్థి అయినాసరే, మనసుకు శరీరానికి కొంత రిలాక్స్ ఇవ్వండి. సాయంత్రం కొద్దిసేపు స్నేహితులతో గడపడమో, ఆడటమో చేయాలి. రాత్రిళ్లు పది వరకూ చదువుకుని తెల్లారుజామున ఐదున్నరకు లేచి చదువుకోవాలి. ఆ సమయంలో ఏకాగ్రతా కుదురుతుంది. ముఖ్యంగా పరీక్షల సమయంలో ఫ్రెష్‌గానూ తయారవుతారు. ఉన్నత స్థాయికి చేరుకున్న చాలామంది ఇదే పద్ధతిని పాటించారు.

చదువుతోపాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీను. అందువల్ల అనారోగ్యానికి దారితీసే పద్ధతులేవీ అనుసరించొద్దు.



అజేయ కుమార్ బాబు
లెక్చరర్, DIET, కర్నూలు

మన బోధనాభ్యసన ప్రక్రియలో విద్యార్థియే ప్రధాన బిందువు. ఇందులో మనం కల్పించే ప్రతి కృత్యమూ శిశు కేంద్రితంగా ఉండాలి. అభ్యసన సూత్రాల ఆధారితమైన బోధనాభ్యాస కృత్యాలు మాత్రమే పిల్లల్లో అభ్యసనాన్ని వేగవంతం చేస్తాయి. అతి త్వరగా అనుకున్న అభివృద్ధిని విద్యార్థిలో గమనించగలుగుతాం. ముఖ్యంగా అభ్యసన ప్రక్రియలో విద్యార్థి పాల్గొన్నప్పుడు బాగా నేర్చుకోగలడు. నేర్చుకున్న దాన్ని చక్కగా అవగాహన చేసుకోగలడు. ఆడుతూ, పాడుతూ స్వేచ్ఛగా గడపాలని పిల్లలు అనుకుంటారు. ఇందుకు భిన్నంగా నేర్చుకోవడానికి ఇష్టపడడు. నేర్చుకున్నా అది తాత్కాలికమే.

స్వేచ్ఛా వాతావరణంలో పిల్లలు వారికి తెలియకుండానే చాలా విషయాలను నేర్చుకుంటారు. అందుకు అభ్యసనం సహజంగా ఉండాలని విద్యావేత్తలు సూచిస్తారు. ఇలాంటి వాతావరణంలో పిల్లల్లోని అంతర్గత శక్తులు వికసిస్తాయి. ఊహించడం, ప్రశ్నించడం, అంచనావేయడం, వర్గీకరించడం, పరిశీలించడం, ప్రయోగాలు చేయడం ద్వారా మరెన్నో విషయాలను నేర్చుకోగలడు. ముఖ్యంగా గణిత అంశాలు ప్రాథమిక తరగతులలో నేర్పడం మరింత సహజంగా ఉన్నప్పుడు మాత్రమే అది తేలికవుతుంది. పిల్లలు తమంతట తాముగా క్రమరీతిలో అభ్యసించాల్సి ఉంటుంది. అయితే అవి వారి ఆకాంక్షలు, అవసరాలను నెరవేర్చేలా ఉండాలి.

- సంప్రదాయ పద్ధతికి భిన్నంగా, దిద్దడం, లెక్కించడం, వరుస క్రమాన్ని పాటించడం, సోపాన క్రమాలు, నిబంధనలతో కూడిన గణత అభ్యసనం, అభ్యసన ప్రక్రియను మరింత క్లిష్టతరం చేస్తుంది. ప్రాథమిక స్థాయిలో అంకెలు, సంఖ్యలు, పరిచయం అనేది ఎంత సహజంగా ఉంటే గణిత అభ్యసన అంతా సజావుగా సాగుతుంది. ముఖ్యంగా గణిత స్వభావాన్ని దృష్టిలో ఉంచుకోవడం అవసరం.
- గణిత అంశాలు వరుస క్రమాన్ని కలిగి ఉండటం, ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉండటం, ముఖ్యంగా సంఖ్యామానం, సంజ్ఞామానం అవగాహన ద్వారా కూడిన (సంకలనం), తీసివేత (వ్యవకలనం), గుణకారం (పునరావృత సంకలనం), భాగహారం (పునరావృత వ్యవకలనం) పరిచయం సాధ్యపడుతుంది.
- గణితం అమూర్త భావనలు, అంకెలు, సంఖ్యలు, అమూర్త భావన. వీటిని వస్తుసముదాయాలతో, మూర్త అంశాలుగా అవగాహన కల్పించాల్సి ఉంటుంది.
- గణితం తార్కిక అంశం. తార్కికంగా ఆలోచిస్తూ అవగాహన చేసుకోవాలి. అమూర్తమైన ఆలోచనలకు అంతర్గత శక్తులను వినియోగించడంలో శిక్షణ ఇవ్వడం అవసరం.
- గణితం సంకేతాలతో కూడిన సంజ్ఞానాత్మక భాష. గణిత సూత్రాలు సంకేతాలతో కూడినది. గుర్తించడం, అవగాహన చేసుకోవడం, అవసరాన్ని బట్టి వాటిని వినియోగించుకునే నైపుణ్యాలు అవసరం.
- గణితం కచ్చితత్వాన్ని కలిగి ఉంటుంది. కచ్చితమైన ఫలితాలను సాధించడం, పరిస్థితులను బట్టి మారే స్వభావం లేనిది. చాలా విషయాలను గణిత అంశాలుగా మార్చి పరిష్కరించడంలో సాధ్యపడుతుంది.
- గణితంలో ఫలితాలను సరిచూసే వీలుంది. భిన్న ప్రక్రియలతో సరిచూడటం ద్వారా కచ్చితత్వాన్ని ప్రమాణీకరించవచ్చు. సరిచూసే సౌలభ్యం కలదు.



పిల్లలు సహజంగా గృహ వాతావరణంలో తమకు తెలియకుండానే చాలా గణిత భావాలను నేర్చుకొని ఉంటారు. చిన్నవి పెద్దవి, ముందు - వెనక, పొట్టి - పొడవు, ఎక్కువ - తక్కువ, దూరం - దగ్గర, ఎత్తు - లోతు, పైన - కింద, లోపల - బయట మొదలైనవి తెలిసిన విషయాలే. వీటికి తరగతిలో కృత్యాల ద్వారా అభ్యసింపజేయడం తేలికే. ప్రాథమిక తరగతిలో సంఖ్యామానం(వస్తువుల సంఖ్యలను చెప్పడం లేదా రాయడం), సంజ్ఞామానం(గుర్తులలో చెప్పడం, రాయడం) ముఖ్యాంశాలు.

సంప్రదాయ పద్ధతుల్లో వరస క్రమాన్ని పాటిస్తూ అంకెలను (0,1,2,3,4,5,...). వీనిలో ఏర్పడే సంఖ్యలు (10,11,12...)ఇలా నేర్పే క్రమం పిల్లల్లో విసుగును పుట్టిస్తుంది. 100 వరకు నేర్చుకున్న విద్యార్థిని 101, 102 అంటూ మరికొన్ని సంఖ్యలు, అలా వందల్లో, వేలల్లో దిద్దబెట్టడం, నేర్పించడం వల్ల ఇలా ఎన్ని నేర్చుకున్నా వీనికి అంతం లేదని, బోలెడు సంఖ్యలు పుట్టుకొస్తూ ఉంటాయనే భావనతో గణితంపై అనాసక్తి మొదలవుతుంది. సంఖ్యలను వేయండని పురమాయించే ప్రక్రియ పిల్లల్లో యాంత్రికతకు. అయిష్టతకు దారితీయవచ్చు. దాదాపు 1000 సంఖ్యలను రాయడానికి పలక రెండువైపులా కుదిస్తూ రాసే విధానం ముచ్చటగా ఉండవచ్చు. నిజానికి ఒక పట్టికలో ఈ సంఖ్యలను ఇమడ్చ గలిగితే ఎలా ఉంటుంది? మనం మునుపు చెప్పుకున్నట్లు గణిత స్వభావానికి అనుగుణంగా వరసక్రమాన్ని పాటించడం, తార్కికంగా ఆలోచింపజేయిస్తూ (స్థాన విలువల అవగాహన) క్రమంగా అమూర్త ఆలోచనలకు పునాది వేయవచ్చు. అందుకు ఈ కింద పట్టిక సహకరించగలదు.





101	111	121	131	141	151	161	171	181	191
102	112	122	132	142	152	162	172	182	192
102	113	123	133	143	153	163	173	183	193
104	114	124	134	144	154	4	4	4	4
105	115	125	135	5	5	5	5	5	5
6	16	26	6	6	6	6	6	6	6
7	17	7	7	7	7	7	7	7	7
8	18	8	8	8	8	8	8	8	8
9	9	9	9	9	9	9	9	9	9
0	0	0	0	0	0	0	0	0	0

మొదటి దశ : విద్యార్థికి '0' మొదలు ' 9' వరకు గల 10 అంకెలను నేర్పడం తేలిక. వీటి ద్వారానే మరెన్నో సంఖ్యలను తయారు చేయడం. ఇవే పునరావృతం అవుతాయనే విషయాన్ని సగటు విద్యార్థి కూడా గ్రహించగలడు. అందుకు పట్టికలో 10 అంకెలను నింపడం. ఈ కృత్యాన్ని పిల్లలు చాలా సరదాగా నింపగలరు. క్రియల ద్వారానే అభ్యసనాన్ని సులభతరం చేయగలం.

రెండోదశ : రెండంకెలుగల సంఖ్యలను నేర్పడం. ఇందుకు రెండో గడిలోని నిలువు వరుస అంకెలకు 1ని జతచేయడం. మూడో నిలువు వరుసలోని అంకెలకు 2ని, నాలుగో నిలువ వరుసలోని అంకెలకు 3ని జతచేయడం.. అలా తరువాత వరుసల్లో 4,5,6,7,8,9 జతపరచడం ద్వారా రెండంకెలు గల(89) సంఖ్యలను తయారు చేయవచ్చు. చివరి గడిలో '0'కు 10ని జత చేసి 100గా పరిచయం చేయడం. క్రమమైన అభ్యసనం ద్వారా 100 వరకు సంఖ్యలను తయారు చేయడం, వరుస క్రమాన్ని పాటించడం, ముందు - వెనక, పెద్దవి - చిన్నది.. అలాగే అడ్డువరుసలలో ఉదాహరణకు 1, 11, 21, 31, 41, 51, 61, 71, 81, 91 ఇలా సంఖ్యల్ని పరిచయం అభ్యసింపజేయడం తేలిక.

మూడో దశ : మూడంకెల గల సంఖ్యలను నేర్పడం : పై పట్టికనే తిరిగి వినియోగిస్తూ (1 నుంచి 100 వరకు గల పట్టిక) వందల సంఖ్యలు అనగా మూడంకెలు గల సంఖ్యలనే నేర్పవచ్చు. మొదటి పర్యాయం అన్నీ రెండంకెలు గల సంఖ్యకు ముందు 1ని చేర్చి, ఒక వందతో కూడిన సంఖ్యలను తయారుచేయవచ్చు. (చివరి వరుసలో చివరిగా 10ని చేర్చడం వల్ల 100, మొదటి వరుసలో 1,2,3,4,5,6,7,8,9లకు 10ని జతచేయడం వల్ల 101,102,103, 104.... 109) తదుపరి 11 చేర్చి 111,112,113...గా పరిచయం చేయడం). ఇలా ఒకట్ల స్థానంలో రెండును ఉంచడం వల్ల 201 నుంచి 299, 3ను చేర్చడం వల్ల 301 నుంచి 399... ఇలా 999 వరకు సంఖ్యలను నేర్పడం సాధ్యపడుతుంది. చివరి గడిలో 100,200, 300....1000 మార్పులను గమనింపజేయడం వల్ల 1000 సంఖ్యలను నేర్పడం సాధ్యపడుతుంది.

ఈ విధానం వల్ల మొత్తం సంఖ్యలను ఒకే పట్టికలో వరుస క్రమంలో కూర్చడం తేలిక. అలాగే వరుస క్రమాన్ని పాటింపజేస్తూ విలువలను అలాగే పెద్దవి(225కు 5 ఎక్కువగాగల సంఖ్య కోసం 225 నుంచి 5 అంకెలను ముందుకు లెక్కిస్తూ 230గా), చిన్నది(225కు 5 తక్కువగా గల సంఖ్య కోసం 215 నుంచి వెనుకకు 5 అంకెలు లెక్కిస్తూ 220గా) నేర్పవచ్చు. అవసరాన్ని బట్టి పదుల తేడా గల సంఖ్యలు ఇలా భిన్నమైన అంశాలను నేర్పడం తేలికవుతుంది. తక్కువ సమయంలో గుర్తించి సంఖ్యలను తయారు చేయడానికి ఉత్సాహాన్ని చూపుతారు. సగటు విద్యార్థులు కాస్త సమయం తీసుకున్నా చొరవగా సంఖ్యలను పట్టికలో తయారు చేయడానికి ఉత్సాహాన్ని చూపుతారు. ఇక వెనకబడిన విద్యార్థులు ప్రయత్నపూర్వకంగా మరికొన్ని ప్రయత్నాల ద్వారా నేర్చుకోగలరు. సంప్రదాయకమైన వరుస క్రమంలో అభ్యసన కంటే, ఈ పట్టిక విధానం అన్ని స్థాయిల అభ్యాసకులకూ ప్రయోజనకరం.

బోధన సామగ్రి

నల్లబల్లపై ఈ పట్టికను నీటితో తడిపిన చాక్‌తో వేసి ప్రతి నిలువు వరుసలోనూ 1,2,3,4,5,6,7,8,9,0 అంకెలను తడిపిన చాక్‌తో వేయడం. తదుపరి పిల్లలను పిలిచి వాటి ముందు 1,2,3,4,5,6,7,8,9 అంకెలను ఒక్కో నిలువు వరుసలో నింపుతూ 1 నుంచి 100 సంఖ్యలను అడగవచ్చు. పూర్తయిన తరువాత వారిని అభినందిస్తూ వాటిని చెరిపి (తడవని చాక్‌తో రాసినవి తుడుపుకు గురవుతాయి, తడిపి రాసిన అంకెలు అలానే ఉంటాయి) ఇలా మరికొందరికి అవకాశం ఇవ్వవచ్చు. ఈ కృత్యం సమూహం మధ్య(పిల్లల సమక్షంలో) జరగడం వల్ల అనుకరణ ద్వారా నేర్చుకునే అవకాశం కలదు. అలాగే పిల్లల్లో పోటీ స్వభావం వల్ల, పట్టుదలతో ప్రక్రియలోని కీలకాంశాన్ని (తార్కికతను) అర్థం చేసుకొని అభ్యసించడం తేలికవుతుంది.

వీలైతే ఈ పట్టికను పిల్లలకు అందేలా అందుబాటులో బ్లాక్ పెయింటెడ్ బోర్డుపై, వైట్ పెయింట్‌తో పట్టిక వేసి, అంకెలను వైట్ పెయింట్లతో రాయించగలిగితే.. ఇక మిగిలిన పదుల, వందల స్థానాలను విద్యార్థులే నింపడం, తుడవడం, మరొకరితో రాయించడం, తప్పులను సరిదిద్దడం, ఇలా స్వీయ అభ్యసనాన్ని ప్రోత్సహించగలమేమో ప్రయత్నించండి. దీని కొనసాగించగలిగితే 100ను చేర్చి 1001, 110ని చేర్చుతూ 1101 నుంచి 1200 ఇలా విద్యార్థి తరగతి స్థాయిని బట్టి సంఖ్యలను సమకూర్చగలరేమో ప్రయత్నించండి. (గమనిక : పట్టికలో స్థాన విలువలను అంకెలను చేర్చడానికి తగిన స్థలాన్ని ఉంచాలి). మార్కెట్లో లభించే గళ్ల నోట్ పుస్తకం కూడా సంఖ్యలనే నేర్పడానికి పై ప్రక్రియ వల్లే కొనసాగించడానికి సహాయపడగలదు.

ఆసక్తి కలిగించేలా..

ఆలోచింపజేసేవిగా..

అందరూ పాల్గొనేలా..

ప్రయోజనం కలదిగా..

విద్యార్థి స్థాయికి అనువైనదిగా...

కల్పించే కృత్యాలు అనుభవంతో కూడిన అభ్యసనాలు అందించగలవనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.



దేశ విద్యా విధానంలో పెద్ద ఎత్తున మార్పులు, చేర్పులు జరుగుతున్నాయి. ఇదెంతో అవసరం. ఈ మార్పులు, సంస్కరణల గురించి చాలా గొప్పగా చెప్పుకోవడం, ప్రచారం చేసుకోవడం బాగానే ఉంది. కానీ గతంలో ఎన్నడూ లేనివిధంగా దారితప్పుతున్నామన్నదీ గ్రహించాలి.

అంతర్జాతీయస్థాయిలో విద్యాప్రమాణాలు పెంచాలని ఐక్యరాజ్యసమితి ఈ శతాబ్దికి కీలక లక్ష్యాల్లో పేర్కొనడంతో మనవాళ్ళు ఒక్కసారిగా తేరుకొని లోటుపాట్లు అధిగమించేందుకు సిద్ధపడ్డారు. ఊహాతీతంగా 2009 ప్రాథమిక, ఉన్నత విద్యారంగంలో భారీ సంస్కరణలు చేపట్టే సంవత్సరంగా మారింది. అయితే ఒక్కసారి నిలకడగా ఏం మార్పులు జరిగాయి, అంత ఆవశ్యకత ఏమిటన్నది పరిశీలించాలి. మనం సంప్రదాయ విద్యావిధానం నుంచీ ఇప్పుడు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న సరికొత్త విద్యావిధానంలోకి వెళుతున్నాం. ఊహించని సంస్కరణలతో విద్యార్థులు అయోమయంలో పడతారన్నది మాత్రం మర్చిపోయాం. చాలాకాలం నుంచీ ఉన్న మూసవిధానం నుంచీ వాస్తవ దృక్కోణంలో బోధనా విధానానికి

ఒక్కసారిగా మార్పుచెందడమన్నది కేవలం మూల్యాంకణ విధానం మార్చడంతోనే జరగదు. అంతకంటే లోతైన విధానాల్లో మార్పునే డిమాండ్ చేస్తున్నాయి. సిలబస్, కరిక్యూలమ్, తరగతుల నిర్వహణ, జ్ఞానాన్ని రాబట్టడం.. అన్నింటా మార్పులు రావాలి.

గ్రేడింగ్ విధానాన్ని తీసుకురావడంలో మనం అభివృద్ధి చెందిన దేశాలను అనుకరించవచ్చు కానీ గ్రేడింగ్ విధానమనేది విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి ఆధారపడే సిలబస్, బోధనా విధానంతోనే ముడిపడిందన్నది పట్టించుకోవడం లేదు. విద్యార్థి తాను చదివే సబ్జెక్టుతో సంబంధం ఏర్పరిచే విధానాన్ని రూపొందించనంతవరకూ మన ప్రయత్నాల్లో దారి తప్పుతున్నట్టే.

దేశంలో 14 ఏళ్ల వయసు వరకూ పిల్లలందరికీ ఉచిత, నిర్బంధ విద్యను అమలుచేయాలన్న ఆశయం మంచిదే. కానీ దాన్ని అమలుజేయడానికి తగినంత నిధులు ప్రభుత్వం వద్ద లేవు. మధ్యాహ్న భోజన పథకం గ్రామీణ పాఠశాలల్లో తప్పకుండా కొనసాగించేందుకు హామీలిచ్చారు. కానీ అందుకు మద్దతు అంతంతమాత్రంగానే ఉంది. పౌష్టికాహార లోపం, ఆహార కలుషితం, అధికారుల నియంత్రణాలోపం ఇలా ఎన్నో లోపాల గురించి దాదాపు ప్రతిరోజూ వార్తలు వింటూనే ఉన్నాం.



వృత్తి విద్యా కోర్సుల శిక్షణా కేంద్రాల్లోనూ ఎన్నో సమస్యలు ఉంటున్నాయి. కొన్నింటికి నిధుల కొరత, కొన్నింటిలో వస్తువుల లోటుపాట్లు, గ్రామీణ ప్రాంతాల్లో కొన్నిచోట్ల ఆ కేంద్రాలకు ఇచ్చిన భూమిపై కోర్టు కేసులు ఉండడంతో అసలు అక్కడ సంస్థలే ప్రారంభానికే నోచుకోలేదు. దీనికి కారణం చేపట్టిన ప్రాజెక్టులను అమలుజేయడంలో ఆసక్తి కొరవడటం, సామర్థ్యాన్ని ప్రదర్శించడానికి ఇష్టంలేకపోవడం.

ఈ సమస్యల్ని పరిష్కరించలేక కాదు.. అది సుసాధ్యమే అయినా పరిస్థితులు ఇబ్బందిపెడుతూనే ఉన్నాయి. అసలు దేశంలో సమస్యల పరిష్కారానికి చేపడుతున్న ప్రయత్నాలన్నీ ఎందుకు వృథా అవుతున్నాయి? పరిష్కరించే సత్తా లేకనా? భవిష్యత్ దృష్టి లేకనా? ఈ ఆలోచనే ఆశ్చర్యపరుస్తుంది. విదేశీ వర్సిటీలకు మన దేశంలో ద్వారాలు తెరిచే వీలుకల్పించే విదేశీ విద్యాబిల్లుపై ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఈ విషయంలోనూ ప్రభుత్వం ఏదో తెలివిగల నిర్ణయం తీసుకుందనే అంటున్నారు కానీ, కొన్ని కీలకమైన మౌలికాంశాలను దాటవేస్తున్నారనే అనాలి. విదేశీ వర్సిటీల క్యాంపస్‌లో తీసుకునే విదేశీ విద్యార్థుల సంఖ్యకు సీలింగ్ పేర్కొనలేదు. విదేశీ విద్యార్థులు తక్కువ ఖర్చుతో విద్య నేర్చుకునేందుకు వీలయ్యేందుకు ఒకవంక తలుపులు తెరిచిన ప్రభుత్వం, మన విద్యార్థులకు మాత్రం చదువు వ్యయం భారం చేస్తోంది. మన విద్యార్థులకు కేటాయించే సీట్ల సంఖ్య స్పష్టంచేయకుంటే అడ్మిషన్లు మరింత దుర్లభమవుతాయి.

ఇటువంటి అత్యంత కీలకాంశాలను పెద్ద ఎత్తున చర్చిస్తూనే, వాటి అమలు గురించి మనస్ఫూర్తిగా నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ వాస్తవంగా అమలుకొచ్చేసరికి తొలిదశలోనూ ఎక్కడో లోపం జరుగుతూనే ఉంది. విద్యారంగంలో ఎంతో మార్పులు తేవాలని తెలుసు. కానీ అది ఎలా తీసుకురావాలి, మార్పు తేవడానికి ఉపకరించే మాధ్యమంలోనా లేక మార్పును ఏవిధంగా అంగీకరించాలన్న అంశంలోనా అనేవి మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారాయి. మనకి మంచి కాలేజీలున్నాయి, మంచి మౌలికసదుపాయాలున్నాయి, ఉన్నత విద్యా రంగంలో పరిశోధనా వసతులూ ఉన్నాయి. కానీ అవి పరిమితంగా ఉన్నాయి. మన పాఠశాలలు ఉత్పత్తి చేస్తున్న విద్యార్థుల సంఖ్యకు ఆ వసతులు భవిష్యత్తులో సరిపడవనే అనాలి.

పాఠశాలలో, ఆ తర్వాత కాలేజీలోనూ చదువుతున్నంతకాలం తాము నేర్చుకున్నది ఉపయోగపడుతుందని భావించకపోతే ఆ విద్యార్థి పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించండి. అలాగే విద్యార్థి దశ తర్వాత మంచి ఉద్యోగం పొందలేకపోవచ్చు. ఎంతో కృషిచేసి, మంచి గ్రేడ్స్ సంపాదించినప్పటికీ మంచి కాలేజీలో సీటు రాలేకపోయినా, ఆ తర్వాత మరింత మంచి ఉద్యోగం సంపాదించుకోలేకపోయినా అలాంటివారి దృష్టిలో విద్యా విధానానికి ఏమాత్రం ప్రాధాన్యత ఉంటుందో ఊహించండి.

ప్రస్తుత విద్యారంగ సంస్కరణలు మరింత ఆందోళన పరుస్తున్నాయి. ఎన్ని సంస్కరణలు, మార్పులు చేపడుతున్నప్పటికీ ఉన్నత పాఠశాలల్లో మౌలిక వసతుల లోటు మాత్రం భర్తీ చేయలేకపోతున్నాం. వర్సిటీల భూ సమస్యలూ పరిష్కరించుకోలేకపోతున్నాం.

ఫీజుల రూపంలో విద్యారంగంలోకి ఎంతో సేకరిస్తున్నప్పటికీ, ప్రభుత్వ భూములు ఎంతో ఖాళీగా ఉన్నప్పటికీ, విద్యారంగంలో అనేక విభాగాల్లో మార్పులు తేవాల్సి ఉన్నప్పటికీ, ముందడుగు వేయడానికి మౌలిక పొరపాట్లను సరిదిద్దుకోవాల్సి ఉంది. అవి చేపట్టకుంటే మరింత దారితప్పే ప్రమాదముంది. ఆ తప్పిదాలను అధిగమించకుంటే ఎప్పటికీ మన కృషి వ్యర్థమవుతూనే ఉంటుంది.

[illegible]



విద్య ప్రాథమిక హక్కు

భారత రాజ్యాంగం అమల్లోకొచ్చిన పదేళ్లలో 14 ఏళ్లలోపు పిల్లలందరికీ ఉచిత, నిర్బంధ విద్యను అమలుచేయాలనుకున్నారు. కానీ అది సాకారం చేయడానికి అవసరమైన చట్టసవరణకు వీలైన బిల్లును చట్టసభలో ప్రవేశపెట్టడానికి 45 ఏళ్లు పట్టింది. సుప్రీంకోర్టు తీర్పుతో అందుకు సంబంధించిన బిల్లును ప్రభుత్వం రూపొందించింది. కేంద్రంలో పలు ప్రభుత్వాలు రాజ్యాంగ సవరణ అవసరాన్ని ప్రశ్నించడంతో 2002లో సవరణ చేపట్టారు. అయితే నిర్బంధం అనే పదం జోడించడం వల్ల పేద కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులను ఇబ్బందిపెట్టడమవుతుందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కారణంగానే పార్లమెంటులో ఆ అంశంపై చర్చ జరిగినప్పుడు రాష్ట్రాలు నిర్బంధ విద్యను అమలుచేయడంలో న్యాయబద్ధంగా వ్యవహరించాలన్న సవరణ అవసరమైంది.

సవరించిన ఆర్టికల్ 21(ఎ) ఇలా పేర్కొంది

"రాష్ట్రాల్లో 6 నుంచీ 14 ఏళ్ల వయసు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందించడంలో ఆయా రాష్ట్రాల న్యాయపరిధి నిర్ణయం మేరకు అమలుచేయవచ్చు."

ఉచిత, నిర్బంధ విద్యాహక్కును సక్రమమైన న్యాయబద్ధతతో అమలుజేయడానికి కేంద్ర న్యాయనిబంధన అనేది ప్రస్తుతం లేదు. సుమారు 19 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలకు నిర్బంధ విద్యా చట్టాలు ఉండగా, వీటిని చాలాచోట్ల అమలుజేయడంలేదు. నిర్బంధ అమలు మాటకొస్తే ఈ చట్టాలు పిల్లల్ని తప్పకుండా బడికి వెళ్లేట్టు చేయాలన్నది తల్లిదండ్రుల బాధ్యతగా చేయడమేగాకుండా, రాజ్యాంగం 86వ సవరణ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలపైనా బాధ్యత పెట్టింది.

విద్యాహక్కును ఇదమిద్దంగా వివరించే చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ లేని కారణంగా, దేశంలో పిల్లలు తమ హక్కు విషయంలో 1960ల్లో తమ అమ్మమ్మలు, నాయనమ్మల్లా మోసపోవడం కొనసాగుతోంది. ఇప్పటికీ ప్రభుత్వం పలుస్థాయిల్లో నాణ్యమైన విద్యను సృష్టికరించలేకపోతున్నది. 'మేం చేయగలిగేదింతే' అనడం తప్ప 'ఏం చేయగలం' అనేది చేపట్టడం లేదు.

ఎన్‌సిఎంపి హామీ – విద్య జిడిపిలో 6 శాతం

దేశంలో దశాబ్దాలుగా అత్యంత కీలకంగా మారిన మరో అంశం విద్యారంగంపై చేస్తున్న వ్యయం. ఇటీవల జిడిపిలో 6 శాతం వ్యయం చేస్తున్నామని అంటున్నారుగానీ, అసలు విద్యారంగంపై చేస్తున్న వ్యయం పెంచాలన్నది 1960 దశకం ద్వితీయార్థం నుంచీ అంటూనే ఉన్నారు. ప్రతీ చర్చలోనూ జిడిపిలో 6 శాతం పెంచాలన్నది ప్రతిపాదిస్తూనే వచ్చారు. ఇప్పుడు ఎన్‌సిఎంపి కూడా ఎలాంటి నిబంధనలకు తావీయకుండా 6 శాతం పెంచాలని, అదీ విడతలవారీగా అమలుచేయాలని పేర్కొంది. అయితే గత 18 మాసాల్లో సర్వశిక్ష అభియాన్, మధ్యాహ్న భోజన పథకం, ఐసిడిఎస్‌లకు కేటాయింపులు, వ్యయం భారీగా పెంచారు. విద్యారంగంపై కేంద్రం భారీ వ్యయం చేపడుతున్నప్పటికీ, రాష్ట్రాల్లో తగ్గుముఖం పట్టిందని ఆర్‌బిఐ పేర్కొంది. 2004–05లో విద్యారంగంపై చేసిన మొత్తం వ్యయం జిడిపిలో 3.52 శాతం(రూ.

99,997 కోట్లు) కాగా, ప్రాథమిక విద్యపై జీడిపిలో 1.78 శాతం అంటే రూ. 50,518 కోట్లు అయింది. మొత్తం విద్యారంగంపై జీడిపిలో 6 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికి, ఎలా వ్యయం చేపడతాయన్న విధి విధానాలను స్పష్టం చేయకుంటే విద్యారంగానికి సంబంధించి ప్రణాళిక రూపొందించడం కష్టతరమవుతుంది.

విద్య అనేది నిరంతర ప్రక్రియ అని అందరికీ తెలిసిందే. పిల్లలకు తల్లిదండ్రుల సంరక్షణతో ప్రారంభమై బాల్యంలో ఆ తర్వాత ప్రాథమిక, సెకండరీ స్థాయిలు దాటి అలా కొనసాగుతుంటుంది. అందువల్ల 10 శాతం అభివృద్ధి రేటును లక్ష్యంగా పెట్టుకుంటే, జాతీయస్థాయిలోని ప్రణాళిక దేశంలోని పిల్లలు, యువతకు భవిష్యత్తులో ఎదురయ్యే అవకాశాలు అందుకోవడానికి అడ్డుండదు, అలాగే కాలక్రమంలో కొత్త అవకాశాలు కల్పించుకోను వీలుంటుంది.

కాలక్రమంలో తప్పకుండా మరింత మెరుగైన, విస్తృతమైన విద్యకు డిమాండ్ పెరుగుతుంది. 1950లో రాజ్యాంగాన్ని రూపొందించినవారు దేశంలో నిర్బంధ విద్యకు 14 ఏళ్ల వయసును పరిమితిగా పేర్కొనడంలో అప్పటి విద్యా విధానం ఆధారం కావచ్చు. అప్పట్లో మెట్రిక్యులేషన్ అత్యవసరంగా భావించేవారు కాదు. కానీ ఇప్పుడు 55 ఏళ్ల తర్వాత 8 నుంచీ 10 శాతం అభివృద్ధి సాధించాలని అనుకుంటున్నప్పుడు కేవలం 8వ తరగతి వరకూ మౌలిక, కనీస నాణ్యమైన విద్యనందించే మార్గాలు రూపొందించుకోను ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. సామాజిక సమానత్వం, న్యాయం దృష్టితోగానీ, ఆర్థిక నియంత్రణను చేపట్టగల శిక్షకులను తయారుచేసుకోవాలన్న దృష్టితోగానీ

యూనివర్సల్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌ను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతకుమించి 14 నుంచీ 18 ఏళ్ల వయసు వారికి సెకండరీ, వృత్తి, ఇతర నైపుణ్యతలకు సంబంధించిన విద్యనందించే నమ్మకం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎక్కువమంది పిల్లలకు సెకండరీ స్థాయికి మించిన విద్యను అందుబాటులోకి తేవడమనేది సర్వశిక్ష అభియాన్‌తో తలెత్తిన ఆకాంక్షలు, లక్ష్యాలు, డిమాండ్ల విజయంతో పెరిగిన డిమాండ్‌ను సంతృప్తిపరచడంపై ఆధారపడింది. సెకండరీ విద్యలో భాగంగా ఉండాల్సిన వృత్తి, నిపుణత శిక్షణా రంగం మారుతున్న ప్రస్తుత మార్కెట్ డిమాండ్లకు అనుకూలంగా సిద్ధపడలేదు. పైగా పలు అధికారుల మధ్య ముక్కలైంది. ఉన్నత సెకండరీ, వృత్తి విద్యాస్థాయిలో సవాళ్లను ఎదుర్కొనడానికి యువత సిద్ధపడుతున్నప్పటికీ, విద్య మాత్రం ఎలాంటి సవాళ్ళూ లేని, వాస్తవం నుంచీ బయటపడటం లేదు. కొన్ని విద్యాసంస్థలను మినహాయిస్తే చాలామటుకు అది ఆర్ట్స్, సైన్స్ లేదా ఇంజనీరింగ్ కావచ్చు..

విద్యాకోణంలో మరో వంక పసిపిల్లల చదువు ముఖ్యంగా ప్రాథమిక విద్యలో నాణ్యత పాటించడమన్నది కీలకంగా ఉంది. ప్రస్తుతం ఎన్‌సిఎంపి హామీల్లో కీలకంగా ఉన్న యూనివర్సల్ ఐసిడిఎస్ కార్యక్రమం ప్రాథమిక విద్య అంశాన్ని చేపడుతుందని భావిస్తున్నప్పటికీ, ఈ అంశంలో చాలా క్షీణదశలో ఉంది. దీన్ని బలోపేతం చేయాల్సి ఉంది.

ఇరవయ్యేళ్ళ తర్వాత జాతీయ విద్యావిధానాన్ని పున:పరిశీలించాల్సిన అవసరముంది. 11వ పంచవర్ష ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, ముఖ్యంగా విపరీత ఆర్ధికాభివృద్ధి, ఉత్పత్తి; వ్యవసాయం, వాణిజ్యసేవ, ఆరోగ్యం విద్యారంగంలో పెను సవాళ్ల నేపథ్యంలో విద్యారంగానికి సంబంధించిన పలు అంశాలను చర్చించాల్సి ఉంది. గ్లోబల్ ఎకానమీలో కీలకపాత్ర వహిస్తున్నందువల్ల విద్యారంగాన్ని భవిష్యత్ దృష్టితో చేపట్టాల్సి ఉంది. ఈ కోణంలో ఎన్‌ఎసి నాలెడ్జ్ కమిషన్, కేంద్రంలో పలు శాఖలతో కలిసి సమీప భవిష్యత్తులో కార్యక్రమాలు చేపట్టనుంది. ఇందుకు వెంటనే చేపట్టాల్సిన కొన్ని కీలక సూచనలు ఇలా ఉన్నాయి..

1. 2006-07 బడ్జెట్ నుంచి ప్రారంభిక్ శిక్షాకోశ్‌ను నిధుల కేటాయింపులో మానవవనరుల శాఖ ప్రత్యేకంగా చూపడం, ఇతర బడ్జెట్ నిధుల నుంచీ కేటాయింపులను, సర్వశిక్ష అభియాన్, ఎండిఎం, ఇతర పథకాలకు పిఎస్‌కె నుంచీ కేటాయింపులను వేరుగా చూపాలని సూచిస్తున్నది. కోశ్ ఓపెనింగ్ బ్యాలెన్స్ మొత్తం విద్యాసెస్‌గా ఉండాలి. సెస్‌ను విధించినప్పటి నుంచీ కోశ్ ఏర్పాటు తేదీ వరకూ సేకరించినది పేర్కొనాలి. విద్యాశాఖ ఇతర బడ్జెట్ వనరులు అయిపోయినప్పుడు ఈ బ్యాలెన్స్‌ను ఉపయోగించాలి. ప్రాజెక్టుకు కేటాయించిన నిధులు, ఇతర బడ్జెట్ నిధులకు మధ్య అవసరానికి తగిన వార్షిక కేటాయింపులు అందించడానికి క్యాబినెట్ అంగీకరించింది. అయితే అందుకు ప్రాథమిక విద్యారంగం నిధుల సద్వినియోగం పట్ల హామీనివ్వాలని పేర్కొంది. విద్యాసెస్ ఏర్పాటైనందువల్ల ప్రారంభిక్ శిక్షాకోశ్ బడ్జెట్ కేటాయింపులకు మించి అదనంగా సేకరించిన నిధుల విషయంలో స్పష్టత ఉండాలి. ప్రారంభిక్ శిక్షాకోశ్ నిధుల వినియోగంలో అధికారుల జాప్యాలు, ఇతర మంత్రిత్వ శాఖల అడ్డంకులు లేకుండా నియంత్రణను ఎంహెచ్ఆర్‌డి(ఇఇ అండ్ ఎల్‌శాఖ)కు అప్పగించాలి.

2. సర్వశిక్ష అభియాన్ 2006-07 విద్యా సంవత్సరం నుంచీ విద్యారంగ అంచనా లక్ష్యాలను, ముఖ్యంగా జిల్లా, మున్సిపల్, రాష్ట్ర ప్రభుత్వాలు తర్వాత సంవత్సరాల్లో సాధించాల్సిన ఎన్‌రోల్‌మెంట్, రిటెన్షన్ లక్ష్యాలను స్పష్టం చేయాలి.

3. పాఠశాలల్లో ప్రతి విద్యార్థిపైనా వ్యయం, అలాగే పలు రకాల విద్యామద్దతు, యాజమాన్య సంబంధిత వ్యయాలకు తగ్గట్టుగా అంచనాలకు వీలైన నాణ్యతాపరమైన లక్ష్యాలకనుగుణంగా విద్యా రంగంలో పెర్ఫార్మెన్స్ అంచనా మరింత పెరగాలి. విద్యపై చేపట్టే వ్యయం గురించి పటిష్టమైన విశ్లేషణ చేపట్టాల్సిన అవసరముంది. దీన్ని ప్రణాళికా కమిషన్ చేపట్టవచ్చు. ప్రస్తుతం విద్యారంగంలో ఏ విభాగానికి ఎంతెంత కేటాయించారన్న వివరాలు సంపూర్ణంగా అందుబాటుకి తేవడం చాలా కష్టం. ప్రతి పిల్లాడికీ పలు స్థాయిల్లో ఎంత వ్యయమైందనే లెక్కలు

అకౌంటింగ్‌కు సూత్రం కాగలదు. పిల్లలకు ఆ నిధులను ఖర్చుపెట్టాలేగాని పిల్లల పేరుతో ఖర్చుచేయరాదన్నది గుర్తుచేస్తుంది.

4. వచ్చే ప్రణాళికా సమయంలో జిడిపిలో కనీసం 6 శాతం విద్యారంగంలో వ్యయాన్ని పెంచే దిశగా వచ్చే మూడు మాసాల్లో ప్రభుత్వం సరికొత్త కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలి. దీనికి సంబంధించి ఎన్‌సిఎంపి "ఆ సొమ్ములో కనీసం 50 శాతం ప్రాథమిక, సెకండరీ విద్యారంగాలపై ఖర్చు చేయాలి" అని తన హామీలో ఇతర అంశాలతోపాటు పేర్కొంది. అయితే అలాగాకుండా ఆ వ్యయంలో కనీసం 50 శాతం లేదా జిడిపిలో 3 శాతం 'ప్రాథమిక విద్యారంగం'లో ఖర్చుపెడతామని హామీలో మార్పు చేయాలి.

5. పిల్లలందరికి ఉచిత నిర్బంధ విద్యహక్కును కల్పించే విధానాన్ని చట్టం ద్వారా నిర్ధయించడానికి రాజ్యాంగం 86వ సవరణ అవసరమైంది. ఇక ఎలాంటి జాప్యమూ లేకుండా సంప్రదింపులకు తావులేని మౌలిక కార్యాచరణకు వీలు కల్పించే విస్తృతమైన, మార్గదర్శకమైన చట్టం అవసరం. ఇది ఇతర అంశాలతో పాటు కిందివాటిని కూడా పేర్కొనాలి.

- చదవడం, రాయడం, అర్థమెటిక్, విశ్లేషణ మొదలైన నైపుణ్యాల మేరకు విద్యలో విస్తృత అంచనాలకు వీలైన లక్ష్యాలు.
- విద్యారంగంలో వ్యయానికి తగిన లక్ష్యాల ఆధారంగా విద్యావిధానంలోని పలు దశల్లో నిత్యం పెర్ఫార్మెన్స్ అంచనాలు.
- బడిస్థాయిలో విద్యారంగంలో పిల్లవాడిపై పలు స్థాయిల్లో అయ్యే వ్యయం పెర్ఫార్మెన్స్ అంచనాలు, అకౌంటింగ్ బడ్జెట్ కేటాయింపులకు మూలం కావాలి. ప్రతి పిల్లవాడిపైనా ఎంత వ్యయం చేస్తున్నదీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులకు స్పష్టం చేయాల్సి ఉంటుంది.
- వికేంద్రీకరణ, స్వయంప్రతిపత్తి యాజమాన్యానికి అధికారాలను పాఠశాల యాజమాన్య కమిటీలకు(ఇందులో విద్యార్థుల తల్లిదండ్రులు, పిఆర్ఐ ప్రతినిధులు, ఇతర స్టేక్‌హోల్డర్లు ఉంటారు)
- పాఠశాలస్థాయిలో ప్రతి విద్యార్థి గ్రాంటు అనుసరించి ఆర్థిక, అకౌంటింగ్ కమిటీల అధికారాలను అప్పగించడం.
- డిఐఇటిలు, ఎస్‌సిఇఆర్‌టిలు వాటికి సంబంధించిన సంస్థల వంటి ఆర్థిక మద్దతు సంస్థలకు తగిన శిక్షణ, సామర్థ్యం మెరుగుపరిచే చర్యలు చేపట్టడం.
- అన్ని పాఠశాలలకు గుర్తింపుగాకుండా రిజిస్ట్రేషన్ చేపట్టడం, వాటి కరిక్యులమ్ ఏ మేరకు చేపడుతున్నదీ సమీక్షించడం.
- పిల్లల విద్యాస్థాయిని అంచనా వేయడానికి ఉపయోగపడేలా జాతీయ పరీక్షాస్థాయిని ఏర్పాటుచేయడం. జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ఇండిపెండెంట్ టెస్టింగ్ ఏజెన్సీలు ఏర్పాటుచేయడం.
- ప్రతీ విద్యా సంవత్సరం ప్రారంభంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వార్షిక విద్యా నివేదికను తయారుచేయడం తప్పనిసరి. అయితే ఈ కార్యక్రమం బయట మరేదైనా సంస్థతో ముందుగా ఒప్పందం చేసుకుని చేపట్టవచ్చు.

6. పిల్లలకు సంబంధించిన చట్టాలు, ముఖ్యంగా బాలకార్మికులు, ఇబ్బందుల్లో పనిచేసే పిల్లలకు సంబంధించిన చట్టాలు సవరించి వారికి విద్యాహక్కును కల్పించినట్టు స్పష్టం చేయాలి.

7. 3-5ఏళ్ల గ్రూప్ పిల్లలకు ప్రత్యేకించిన అంచనా ఫలితాలను.....

8. సర్వశిక్ష అభియాన్ లక్ష్యమైన 2010 నాటికి అందరికీ విద్యాహక్కు లక్ష్యాన్ని 2015 చివరినాటికి విస్తరించేందుకు వీలు కల్పించేందుకు విద్య మౌలిక హక్కును విస్తరించే కార్యాచరణను ప్రభుత్వం ప్రారంభించాలి. ప్రస్తుతం చట్టంలో మార్పులు చేపట్టిన ఆర్టికల్ 45 పరిధిలోని 0-6 వయసు గ్రూప్‌ను విద్యాహక్కులో కలిపేందుకు మరింత విస్తరించాల్సిన అవసరముంది. అలాగే 14-18 గ్రూప్‌కు సామాజిక విలువలను అనుసరించి వారికి విస్తృత సామాజిక, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా విద్యను అందుబాటులోకి తేవాలి.

బీదపిల్లలకు చదువు 'అందని ద్రాక్షేనా'?!

– అరవింద్ మిశ్రా

మనం విద్య నేర్చుకోవడం వల్ల భవిష్యత్తులో పిల్లల పరిస్థితులు ఎంతో బాగుంటాయని చెబుతుంటాం. అలాగని పుస్తకాలు, పాఠ్యాంశాలు, ఇంగ్లీషు బోధన, పోటీతత్వాన్ని పెంచిపోషిస్తున్నాం. మరి అసలు ప్రాథమిక విద్యకే నోచుకోని పిల్లల మాటేమిటి? దేశంలో ఇంకా కోట్లాదిమంది పిల్లలు ప్రాథమిక విద్యకే దూరంగా ఉన్నారు. వారికి చదువును, బడిని దగ్గర చేయడం మనం ప్రధాన కర్తవ్యంగా పెట్టుకోవాలి. కోట్లాదిమంది పిల్లలకు రోజూవారీ జీవితమంటే బతుతుకు పోరాటంగా మారింది. ఆ పరిస్థితులను పట్టించుకోవడం ఎంతో అవసరం. భారతదేశంలో ఒక్క పూటకు కూడా తిండికి నోచుకోని కడు బీద కుటుంబాలకు చెందిన పిల్లలు చాలామంది తమ ఐదో ఏడు పుట్టినరోజుకీ నోచుకోకుండానే ప్రాణాలు విడుస్తున్నారని యునిసెఫ్ పేర్కొనడం గుర్తుంచుకోవాలి. అవిద్య, అనారోగ్యం, ఆహారలోపంతో ఇప్పటికీ దేశంలో చాలామంది బీదపిల్లలు జీవితాన్ని నెట్టుకొస్తున్నారేగాని ప్రశాంతంగా, ఆనందంగా జీవించడంలేదు. ఇప్పటికీ కనీస వసతులు లేని పాఠశాలలు ఉండటం, బడికి దూరమవుతున్న పిల్లలు పనివాళ్లుగా మారిపోతుండటం దేశంలో దారిద్ర్యం పరిస్థితికి అద్దంపడుతోంది. ఇది ఎంతవరకూ సమంజసమని మేధావులు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను ప్రశ్నిస్తూనే ఉన్నారు. అభివృద్ధి చెందుతున్న, వెనుకబడిన దేశాల్లో పిల్లలు బడికి దూరం కావడానికి యునిసెఫ్ అనేక కారణాలు పేర్కొంది. ముఖ్యంగా బాలబాలికల విద్యకు సంబంధించి పటిష్టమైన చట్టాలు అమలుజేయలేని ప్రభుత్వాలు, దారిద్ర్యం, పలు రకాల పోరాటాలు, ఉద్యమాలు, వీటికితోడు ఎయిడ్స్ మహమ్మారి ఎంతో ప్రధానమైనవిగా పేర్కొంది. పిల్లలు సవ్యంగా ఎదగలేకపోవడంతోపాటు అరాచకాలకు, దారుణాలకు బలైపోతున్నారు. దేశాభివృద్ధి, ప్రగతిపథంలో ముందడుగు వేయాలంటే ప్రజలు విద్యావంతులు కావాలి. ముఖ్యంగా బాలబాలికలు ప్రాథమిక విద్యకు దూరం కాకూడదు. ఆర్థిక వైరుధ్యాలు, అనారోగ్యం అభివృద్ధి చెందుతున్న, వెనుకబడిన దేశాల్లో బాలబాలికలను ఎంతో కృంగదీస్తున్నాయి. ఈ ప్రభావం యావత్ అభివృద్ధిపథాన్ని దెబ్బతీస్తోంది. దేశంలో చాలామంది పిల్లలు పుట్టుగుడ్డివారిగా లోకంలోకి రావడం, చాలామంది పిల్లల జననం రిజిస్టర్ చేయకపోవడం వంటివి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో

ఆరోగ్య, పర్యావరణ పరిస్థితులు ఏ స్థాయిలో ఉన్నాయో చెబుతాయి. జననాలు సవ్యంగా నమోదుగాకపోవడంతో ఆ పిల్లలు పెద్దవాళ్లయి పాఠశాలలు, ఆస్పత్రులు, ఓటింగ్, ప్రాథమిక హక్కుల సంరక్షణ విషయంలో తగిన న్యాయం పొందలేకపోతున్నారు.

దారిద్ర్యం ప్రభావం

దారిద్ర్యం, రాబడిలో తారతమ్యాలు మరింత పెరుగుతుండటంతో చాలా ప్రాంతాల్లో పిల్లలు పలు రకాల అనారోగ్యాలు, అవిద్య, నిరాదరణకు గురవుతున్నారు. అనాథలు, నిలువనీడలేని పిల్లలు మరింత దారుణ పరిస్థితుల్లో ఆందోళనకరంగా జీవిస్తున్నారు. మలేరియా, టిబి, పోలియో, టిటానస్, డయేరియా వంటి రోగాలకు బలైపోతున్నారు. అంటురోగాలు, జబ్బుల కారణంగా ప్రతి ఏడాదీ రెండు మిలియన్లమంది పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రపంచంలో పౌష్టికాహార లోపంతో దారుణంగా బతుకుతున్న పిల్లల విషయానికొస్తే ప్రతి ముగ్గురిలోనూ ఇద్దరు మన దేశంలోనే ఉన్నారని సర్వేలో తేలింది. 50 శాతం పిల్లల మరణాల్లో ఈ పౌష్టికాహార లోపం, ఆకలి కారణాలుగా పేర్కొనాలి. హాయిగా అందరి పిల్లలతో కలిసి ప్లేగ్రౌండ్‌లో ఆడుకోవాల్సిన వయసు పిల్లలు ఆ అదృష్టానికి నోచుకోలేని స్థితిలో చెత్తా చెదారం ఏరుకుంటూ దుర్భర దారిద్ర్యం, అనారోగ్యంతో, అవమానపడుతూ కాలం వెళ్లబుచ్చుతుండటం కంటే అవమానం మరొకటి ఉండదు. కానీ ఈ పరిస్థితుల నుంచీ వారిని బయటికి తీసుకురావడానికి ప్రభుత్వాలు చేస్తున్న కృషి చాలా తక్కువే. భారత్ ఆర్థిక రాజధానిగా పేరున్న ముంబైలో ఉన్నవారు, లేనివారి మధ్య వ్యత్యాసం స్పష్టంగా తెలుస్తుందని బ్రిటన్ జర్నలిస్ట్ డాన్ మెక్‌డోగల్ పేర్కొన్నాడు. ఒకవంక ఎంతో అభివృద్ధి, మరోవంక బీదరికంలో మగ్గుతున్న స్లమ్ ప్రాంతాలను చూడగలమన్నాడు. దేశంలో ధనికులు, బీదాబిక్కీతోపాటు విద్యావంతులు, అవిద్యకూపంలో మగ్గిపోతున్నవారు, అభివృద్ధిపథంలో దూసుకుపోతున్నవారు, అభివృద్ధికి ఆమడదూరంలోనే ఉన్నవారూ అందరూ అన్నివిధాలా ఉండటం గమనిస్తామని ఒక సందర్భంలో మెక్ పేర్కొన్నాడు. అవినీతి, అక్రమాలు, దోపిడీలు, మౌలిక సదుపాయాల లోటు, అనారోగ్యం, అవగాహనా లోపం.. భారతదేశం అభివృద్ధిపథంలో అనేక అడ్డంకులు ఎదుర్కొంటోందన్నాడు. దీన్ని ఒకవిధంగా అంగీకరించాల్సిందే. ఈ యావత్ పరిస్థితులూ భవిష్యత్తరాల ఆశలపై నీళ్లు చల్లుతున్నాయన్నది ఆలోచించాల్సిన అభిప్రాయం.



‘ఆకాంక్ష’

విద్య, పోటీతత్వం, ఇంగ్లీషు పరిజ్ఞానం వంటి అంశాలతో పిల్లల భవిష్యత్తును బేరీజువేయడం సబబు కాదు. వాటికి అధిక ప్రాధాన్యతనివ్వడంలో పేదపిల్లల సంగతి నిర్లక్ష్యం తగదు. నేను ముంబైలో ఆకాంక్ష అనే సంస్థను నిర్వహిస్తున్న టినా వాజ్‌పేయిని కలిశాను. ఆమె చాలాకాలం ఇంగ్లాండ్, హాంగ్‌కాంగ్‌లలో ఉండి పదేళ్ల క్రితం భారత్‌కు వచ్చి ఈ సంస్థ ఏర్పాటుచేశారు. నిరుపేద కుటుంబాలకు చెందిన బాలబాలికలకు విద్యతోపాటు అనేక అంశాల్లో శిక్షణనిస్తున్నారు. పిల్లలకు ఆంగ్లం, గణితంలలో ప్రత్యేక క్లాసులు తీసుకుంటూ వారిలో ఆత్మస్థైర్యం పెంపొందిస్తున్నారు. ఈ పాఠశాల ఉన్న ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలు ఏమాత్రమూ చదువుకోను వీలుగా లేవని ఆకాంక్ష అధినేత అన్నారు. ముఖ్యంగా అక్కడి పరిస్థితులు బాలికలకు అనుకూలించడం లేదన్నారు. మురికివాడల్లోని వేలాదిమంది బాలబాలికలకు విద్య అవసరాన్ని గుర్తించి ఈ సంస్థను ఏర్పాటుచేశామని అన్నారు. ఇప్పుడు ఈ సంస్థ పాఠశాలకు వేలాదిమంది హాజరవుతున్నారు. బడి బయట కూడా వారికి ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ తోడ్పడుతున్నారు.

[illegible]



'కొన్ని కలలు... కొన్ని మెలకువలు' పుస్తకంలో రచయిత రూసో – వికాసయుగం పరిచయం నాలో ఒక అలజడినే లేపింది. ఈ పుస్తకం చదివిన కొన్ని రోజుల తరువాత నేను ఒకరోజు నాలుగో తరగతి పరిసరాల విజ్ఞానం చెబుతూ పిల్లలకు రకరకాల జీవరాసులను చూపించి, వాటి ద్వారా మనం నేర్చుకున్న విషయాలను వారికి వివరిస్తున్నాను. మనం పక్షిని చూసి విమానాన్ని, చేపను చూసి స్టీమర్‌ను కనిపెట్టారని చెప్పాను. ఇంకా పారాచూట్.. అని ఆగిపోయాను. పిల్లలంతా ఆసక్తిగా ఏమి చెబుతానో అని ఎదురు చూస్తున్నారు. ఈ సమయంలో నాకు రూసో వికాస యుగం గుర్తుకొచ్చింది. పిల్లలు నిశ్శబ్దంగా అలాగే ఉన్నారు. నేను వారికి ఆ విషయం చెప్పదలుచుకోలేదు. పారాచూట్‌ను దేనిని చూసి కనిపెట్టారు అని ప్రశ్నించాను. తెలుసుకొని నాకు తరువాత చెప్పండి అని వారికి కొంత సమయం ఇచ్చాను. అన్ని క్లాసుల పిల్లల్ని వారు అడిగారు. వారికి తెలిసిన అన్ని జీవుల పేర్లు చెప్పడం మొదలు పెట్టారు. అనుకోకుండా కొంతమంది పిల్లలు సరైన సమాధానాన్ని కూడా చెప్పారు. కానీ సరైన కారణంతో చెప్పకుండా చీకట్లో రాయి విసురుతున్నారు కాబట్టి, నేను విననట్టుగానే ఉన్నాను. వారు వెళ్లి ఇతర ఉపాధ్యాయ మిత్రులను సైతం విచారించారు. ఇలా వారి అన్వేషణ అంతటితో ఆగలేదు. వారు ప్రతిరోజూ సమాధానం ఏమిటని అడగడం, వారు ఎన్నో కొన్ని పేర్లు చెప్పడం, నేను దాటవేయడం ఇలా ప్రతిరోజూ నిత్యకృత్యమైపోయింది. వారు చివరికి ఊర్లోనూ విచారించారు... ఇంటి వద్ద కూడా వాకబు చేశారు. కొంతమంది పిల్లలు ఇళ్లలో పెద్దవారిని అడిగితే అలా పై నుంచి దూకేది ఏమీలేదు, ఒకవేళ ఉన్నట్లయితే అది కోతి కావొచ్చు అని అన్నారట. ఇలా అనేక రోజులు గడిచిపోయాయి. సమాధానం రాలేదు.

చివరికి ఒకరోజు ఒక పిల్లవాడు నా దగ్గరికి వచ్చి సమాధానం ఉడుత అన్నాడు. మళ్లీ కాసేపటికి ఉడత అన్నాడు. వీడు మాట మార్చకుండా ఒకటే సమాధానం చెబుతున్నాడని మళ్లీ అడిగాను. వాడు మాత్రం అదే పేరు చెబుతున్నాడు. అదెలా అవుతుందని తిరిగి ప్రశ్నించాను.

సార్, మా ఇంటి పక్కన ఒక పెద్ద కొండరాయి ఉంది. ఆ రాయిపైకి ఉడత ఎక్కింది. నేను దానిని పట్టుకుందామని దగ్గరకు వెళ్లాను. ఆ ఉడత భయపడి అవతల వైపుకు దూకింది. అది చాలా పెద్ద రాయి. ఒకవేళ వేరే ఏదనా జంతువు అయితే చచ్చిపోయేది. ఇది కూడా చనిపోయిందేమో అని అక్కడకు వెళ్లాను. కానీ అది మెట్లు దిగినంత సులభంగా దూకి పరుగెత్తింది.

ఈ విషయం చెబుదామని శనివారం సాయంత్రం నుంచి ఎదురు చూస్తున్నాను, అని ఆ పిల్లవాడు చెప్పేసరికి పారాచూట్‌ని కనిపెట్టినప్పుడు శాస్త్రవేత్త ఎలాంటి అనుభూతి చెందాడో తెలియదు కానీ, నాకు మాత్రం దానికి రెట్టింపు ఆనందం కలిగింది. ఇలాంటి గొప్ప అనుభూతి కలిగించిన వాగ్దేవు చినవీరభద్రుడునికి నేను మనస్సులో కృతజ్ఞతలు తెలుపుకోవడం వినా, నేనేం చేయగలను?

– తోడేటి కుమారస్వామి.

Y. Mallikarjun Rao
handwriting56@gmail.com
Ph: 9849546608



సర్వసాధారణంగా అందరి జీవితాల్లోనూ అనుభవైకవేద్యమైన విషయం... పరీక్ష పేపర్లో మొదలు పెట్టిన చేతిరాతకు, క్రమేపీ తరువాత పేజీల్లోని చేతిరాతకు ఎంతో వ్యత్యాసం ఉండడం. సగటు విద్యార్థి రాస్తున్న అన్ని సబ్జెక్టుల నోటు పుస్తకాలనూ ఒకేసారి తెరిచి చూస్తే వాటి రాతల్లో ఎన్నో తేడాలు కనిపిస్తాయి. అస్సలు తేడాల్లేకుండా కంప్యూటర్లో అక్షరాల్లా నూటికి నూరుశాతం ఒకేలా ఎవ్వరూ రాయలేరు కానీ... ఐదారు పేజీలు రాసిన తరువాత చూస్తే అది ఇద్దరు, ముగ్గురు వ్యక్తులు రాసినట్లుగా ఉండకూడదు.

గ్రాఫాలజీ (చేతి రాత విశ్లేషణ శాస్త్రం) ప్రకారం చేతిరాత ఒకే వ్యక్తిదై ఉండి, అందులోని స్పష్టతలో, అక్షరాల పరిమాణాల్లో ఎక్కువగా తేడాలు చోటుచేసుకున్నప్పుడు అది రాసిన వారి భావోద్వేగాలలో నిలకడ ఉండదని స్పష్టమవుతుంది. వీరి చేతిరాతలోని అక్షరాలు మళ్లీ మళ్లీ రాసినప్పుడు ఒకేలా ఉండవు. వ్యక్తిత్వంలో ఒడిదుడుకులు స్పష్టంగా కనిపిస్తాయి. ఎంతో గంభీరంగా ఉంటూనే ఒక్కసారిగా చిన్నపిల్లల్లా ప్రవర్తిస్తారు. అక్షరాలు పదేపదే రాసినప్పుడు ఒకే ఎత్తులో, పరిమాణంలో రాసినవారు వారు తలపెట్టిన పనులు పూర్తి చేయడంలో ఉత్సాహం చూపిస్తారు. ఏకాగ్రత కూడా ఎక్కువకాలం నిలిచిపోయేలా ఉంటుంది.

① *economic and financial reports of....*

② *economic and financial reports of ...*

చేపట్టిన పనిని చివరి వరకూ నిర్విఘ్నంగా చేయగలిగిన వారి చేతిరాత ఎంతో లయబద్ధంగా ఉంటుంది. తెల్లకాగితం మీద రాసినా, స్కేలు పెట్టి గీతలు గీసి రాసినంత చక్కగా, చూడముచ్చటగా లయబద్ధంగా ఉంటుంది.

the legible and rhythmic writing samples of a person

చేతిరాత చాలా వేగంగా రాసినంత మాత్రాన అందులో అంతర్లీనంగా ఉండవలసిన లక్షణాలు కోల్పోకూడదు. చేతిరాతను ఒక్కసారిగా కాగితాన్నంతా కలియజూస్తే రాతలోని హొయలు సుస్పష్టంగా గోచరించాలి. తీర్చిదిద్దినట్లుండాలి. నాట్యం చేస్తూ పారే సెలయేరులా అక్షరాలు, వాక్యాలు సాగిపోవాలి.

Size, shape and slant of a particular letter must be identical and uniform when it is getting repeated.

చేతిరాత విశ్లేషకులు ప్రభావవంతమైన భూతద్దం పెట్టి చూసినప్పుడు ఐ మీద చుక్కలు టి మీద రాసే గీతలు కుడివైపుకు విసిరేసినట్లుండే చేతిరాతల ద్వారా దాన్ని ఎంతో వేగంగా రాసినట్లు అర్థమవుతుంది. అటువంటి చేతిరాతలో స్పష్టత లోపిస్తే అది వారు అంతర్ముఖులుగా ఉంటారు. వారిలో వారే మదన పడుతుంటారు. ఒంటరిగా ఉండడానికి ఇష్టత చూపుతారు. నలుగురితో కలివిడిగా ఉండటానికి ఇష్టపడరు. వీరి చేతిరాతలో టి మీద రాసే గీత ఒకవైపు (ప్రత్యేకించి కుడివైపు) సూది మొనలా ఉంటుంది.

అభ్యాసనం : 1) ప్రతిరోజూ ఉదయాన్నే 'చేతిరాత మెరుగుదల' కోసమే ప్రత్యేకంగా సమయాన్ని కేటాయించి చూచిరాత రాయాలి.

2. చేతిరాతలో ఒకసారి రాసిన అక్షరం మళ్లీమళ్లీ రాస్తున్నప్పుడు వాటి పరిమాణాల్లో, ఆకారాల్లో ఎక్కువ తేడాలు రాకుండా గమనిస్తూ రాయాలి.

రామయ్య ఏ పాప మీ నాన్నగారేరి?
ప్రమీల: పని మీద వెళ్లారు
రామయ్య ఎంచక్కా బస్సు మీద వెళ్లొచ్చుగా..!

తల్లి: ఏడుస్తూ వస్తున్నావు మళ్లీ ఏ ఎదవ చేతిలో తన్నులు తిన్నావురా?
కొడుకు: నాన్న కొట్టాడమ్మా...?

సిద్ధు: మానాన్న వైద్యం మానేశాడురా... కవిత్వం రాస్తూ రచయితగా కొనసాగాలనుకుంటున్నారు.
సింధు: సరేలే ఏదైతేనేం జనాల్ని చంపడానికి

ప్రాథమిక పాఠశాలల జనవరి సిలబస్

విషయం	1వ తరగతి	2వ తరగతి
తెలుగు	23. గౌరి సైకిలు 24. నెమలిపించం 25. రాముడి రథం	18. కాకి తెలివి
ఇంగ్లీష్	**Fruits and Vegetables**	**My Wish**
గణితం	100 వరకు ముందు, వెనుక, మధ్య సంఖ్యల (10) ద్రవ్యం (8)	పరిమాణం (6), కాలం (6) ద్రవ్యం (6)
పరిసరాల విజ్ఞానం	12. ప్రయాణం (10) • వాహనాలు • వాహనాల బొమ్మలు • నేను చూసిన వాహనాలు	13. వాహనాలు (10) • వివిధ రకాల వాహనాలు • నా ప్రయాణము
శారీరక, ఆరోగ్య విద్య	**Physical Involvements** Body movements	**We and our environment** Sources and quality of the drinking water
సాంస్కృతిక-కళావిద్య	సాంస్కృతిక-కళావిద్య	సాంస్కృతిక-కళావిద్య
కంప్యూటర్-పని విద్య	**Microsoft Paint**	**Microsoft Paint**
విలువల విద్య- జీవన నైపుణ్యాలు	8. సంతోషం	8. పర్యావరణ పరిరక్షణ (మొక్కలు)

టీచర్: పదండి ముందుకు... పదండి తోసుకు... పోదాం పోదాం పైపైకి అని ఎవరన్నారు?

విద్యార్థి: మొన్న బస్సులో కండక్టర్ అన్నాడు టీచర్!

డాక్టర్: మీ అబ్బాయి మొత్తానికి నిద్రలో నడిచే అలవాటు మానేశాడన్నమాట చాలా సంతోషం

ప్రతాప్: ఏం సంతోషం? నడిచి నడిచి కాళ్లు లాగుతున్నాయని... ఇప్పుడు నిద్రలో సైకిల్ తొక్కుతున్నాడు.



3వ తరగతి	4వ తరగతి	5వ తరగతి
14. పిల్లలమర్రి (8) • తిథులు (1)	14. బొమ్మగుర్రం (కథనం) 15. పల్లెచిత్రం (కథనం)	15. వృథాచేయం (సంభాషణ)
Mary and Three Bears	His Last Message The Lion King	There was an Old Woman The Clever Jackal
కొలతలు (6 పీరియడ్లు)	• సమాన భాగాలుగా విభజిద్దాం. • స్మార్ట్ టేబుల్స్	• భిన్నాలు • కారణాంకాలు- గుణిజాలు
14. ఏవేవి ఎక్కడెక్కడ (10)	9. మా ఊరు - చెరువు	13. శక్తి 14. మనదేశం-ప్రపంచం
Balanced diet	Human resources and services of play and health programme	Food and nutrition
సాంస్కృతిక-కళావిద్య	సాంస్కృతిక-కళావిద్య	సాంస్కృతిక-కళావిద్య
Impact and Trends on Society	**Impact and Trends on Society**	**Tux Paint**
8. సేవ: అవసరం ఉన్నవారికి నిస్వార్థంగా సహాయం చేయడం.	8. పర్యావరణ పరిరక్షణ (ప్లాస్టిక్ నిషేధం)	8. వృథాను అరికట్టుట

టీచర్: బన్నూ! రాముడు ఎవరు?

విద్యార్థి: దశరథుని కుమారుడు టీచర్!

టీచర్: వెరీ గుడ్... మరి దశరథుడు ఎవరు

విద్యార్థి: రాముడి తండ్రి

గిరీష్: అవునా... మీ నాన్న దొంగనోట్లు ముద్రించి ఎలా దొరికాడు?

హరీష్: ఇంతకు ముందు మా నాన్న ప్రింటింగ్ ప్రెస్ నడిపేవాడు. అలవాటు ప్రకారం నోటు చివర చిరునామా ఇచ్చాడు.



ఉన్నత పాఠశాలల జనవరి సిలబస్

విషయం	6వ తరగతి	7వ తరగతి
తెలుగు (ప్రథమ భాష)	15. మధువనం (10)	15. సీత ఇష్టాలు (9)
హిందీ (ద్వితీయ భాష)		
ఆంగ్లము (తృతీయ భాష)	***Reading***: Unity is Strength ***Poem:*** No Room for Hate ***Extensive Reading:*** To Live in Peace and Harmony	***Reading***: The Wonderful World of Chess ***Poem:*** Chess ***Extensive Reading:*** Koneru Humpy
గణితం	10. చుట్టుకొలతలు మరియు వైశాల్యాలు (15) 11. నిష్పత్తి మరియు అనుపాతము (6)	9. త్రిభుజాల నిర్మాణాలు (2) 10. బీజీయ సమాసాలు (17) 11. ఘాతాంకాలు (2)
భౌతిక, రసాయన శాస్త్రం జీవశాస్త్రం	13. ఎలా కొలవాలో నేర్చుకుందాం (11) 14. జంతువులలో చలనాలు (12)	13. విత్తనాల ప్రయాణం (09) 14. నీరు ఉన్నదే కొంచెం-వృధా చేయకండి (10)
సాంఘీక శాస్త్రం	18. దేవుని యందు ప్రేమ, భక్తి (8)	18. రాష్ట్ర శాసనసభ చట్టాలు రూపొందించుట (9)
సాంస్కృతిక - కళా విద్య	సాంస్కృతిక - కళా విద్య	సాంస్కృతిక - కళా విద్య
శారీరక, ఆరోగ్య విద్య	Social Health	Social Health
కంప్యూటర్ - పని విద్య	**Microsoft PowerPoint Introduction to Microsoft PowerPoint**	**Microsoft PowerPoint Introduction to Microsoft PowerPoint**
విలువల విద్య - జీవన నైపుణ్యాలు	స్వేచ్ఛ	లౌకికతత్వం

8వ తరగతి	9వ తరగతి	10వ తరగతి
12. సముద్ర లంఘనం ఉపవాచకం :5.www, కారడవి.కామ్	12. బతుకు పుస్తకం ఉపవాచకం: 5. బళ్ళారి రాఘవ	పునశ్చరణ పునశ్చరణ
A. The Earthen Goblet (Poem) B. Maestro with a Mission	A. Freedom (Poem) B. An Icon of Civil Rights	*Revision*
• కారణాంక విభజన	• వృత్తాలు	వార్షిక పరీక్ష
ద్రవాలు విద్యుత్ వాహకం	పని మరియు శక్తి	వార్షిక పరీక్ష
జంతువల నుండి ఆహారోత్పత్తి	ఆవరణ వ్యవస్థలలో అనుకూలనాలు	వార్షిక పరీక్ష
లౌకికతత్వం - అవగాహన ఆధునిక కాలంలో కళలు- కళాకారులు.	భారతదేశంలో సేవా కార్యకలాపాలు విస్తరిస్తున్న ప్రజాస్వామ్యం. ప్రజాస్వామ్యం రూపుదిద్దుకుంటున్న భావన	
సాంస్కృతిక - కళా విద్య	సాంస్కృతిక - కళా విద్య	సాంస్కృతిక - కళా విద్య
First -Aid	Safety and Security	We and Our Environment
Microsoft Word Introduction to Microsoft Word	**Getting Started with Microsoft Access**	**Working with Queries and Forms in Access**
ప్రజాస్వామ్యం	సమానత్వం	న్యాయం

విలువల కోసం బడి

"విద్యార్థుల మూర్తిమత్వాన్ని తీర్చిదిద్దగలిగితే, సమాజం దానంతట అదే బాగుపడుతుంది." - గాంధీజీ.

"అంతర్గత ఉద్వేగాలను అణచి, ఉత్తమ ఆదర్శాలను వ్యక్తిలో పెంచేదే 'విలువలతో కూడిన విద్య' - హెర్బర్ట్.

సామాజిక విలువల్ని విద్యార్థుల్లో ప్రోది చేయడంలో బడి పాత్ర ఎంత అనేది పై రెండు వాక్యాలు మన కళ్లకు కడతాయి.

మానవుడు సంఘజీవి. సమాజం, మనిషి మధ్య వారధి విలువలు. ఇవి ఆదానప్రదానాలుగా సాగిపోతుంటాయి. అహింస, ధర్మం, న్యాయం, సహకారం, జాలి, కరుణ, భూతదయ, క్షమ, త్యాగం ఇలా ఎన్నో అంశాలను మనిషి సమాజం పట్ల ప్రదర్శించాలి. అదేవిధంగా సమాజం నుంచి పొందాల్సి ఉంటుంది.

ఇవాళ రోజురోజుకు పిల్లలపై పాఠ్యాంశాల బరువు పెరిగిపోతోంది. నిడివి వర్ణించలేని పాఠ్యాంశాలను బోధించడానికి సమయం మాత్రం పెరగలేదు. ఈ కారణంగా రాకెట్ వేగంతో పాఠాలు చెప్పి, వాటికి తగిన కృత్యాలు చేయించడం, నోట్సులు రాయించే సరికి పాఠశాల సమయం సరిపోతోంది. పాఠ్యాంశాలతోపాటు క్రీడలు, సహపాఠ్య కార్యక్రమాలు, నైతిక విలువల కోసం టైంటేబుల్‌లో స్థానం కల్పించబడింది. కానీ వీటన్నింటినీ మనం సమపాళ్లలో మన విద్యార్థులకు అందించగలుగుతున్నామా? అన్నదే ప్రశ్న. పాఠశాలలో ప్రతి సబ్జెక్టు బోధించడానికి పాఠ్యపుస్తకాలు, వాటిని అనుసరించి కృత్యాలు ఉంటాయి. అయితే నైతిక విలువల్ని బోధించే సిలబస్ లేకపోవడం వల్ల, పాఠ్యాంశాల బరువు కారణంగా ఉపాధ్యాయుల్లో కొరవడిన ఉత్సాహం, స్ఫూర్తి కారణంగా బళ్లల్లో 'విలువల బోధన' మరుగున పడిపోతోంది.

నైతిక విద్య అనే అంశం కింద మనం నీతికథలకు కాల నిర్ణయ పట్టికలో స్థానం కల్పించాం. కానీ సైన్సు, సోషల్, గణిత భాషలకు ఉన్నట్లుగా నైతిక విద్యకు పాఠ్యపుస్తకాలు, ప్రణాళికలు లేవు. దీని కోసం ప్రతి ఉపాధ్యాయుడూ తనకు తానుగా పాఠ్యాంశాలను, దానికనుగుణంగా



1. తరగతిలో ప్రతి విద్యార్థీ పీరియడ్ మొత్తం మీరు చెప్పేది వింటారని అనుకోవద్దు. మీరు ఎంత గొప్ప టీచర్ అయినప్పటికీ, కొన్నిసార్లు మీరు ఎంతో చెత్తగా పాఠం చెప్పవచ్చు, లేదా మీరు ఎంతో చెత్తగా పాఠం చెబుతున్నారని పిల్లలు అనుకోవచ్చు. ఈ రెండింటిలో ఏది కలిగినా మీ స్వరంలో మార్పు తీసుకురండి. క్లాసులో కలియదిరగండి. బోధన నుంచి నెమ్మదిగా ఏదైనా యాక్టివిటీలోకి క్లాసును మళ్లించండి.

2. ఎత్తుగడలో తేడా వస్తే బోధించడం ఆపండి. మీరు ఒక పాఠం బోధించడానికి తగినవిధంగా సమాయత్తమై తరగతి గదికి వచ్చారు. మీరు ఎంచుకున్న ఎత్తుగడ లేదా ఇతర యాక్టివిటీస్ బోధనను ముందుకు తీసుకెళ్లలేకపోతే, బోధించడం ఆపేయండి.

పాఠ్యప్రణాళికను రూపొందించుకోవాలి. దీని కోసం ఈ దిగువ విషయాలు మదిలో పెట్టుకోవాలి.

- ఈ కరిక్యులం విద్యార్థులు నమ్మే విధంగా ఉండే అంశాల సమ్మిళితంగా ఉండాలి. అంటే ఇందులో ఉదహరించే ప్రతి విషయమూ వాస్తవమైనా అయి ఉండాలి లేదా వాస్తవానికి దగ్గరగానైనా ఉండాలి.
- విద్యార్థుల్ని పెడతోవ పట్టించేదిగా ఉండరాదు.
- విద్యార్థుల్లో సత్యాన్వేషణ కలిగించేదిగా ఉండాలి.
- జీవితాన్ని యదార్థంగా ఎదుర్కొనే సామర్ధ్యాన్ని కలిగించాలి.
- పర్యవేక్షించదగినదిగాను, ప్రామాణికమైనదిగాను ఉండాలి.
- పాఠశాలలో నేర్చుకున్న విలువలను తన పరిసరాల్లో వినియోగించేవిధంగా ఉండాలి.
- దృఢమైనదిగాను, విద్యార్థుల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే విధంగాను ఉండాలి.
- విద్యార్థుల మనసులను, మెదడును ప్రభావితం చేయగలిగేదిగా ఉండాలి.

ఏ విద్య అయినా ఉపాధ్యాయుల బోధనలోనే విద్యార్థులు నేర్చుకుంటారు. ఉపాధ్యాయుల బోధనను గట్టిగా నమ్ముతారు. ఉపాధ్యాయుని చూసి స్ఫూర్తి పొందుతారు. ఉపాధ్యాయుని అనుకరిస్తారు. విద్యార్థులతో స్నేహంగా మెలగాలి. వారి భావాలను అర్థం చేసుకోవాలి. ఉపాధ్యాయునిలో లాలన. ప్రేమ సమానంగా ఉండాలి. దృఢంగా ఉండాలి. ఈ లక్షణాల వల్ల విద్యార్థులను సంభాళించడం సులభమవుతుంది. విద్యార్థుల్లో ప్రేమ, సహృద్భావం, సౌభ్రాతృత్వం, జాలి, దయ, కరుణ వంటి విలువలు పెంపొందేలా చూడాలి. తరగతి గదిలో క్రమశిక్షణ అలవర్చాలి. పాఠ్యాంశాలతోపాటు నైతిక విద్యను బోధించగల సామర్థ్యం ఉండాలి.

నీతికధలు
పజిల్స్
కృత్యాలు
ధ్యానం
సామూహిక గేయాలు
నాటికలు
ప్రార్థనలు
దేశభక్తి గీతాలు
సామూహిక కృత్యాలు
వ్యాసరచన
వక్తృత్వం
గ్రామ పర్యటనలు...
మొదలైనవి
పొందుపరచవచ్చు.



3. ప్రతి పిల్లవాడు లేదా వారి తల్లిదండ్రులు మిమ్మల్ని ప్రేమించకపోవచ్చు. వ్యక్తులకు తోటి వ్యక్తులపై ఉండే అభిప్రాయాలు భిన్నంగా ఉంటాయి కనుక, ఒకవేళ వారు మీపట్ల సానుకూలంగా ఉన్నటిప్పటికీ, లేనప్పటికీ వారిపై మీ అభిప్రాయాల్లో మార్పు తెచ్చుకోవద్దు.

4. ప్రతి పాఠాన్నీ మీరు సృజనాత్మకంగా చెప్పలేరు: నిన్న చెప్పినట్లుగా నేడు చెప్పలేరు, నేడు చెప్పినట్లుగా రేపు చెప్పలేరు. బోధన అనేది ఒక నిత్యనూతన అంశంగా భావించండి. అయితే అనుదినం దీనికి సృజనాత్మకత తీసుకురాలేకపోతున్నాం, రొటీన్‌గా సాగిపోతోందని ఆందోళన చెందకండి. ఇది వృత్తిలో భాగమని ముందుకు సాగిపోండి.

5. నేను మనిషిని, నేను తప్పులు చేస్తాను అనే విషయాన్ని సదా గుర్తుంచుకోండి. అయితే నేను మనిషిని, అందుకే తప్పుల నుండి పాఠాలు నేర్చుకుంటాననే దాన్ని అదేవిధంగా గుర్తుంచుకోండి.

6. ఈ భూమండలంపై టీచర్ వృత్తిని మించినది లేదని రోజుకు ఒకటికి పదిసార్లు చెప్పుకోండి. టీచర్ వృత్తికి సమాజంలో లభించే గౌరవం, హోదాను తరచుగా గుర్తు చేసుకోవడం ద్వారా వృత్తిలో విలువలతో సాగిపోతారు.



courtesy : visualphotos com

ఉపాధ్యాయుల వృత్తిపరమైన అభివృద్ధికీ, పాఠశాల సంబంధిత అచరణలో పరిణామకారకుడిగా విధి నిర్వహణకూ వృత్త్యంతర విద్య ప్రముఖంగా తోడ్పడుతుంది. ఇది ఉపాధ్యాయులు ఆత్మవిశ్వాసంతో తమ కార్యాచరణను కొనసాగించడానికి, తమ అనుభవాలను దృఢతరం చేసుకోవడానికి వృత్త్యంతర విద్య తోడ్పడుతుంది. 1964-66 నాటి కొఠారి విద్యా కమిషన్ వృత్త్యంతర విద్యా కార్యక్రమాలను విశ్వవిద్యాలయాలు, ఉపాధ్యాయ సంఘాలు నిర్వహించాలని, తద్వారా ప్రతి ఉపాధ్యాయుడూ ఐదేళ్ళకోసారైనా రెండు నుంచి మూడు నెలల పాటు సమర్ధమైన, ప్రభావశీలమైన వృత్త్యంతర శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొనాలని, శిక్షణా సంస్థలు సంవత్సరంలో 12 నెలలు ప్రాతిపదికపై పనిచేయాలని, అవి పునశ్చరణ తరగతులు, సదస్సులు, సెమినార్లు, కార్యశిబిరాలు, వేసవి శిబిరాలు, సంస్థలను ఏర్పాటుచేయాలని కూడా సిఫార్సు చేసింది. 1983-85 నాటి జాతీయ ఉపాధ్యాయ కమిషన్, ఉపాధ్యాయ కేంద్రాల ఆవశ్యకతను ప్రతిపాదించింది. ఈ కేంద్రాలు ఉపాధ్యాయులు సమావేశం కావడానికి, ప్రతిభావ్యుత్పత్తులను, అనుభవాలను పంచుకోవడానికి వీలు కల్పించాలని సిఫార్సు చేసింది. 1986 నాటి జాతీయ విద్యా విధానం కూడా వృత్తిపూర్వ, వృత్త్యంతర ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాల మధ్య సమన్వయం ఉండాలని, అవి నిరంతరం కొనసాగాలని ప్రతిపాదించింది. ఈ క్రమంలో జిల్లా విద్యా శిక్షణ సంస్థలు ప్రతి జిలాలోనూ స్థాపించబడ్డాయి. అలాగే 250 ఉపాధ్యాయ విద్యాసంస్థలు ఉపాధ్యాయ విద్యా కళాశాలుగా ఉన్నతీకరించింది. అంటే 50 ఉన్నత విద్య అధ్యయన సంస్థలు ఏర్పాటయ్యాయి. రాష్ట్రస్థాయి విద్యాపరిశోధన శిక్షణ సంస్థలను బలోపేతం చేయడం జరిగింది. ఈ తరువాత 1990నాటి ఆచార్య రామమూర్తి పునరీక్షణ/ సమీక్షా సంఘం కూడా వృత్త్యంతర, పునశ్చరణ కోర్సులను ఉపాధ్యాయుల ప్రత్యేక అవసరాలకనుగుణంగా తీర్చిదిద్దాలని, ఈ పథకాల్లో మూల్యాంకనం, ఫాలోఅప్ అంతర్భాగం కావాలని సిఫార్సు చేసింది.

ప్రాథమిక విద్యాభ్యాసాన్ని అందుబాటులోకి తేవడానికి మల్టీగ్రేడ్ పాఠశాలలు ఏర్పాటైన చోట్ల ఈ తరగతి గదులను నిర్వహించడానికి ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ అవసరం అవుతుంది. ఈ క్షేత్రంలో పాటించాల్సిన తరగతి యాజమాన్య పద్ధతుల్లో అనుభవజ్ఞులైన వారితో ఈ ప్రత్యేక శిక్షణ ఇప్పించాలి. ఏ విధమైన సహాయ సామగ్రి లేకుండానే నిర్వహణ విధానాలు సూచించడం, తరగతుల శీర్షికలను, యూనిట్లకు పథక రచన చేసుకోవడంలో మార్గదర్శనం లేకపోవడం ఉపాధ్యాయులకు ఏమాత్రమూ ప్రయోజనకరం కాదు. ఉపాధ్యాయులందరూ మోనోగ్రేడ్ తరగతి గదుల్లో బోధించడానికి, వాటిని నిర్వహించడానికే శిక్షణ పొందిన వారైనందున, వారికి ఈ ప్రత్యేక శిక్షణ అవసరమవుతుంది. ఈ తరగతి గదుల్లో కేవలం ఏం చేయాలో చెప్పకుండా సమగ్రమైన యూనిట్ పథక రచనాభ్యాసాలు చేయించాలి. ప్రాయోగిక అనుభవాలను ప్రత్యక్షంగా కల్పించాలి. బహుళ గ్రేడు/తరగతి బోధనను ప్రతిబింబించే ఫిల్ములు, డాక్యుమెంటరీలు మొదలైనవి ఉంటే, ఆత్మవిశ్వాసంతో తమ శక్తియుక్తులను పెంపొందించుకుంటారు.

Printed and published by M Sridhar Rao on behalf of AKSHARA ENTERPRISES, D.NO 3-6-521, FLAT NO 401, GHARONDA MAYA, HIMAYATH NAGAR, HYDERABAD-29 and printed at SREE MATHA PRINTERS, 1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD-20. Published at AKSHARA ENTERPRISES, D NO. 3-6-521, FLAT NO 401, GHARONDA MAYA, HIMAYATH NAGAR, HYDERABAD-29. Editor N. Mohan Kumar. Printed on: 30-12-2013

INTRODUCING
TOP PERFORMERS AT SCHOOL

Godrej interio



Bravo Chair • Periodical Display Rack
• Lectura Table • Scholar Desk-cum-bench

For more details, please contact us at chandrahasenterprises@gmail.com, tel: +91 040-23220888. Sirish: 96421 12456

67

KRSA101M253

RNI No.: APTEL/2010/32863
Postal Regd. No. LII/RNP/HD/1131/2013-15
Naveena Vidya, January 2014

Haritha HOTELS & RESORT

Andhra Pradesh TOURISM
everything's possible!

aptdc

Amaravati Stupa

Simhachalam Temple

Shwetambar Jain Temple, Kolanpak

Mecca Masjid, Hyderabad.

Andhra Pradesh Discover a Pilgrim's Paradise

Medak Church

Balaji Temple, Tirumala

Hazratbal Mosque Vijayawada

Buddha, Nagarjunakonda

Andhra Pradesh is a magnificent state that has a rich history, and richer spiritual traditions. A pilgrim can find innumerable examples of magnificent places of worship throughout the state. The world's wealthiest temple of **Lord Balaji Venkateswara at Tirupati** is definitely the most famous. The temple of **Brahmarambha Mallikarjuna Swamy at Srisailam**, a 'Shaktipeeth' with one of India's 12 Jyotirlingas, the **Kanaka Durga Temple at Vijayawada, Sita Ramachandra Swamy Temple at Bhadrachalam, Ahobilam**, the seat of the nine forms of Lord Narasimha, **Mahanandi**, revered abode of **Lord Shiva, Kanipakkam**, where the idol of Lord Ganesha keeps growing eternally, and many more places that bring pilgrims from all walks of life. If a pilgrim wants to ask for blessings in education, they visit the temple of **Sri Gyana Saraswati temple at Basar** for the 'Akshara Puja'. Special pujas or 'Vratas' are held regularly at the **Sri Satyanarayana Swamy temple** at **Annavaram. Simhachalam**, one of the 18 'Narasimhakshetras', and **Mantralaym**, the abode of the legendary Guru Sri Raghavendra Swamy, are also very popular spiritual destinations. The renowned **Hazratbal Mosque** at **Vijayawada** is an architectural marvel that draws pilgrims from across the country. The **Medak Church**, one of the most renowned churches in the country, is famous for its spiritual fervour and religious art. This state, with famous Buddhist centres such as Nagarjunakonda, attracts pilgrims from all over the world. .

Andhra Pradesh is a pilgrim's haven with its historical places of worship and unique rituals. A P Tourism provides comfortable and economical accommodation and facilities at Haritha Hotels at all major pilgrim centres. For major destinations, tours can be organised according to the travellers' convenience.

Packages are offered from Hyderabad, Tirupati, Kurnool, Kadapa, Vijayawada, Warangal, Chennai & Bangalore to all important places.

Haritha Hotel Berm Park, Vijayawada

Haritha Hotel, Bhadrachalam

Haritha Hotel, Srisailam

ANDHRA PRADESH TOURISM
Government of Andhra Pradesh

Book online at www.aptdc.gov.in | Follow us on | **Toll Free: 1800 42545454** | www.aptourism.in

APTDC CENTRAL RESERVATION OFFICES: Hyd, Basheerbagh Ph: 040-66745986, Cell: 9848540371 **Tank Bund Road**, Ph: 040-65581555 Cell: 9848125720 **Paryatak Bhavan**, Ph: 040-23414334, Cell: 9848306435, **Shilparamam**, Ph: 040-23119557 Cell: 9666578880, **Kukatpally**, Ph: 040-23052028, Cell: 98485 40374, **Sec'bad** (Yatri Nivas), Ph: 040-27893100 Cell: 9848126947, **Visakhapatnam**, Ph: 0891-2788820 Cell: 9848813584, **Vijayawada**, Ph: 0866-2571393 **Tirupati**-Ph: 0877-2255385, **Rajahmundry**, Ph: 0883-2425219, **Kurnool**, Ph: 08518-250335, 252087, **Kadapa**, Ph: 08562-240533, **Warangal**, Ph: 0870-2562236, **Nizamabad**, Ph: 08462-224403, 04. **Chennai**, Ph: 044-65439987, Tele Fax: 24353373, **Kolkata**, Tele/Fax: 033-22813679, 9433044584, **Bangalore**, Ph: 080-41136373, **Delhi**, Ph: 011-23381293

68

మనము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KRSA101M253
పుస్తకం పేరు	నవీనవిద్య
తారీఖు	23 February 2025
ముందు అట్ట	ఉంది
వెనుక అట్ట	ఉంది
మొత్తం పేజీలు	69
పెద్ద సైజు పేజీలు	no
ఖాళీ పేజీలు	no
లేని పేజీలు	no
తయారు చేసినది	[illegible]
పేజీలు విడదీసినది	akshaya
స్కాన్ చేసినది	AKSHAYA
పరీక్ష చేసినది	ROHITH
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	Good